www.trinetnews.com

ట్రైనెట్ తెలంగాణ న్యూస్

నిజం • బాధ్యత • నిబద్ధత

తెలుగు దిన పత్రిక

సంపుటి 01 సంచిక 78 ఎడిటర్ :వెంకటేశ్వర్లు రాపోలు గురువారం అక్టోబర్ 22, 2026 పేజీలు:12 వెల.10/-

స్వేచ్ఛావతి దర్శనానికి పోటెత్తిన భక్తులు

ఇచ్ఛాపురం : విజయదశమి పర్వదినం సందర్భంగా ఇచ్ఛాపురం ఇలవేల్పు శ్రీస్వేచ్ఛావతి అమ్మవారి దర్శనానికి భక్తులు పోటెత్తారు. వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ ఆవరణలో ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను ఎంతగానో అలరించాయి.





మైసూరు దసరా ఉత్సవాల్లో సీఎం రేవంత్‌రెడ్డి

- జంబూ సవారీలో పాల్గొన్న తెలంగాణ సీఎం.
- బంగారు అంబారీలో చాముండేశ్వరి అమ్మవారి దర్శనం.
- చాముండేశ్వరి ఆలయంలో ప్రత్యేక పూజలు.
- కర్ణాటక సీఎం ఆహ్వానం మేరకు ఉత్సవాలకు హాజరు.
- జానపద కళలు, సాంస్కృతిక ప్రదర్శనలను వీక్షించిన రేవంత్‌రెడ్డి.

బెంగళూరు:



కర్ణాటకలో అత్యంత వైభవంగా నిర్వహించే మైసూరు దసరా ఉత్సవాల్లో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. మైసూరు దసరా ఉత్సవాల్లో అత్యంత ముఖ్యమైన ఘట్టం.. జంబూ సవారీలో అందంగా అలంకరించిన ఏనుగుపై బంగారు అంబారీలో కొలువుదీరిన చాముండేశ్వరి అమ్మవారి ఉత్సవమూర్తిని సీఎం దర్శించుకున్నారు. కన్నడ సంస్కృతిని ప్రతిబింబించే జానపద కళాకారులు, సంగీత బృందాలు, నృత్య బృందాలు, వివిధ సాంస్కృతిక ప్రదర్శనలు ఈ ఊరేగింపులో ఆకర్షణీయంగా నిలిచాయి. భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు, భక్తి, కళలు, చారిత్రక వారసత్వానికి ప్రతీకగా నిలిచేలా కర్ణాటక రాష్ట్ర పండగగా దసరా ఉత్సవాలు నిర్వహిస్తారు. కర్ణాటక ముఖ్యమంత్రి డీకే శివకుమార్ ఆహ్వానం మేరకు రేవంత్‌రెడ్డి ఈ ఉత్సవాల్లో పాల్గొన్నారు. కేరళం ముఖ్యమంత్రి వీడీ సతీశన్‌తో పాటు దేశ, విదేశాలకు చెందిన ప్రముఖులతో కలిసి సీఎం రేవంత్‌రెడ్డి ఈ ఉత్సవాలను వీక్షించారు. అంతకు ముందు రేవంత్‌రెడ్డి.. చాముండేశ్వరి ఆలయానికి వెళ్లి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు



కేన్స్ సెమికాన్‌తో ఐఐటీహెచ్ ఒప్పందం

- కేన్స్ సెమికాన్‌తో రెండేళ్ల ఒప్పందం.
- హైదరాబాద్‌ను సెమీకండక్టర్ డిజైన్ హబ్‌గా తీర్చిదిద్దే లక్ష్యం.
- ఉమ్మడి పరిశోధన, అభివృద్ధికి ప్రాధాన్యం.
- విద్యార్థులకు ఇంటర్న్‌షిప్‌లు, నైపుణ్య శిక్షణ.
- పరిశోధనలను ఆచరణాత్మక ఉత్పత్తులుగా మార్చడంపై దృష్టి.

హైదరాబాద్ :

ప్రపంచంలోని టాప్ 10 సెమీకండక్టర్ సంస్థలలో ఏడింటికి ఇప్పటికే ఆతిథ్యం ఇస్తూ, చిప్ డిజైన్ నియామకాలలో బెంగళూరును అధిగమిస్తున్న హైదరాబాద్, భారత దేశ ప్రధాన సెమీకండక్టర్ డిజైన్ కేంద్రంగా ఆవిర్భవించే దిశగా పయనిస్తోంది. దీనిని ముందుకు తీసుకెళ్లడానికి, ఇండియన్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ హైదరాబాద్ (ఐఐటీహెచ్) తన వధ్వానీ ఇన్నోవేషన్ నెట్‌వర్క్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ (డబ్ల్యూయఐఎన్) --సిఓఇ) ద్వారా, తాజాగా గుజరాత్‌లోని కేన్స్ సెమికాన్ తో రెండేళ్ల అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది.

ఈ సందర్భంగా "సాక్షి"తో వధ్వానీ ఇన్నోవేషన్ నెట్‌వర్క్ (డబ్ల్యూయఐఎన్) మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ శిర్షేందు ముఖర్జీ మాట్లాడుతూ, ఈ ఒప్పందంలో ఉమ్మడి పరిశోధన,అభివృద్ధి అధ్యాపకులు, పరిశోధకుల మార్పిడి, కేన్స్ కేంద్రాలలో విద్యార్థుల ఇంటర్న్‌షిప్‌లు, పాఠ్య ప్రణాళిక అభివృద్ధి వంటి అంశాలు ఉన్నాయని, మంచి పరిశోధన దానంతట అదే మంచి ఉత్పత్తిగా మారదు. కాబట్టి, ఈ ప్రయాణంలో మొదటి నుంచే ప్రణాళికాబద్ధంగా పరివర్తన ప్రక్రియను అందులో భాగం చేయాలి" అని అన్నారు.

మిగతాద్ది 2 లో



దసరా ఆత్మీయ సమ్మేళనం.. అక్టోబర్ 22న కొడంగల్ కు సీఎం రేవంత్..

దసరా పండుగ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి 2026 అక్టోబర్ 22 (గురువారం) కొడంగల్ వెళ్లనున్నారు. దసరా ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొంటారు.

పార్టీ కార్యకర్తలు, అభిమానులను కలిసేందుకు సొంత నియోజకవర్గమైన కొండగల్ కు సీఎం వెళ్లనున్నారు. ఉదయం 11.50 గంటలకు బేగంపేట్ ఓయిర్ పోర్టు నుంచి బయలుదేరి కొడంగల్ చేరుకుంటారు. మధ్యాహ్నం 12.30 నుంచి 3.30 వరకు ప్రజలతో సమావేశం అవుతారు.

2 లో



వాయు కాలుష్యం ఎఫెక్ట్.. మళ్లీ ఆంక్షల చట్రంలోకి దిల్లీ!

దిల్లీ:

దేశ రాజధాని దిల్లీలో వాయు కాలుష్యం మళ్లీ పడగ విప్పుతోంది. స్థానికంగా వాయు నాణ్యత సూచీ దిగజారడంతో 'సెంట్రల్ ఎయిర్ క్వాలిటీ మేనేజ్‌మెంట్' ఈ సీజన్‌లో తొలిసారి ఆంక్షలు విధించింది.

పాలపిట్టలకు హాని చేస్తే కఠిన చర్యలు: సజ్జనార్

- మూడు ప్రాంతాల్లో పోలీసుల దాడులు.
- నాలుగు పాలపిట్టలకు విముక్తి.
- పక్షులను అటవీశాఖకు అప్పగింత.
- హాని చేస్తే కఠిన చర్యలు.
- సమాచారం ఇవ్వండి.. డయల్ 112.



2 లో

దసరా పండుగ సందర్భంగా హైదరాబాద్ కమిషనర్ వీసీ సజ్జనార్ కీలక హెచ్చరిక చేశారు. ఆకాశంలో స్వేచ్ఛగా ఎగరాల్సిన తెలంగాణ రాష్ట్ర పక్షి పాలపిట్టను దసరా వేళ కొందరు స్వార్థం కోసం ఇనుప బోనుల్లో బంధించడం, ఇబ్బందులకు గురి చేయడం నేరమని స్పష్టం చేశారు.



1986 నుంచే నా దగ్గర రివాల్వర్ ఉంది

- మాజీ మంత్రి మల్లారెడ్డి కామెంట్స్ వైరల్

2 లో

మాజీ మంత్రి, బిఆర్ఎస్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి తన రివాల్వర్ గురించి చేసిన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. దసరా పండుగ ఆయుధ పూజలో పాల్గొన్న ఆయన.. రివాల్వర్ చూపిస్తూ చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశంగా మారాయి.



'నార్లాపూర్' నుంచి ఎల్లూరు రిజర్వాయర్‌కు నీరు విడుదల

కొల్లాపూర్ పట్టణం:

పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఉమ్మడి పాలమూరు జిల్లా ప్రాజెక్టులను నిర్లక్ష్యం చేశారని పర్యాటక, సాంస్కృతిక, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు విమర్శించారు. బుధవారం నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్ మండలంలో పర్యటించిన ఆయన.. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు నార్లాపూర్ రిజర్వాయర్ నుంచి 1000 క్యూసెక్కుల నీటిని ఎల్లూరు జలాశయంలోకి విడుదల చేశారు.

డంప్‌యార్డుపై పోరు.. 27 నుంచి ఈటల పాదయాత్ర

- జవహర్‌నగర్ డంప్‌యార్డును జనావాసాలకు దూరంగా తరలించాలని డిమాండ్
- మీథేన్ గ్యాస్‌తో ప్రజలకు అనారోగ్య సమస్యలు: ఈటల ఆందోళన
- 23న బాధితులతో సమావేశం.. 25న రౌండ్‌టేబుల్ భేటీ
- 27 నుంచి డంప్‌యార్డుకు వ్యతిరేకంగా పాదయాత్ర
- ఆధునిక సాంకేతికతతో చెత్త సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని ప్రభుత్వానికి డిమాండ్

2 లో

హైదరాబాద్:

జవహర్ నగర్ డంప్‌యార్డును జనావాసాలకు దూరంగా తరలించాలని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ డిమాండ్ చేశారు.

పల్లె జేబుకు ధరల చిల్లు!

- » తెలంగాణలోని గ్రామీణ ప్రాంతాల్లో సెప్టెంబర్‌లో 7.21 శాతానికి రిటైల్ ద్రవ్యోల్బణం
- » దేశ సగటు గ్రామీణ ద్రవ్యోల్బణం 6.08 శాతంకన్నా ఎక్కువగా నమోదు
- » ఉల్లి, టమాటా ధరలకు రెక్కలు.. నెల రోజుల్లోనే రెట్టింపు
- » కూలీ రేట్లు పెరగక, వర్షాల్లేక పడిపోతున్న గ్రామీణుల కొనుగోలు శక్తి



ఆకాశాన్నంటుతుంటే మరోవైపు కూలీ రేట్లు ఆ స్థాయిలో పెరగకపోవడం, వర్షాభావంతో పంటలు దెబ్బతినడం పల్లె ప్రజల కొనుగోలు శక్తిని దెబ్బతీస్తున్నాయి. కేంద్ర గణాంకాలు, కార్యక్రమాల అమలు మంత్రిత్వ శాఖ (ఎంవోఎస్‌పీఐ) తాజాగా విడుదల చేసిన గణాంకాల ప్రకారం సెపట టంబర్‌లో తెలంగాణలో రిటైల్ ద్రవ్యోల్బణం 6.64 శాతానికి చేరింది. ఆగస్టులో ఇది 6.27 శాతంగా ఉంది.

హైదరాబాద్:

పండుగల సమయంలో తెలంగాణ రాష్ట్రంలోని గ్రామీణ కుటుంబాలపై ధరల భారం రోజురోజుకూ పెరుగుతోంది. ఒకవైపు కూరగాయలు, నిత్యావసరాల ధరలు

2 లో

ఇండీ కూటమి తప్పుడు ప్రచారాన్ని తిప్పికొడతాం: లక్ష్మణ్

- కాంగ్రెస్, ఇండీ కూటమి నిరసనలు ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నాయని విమర్శ.
- రాహుల్ గాంధీ అధికారమే లక్ష్యంగా రాజకీయాలు చేస్తున్నారని ఆరోపణ.
- న్యాయస్థానాలు, రాజ్యాంగ సంస్థలపై తప్పుడు ప్రచారం సరికాదని వ్యాఖ్య.
- ఓట్ల తొలగింపుపై ఆధారాలు చూపాలని రాహుల్‌కు సవాల్.
- అక్టోబర్ 23 నుంచి నవంబర్ 5 వరకు దేశవ్యాప్తంగా బీజేపీ కార్యక్రమాలు.
- ముఖ్య పట్టణాల్లో సభలు, మేధావులతో చర్చలు నిర్వహణ.
- ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో 200 మందితో సమావేశాలు.



2లో..

హైదరాబాద్:

కాంగ్రెస్, బీజేపీ నేతృత్వంలో జరుగుతున్న నిరసనలు ప్రజలను తప్పుదోవ పట్టించేలా ఉన్నాయని రాజ్యసభ సభ్యులు, భాజపా నేత డాక్టర్ కె.లక్ష్మణ్ అన్నారు. న్యాయస్థానాలు, రాజ్యాంగ సంస్థల విశ్వసనీయతను దెబ్బతీసేలా తప్పుడు ప్రచారం చేస్తూ.. అరాచకత్వానికి తెరలేపుతూ.. రాహుల్ గాంధీ దిగజారుడు రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు.

దసరా వేళ మద్యం అమ్మకాలు జోరు

- 19 రోజుల్లో రూ.2,054 కోట్ల మద్యం విక్రయాలు.
- గతేడాదితో పోలిస్తే 37% వృద్ధి.
- అక్టోబర్ 19న ఒక్కరోజే రూ.303.40 కోట్ల అమ్మకాలు.
- నాలుగు రోజుల్లో రూ.755 కోట్ల విక్రయాలు.
- 10.44 లక్షల కేసుల బీరు.. 6.83 లక్షల కేసుల హార్డ్ లిక్కర్ సేల్.

2 లో

హైదరాబాద్:

దసరా పండుగ వేళ తెలంగాణలో మద్యం విక్రయాలు జోరందుకున్నాయి. పండుగ సీజన్ నేపథ్యంలో మందుబాబులు మందు కొనుగోళ్లతో ఎక్సైజ్ శాఖకు కాసుల వర్షం కురిపించారు. అక్టోబర్ 1 నుంచి 19 వరకు కేవలం 19 రోజుల్లోనే రాష్ట్ర వ్యాప్తంగా రికార్డు స్థాయిలో రూ.2,054.51 కోట్ల మద్యం విక్రయాలు జరిగినట్లు ఎక్సైజ్ శాఖ వెల్లడించింది.

పల్లె జేబుకు ధరల చిల్లు!

మొదటిపేజీ తరువాయి

ఈ ఏడాదిలో రాష్ట్రంలో ఇదే అత్యధికం. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ద్రవ్యోల్బణం 7.21 శాతంగా నమోదవగా పట్టణ ప్రాంతాల్లో 6.21 శాతంగా ఉంది.

దేశవ్యాప్తంగా గ్రామీణ ద్రవ్యోల్బణం 6.08 శాతంగా ఉంటే రాష్ట్రంలోని పల్లెల్లో అంతకంటే ఒక శాతానికిపైగా ఎక్కువగా ఉండటం గమనార్హం. దేశవ్యాప్తంగా సెపట?టంబర్‌లో రిటైల్ ద్రవ్యోల్బణం 5.54 శాతానికి చేరింది. ఇది 23 నెలల గరిష్ట స్థాయి. ఆహార ద్రవ్యోల్బణం ఆగస్టులో 5.97 శాతం ఉండగా సెపట?టంబర్‌లో 7.74 శాతానికి ఎగబాకింది. గ్రామీణ ప్రాంతాల్లో ఆహార ద్రవ్యోల్బణం 8.06 శాతానికి చేరింది. దేశవ్యాప్తంగా ఉల్లి ధరలు గతేడాదితో పోలిస్తే 108 శాతం పెరిగాయి. పట్టణ కుటుంబాలతో పోలిస్తే గ్రామీణ కుటుంబాలు తమ ఆదాయంలో ఎక్కువ భాగాన్ని ఆహారానికే ఖర్చు చేస్తాయి. దీంతో ఆహార ధరల పెరుగుదల ప్రభావం పల్లెలపైనే ఎక్కువగా పడుతోంది.

కూలీ పెరగలేదు.. ఖర్చు పెరిగింది

ధరలు పెరుగుతున్న స్థాయిలో గ్రామీణ కూలీల వేతనాలు పెరగడం లేదు. కేంద్ర కార్మిక బ్యూరో గణాంకాల ప్రకారం ఏప్రిల్--జూన్ మధ్య పురుషుల కూలీ రేట్లు 16 శాతానికి పైగా, మహిళల కూలీ 21 శాతం మేర పెరగగా, జూలై--ఆగస్టులో ఆ వృద్ధి పురుషులకు 3 శాతానికి, మహిళలకు 4 శాతం లోపునకు పడిపోయింది. ద్రవ్యోల్బణాన్ని లెక్కలోకి తీసుకుంటే వ్యవసాయ కూలీల వాస్తవ వేతనాలు ఆగస్టులో 1.9 శాతం, వ్యవసాయేతర కూలీల వాస్తవ వేతనాలు 2.1 శాతం తగ్గాయి. అంటే కూలీకి వచ్చే డబ్బుతో గతేడాది కొన్నన్ని సరుకులు కూడా ఇప్పుడు కొనలేని పరిస్థితి. ఉపాధి హామీ పథకం స్థానంలో వచ్చిన కొత్త పథకం వీబీజీ రామ్‌జీ కింద రాష్ట్రంలో రోజువారీ కూలీని జూలై 1 నుంచి రూ. 308గా కేంద్రం నిర్ణయించింది. అయితే కొత్త పథకం అమలులో ప్రారంభ ఇబ్బందుల కారణంగా పనిదినాలు గతంతో పోలిస్తే తగ్గాయన్న విమర్శలు వస్తున్నాయి. వ్యవసాయ పనులు లేని సీజన్‌లో ఉపాధి పనులే ఆధారమైన కూలీ కుటుంబాలపై ఇది మరింత భారం మోపుతోంది.

కరువుతో రైతుల చేతిలో డబ్బేది?

గ్రామీణ కొనుగోలు శక్తికి మూలమైన వ్యవసాయ ఆదాయాన్ని కరువు దెబ్బతీస్తోంది. రాష్ట్రంలోని 621 మండలాలకుగాను 315 మండలాల్లో కరువు పరిస్థితులు నెలకొన్నాయని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఇప్పటికే కేంద్రానికి నివేదించారు. రాష్ట్రంలో 17 శాతం లోటు వర్షపాతం నమోదవగా ఆదిలాబాద్ జిల్లాలో లోటు 35 శాతానికి చేరింది. జిల్లాలోని 20 మండలాల్లో ఒక్కటి మినహా అన్నింటిలోనూ 24 నుంచి 45 శాతం లోటు నమోదైంది. పత్తి, సోయాబీన్, కంది పంటలు ఎండిపోతుండటంతో పెట్టుబడుల కోసం బ్యాంకులు, ప్రైవేటు వ్యాపారుల వద్ద తెచ్చిన అప్పులు తీర్చలేక ఆ జిల్లాలోనే ఈ నెలలో ఐదుగురు రైతులు బలవన్మరణానికి పాల్పడ్డారు. దిగుబడులు తగ్గితే రైతుల చేతికి వచ్చే డబ్బు తగ్గి ఆ ప్రభావం గ్రామాల్లోని దుకాణాలు, వాహన షోరూంల వరకు విస్తరిస్తుందని ఆర్థిక నిపుణులు హెచ్చరిస్తున్నారు. దసరా, దీపావళి పండుగలు, ఖరీఫ్ పంట చేతికి రావడంతో సమీప భవిష్యత్తులో గ్రామీణ డిమాండ్‌కు కొంత ఊతం లభించవచ్చని.. అయితే పండుగల సందడి ముగిశాక అసలు పరిస్థితి బయటపడుతుందని అంటున్నారు.

కూరగాయల ధరలు కుతకుత

రాష్ట్రంలో ఉల్లి, టమాటా ధరలు సామాన్యుడికి కన్నీళ్లు తెప్పిస్తున్నాయి. నెల క్రితం కిలో రూ. 30 ఉన్న ఉల్లి ధర బహిరంగ మార్కెట్‌లో ఇప్పుడు రూ. 55 నుంచి రూ. 70 వరకు పలుకుతోంది. రైతుబజార్లలో కిలో రూ. 40 నుంచి రూ. 50కి విక్రయిస్తున్నారు. మలక్‌పేట హోల్‌సేల్ మార్కెట్‌లో ఆదివారం క్వింటాల్ ఉల్లి కనిష్టంగా రూ. 3,600, గరిష్టంగా రూ. 4,600 పలికింది. రెండు వారాల క్రితం రోడ్డు పక్కన కిలో రూ. 20కి దొరికిన టమాటా ఇప్పుడు రూ. 50కి చేరింది. సూపర్ మార్కెట్లలో రూ. 60 వరకు అమ్ముతున్నారు. వంకాయ, బెండ, పచ్చిమిర్చి, కాకర, బీర వంటి కూరగాయలన్నీ కిలో రూ. 60 దాటాయి. కూకట్‌పల్లి రైతుబజార్‌లో అల్లం కిలో రూ. 120, వెల్లుల్లి రూ. 260, ఎండుమిర్చి రూ. 280, చింతపండు రూ. 160 పలుకుతున్నాయి. ధరల దెబ్బకు గతంలో వారానికి మూడు నాలుగు కిలోల ఉల్లి కొనే కుటుంబాలు ఇప్పుడు కిలోతోనే సరిపెట్టుకుంటున్నాయి. మహారాష్ట్ర, కర్నూలు నుంచి రావాల్సిన ఉల్లి సరఫరా తగ్గడమే ధరల పెరుగుదలకు ప్రధాన కారణమని వ్యాపారులు చెబుతున్నారు.

డంప్‌యార్డుపై పోరు..
27 నుంచి ఈటల పాదయాత్ర

మొదటిపేజీ తరువాయి

డంప్ యార్డు నుంచి వెలువడుతున్న మీథేన్ గ్యాస్‌తో పరిసర ప్రాంతాల ప్రజలు అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నెల 23న జవహర్ నగర్ బాధితులతో సమావేశం, 25న పర్యావరణవేత్తలు, మేధావులతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ నెల 27 నుంచి డంప్ యార్డుకు వ్యతిరేకంగా పాదయాత్ర చేపట్టనున్నట్లు వెల్లడించారు. చెత్త నిర్వహణకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి, ప్రజలకు శాశ్వత పరిష్కారం చూపాలని ప్రభుత్వాన్ని ఎంపీ డిమాండ్ చేశారు

ఇండీ కూటమి తప్పుడు ప్రచారాన్ని తిప్పికొడతాం: లక్ష్మణ్

మొదటిపేజీ తరువాయి

అధికారమే ముఖ్యం.. దేశం ఏమైనా ఫర్వాలేదనే ధోరణిలో రాహుల్ గాంధీ వ్యవహరిస్తున్నారని విమర్శించారు. బుధవారం ఎంపీ లక్ష్మణ్ మీడియాతో మాట్లాడారు. ఇండీ కూటమి తప్పుడు ప్రచారాన్ని తిప్పికొట్టేందుకు భాజపా అక్టోబర్ 23 నుంచి నవంబర్ 5 వరకు దేశవ్యాప్తంగా కార్యక్రమాలు చేపట్టనుందని తెలిపారు.

"నిరసనల పేరుతో చట్టాన్ని ఉల్లంఘించి, ఆధారరహిత ఆరోపణలు చేయడం ప్రజాస్వామ్యానికి మంచిది కాదు. వాస్తవాల ఆధారంగా ఎవరైనా విమర్శలు చేయొచ్చు. బట్టకాల్చి మీద వేసే చందంగా వ్యవహరిస్తున్న తీరును దేశ ప్రజలు, ముఖ్యంగా యువత గమనించాలి. విదేశీ ఫండింగ్ ద్వారా దేశంలో అరాచకాన్ని సృష్టించే ప్రయత్నం జరుగుతోంది. ప్రజల తీర్పును అపహాస్యం చేసేలా మాట్లాడటం సరికాదు. 'సర్'తో ఓట్లను ప్రక్షాళన చేస్తే విపక్షాలకు వచ్చిన సమస్యేంటీ? చనిపోయిన వారికీ ఓటు ఉండాలా? ఎన్నికల సంఘం స్పష్టత ఇచ్చినా 13 కోట్ల ఓట్లు చేర్చాలంటూ రాహుల్ గాంధీ వితండవాదం చేస్తున్నారు. తొలగించిన ఓట్లపై ఆధారాలు చూపించాలంటే రాహుల్ గాంధీ తోకముడిచారు. కాంగ్రెస్ గెలిస్తే ఎన్నికల ప్రక్రియ మంచిగా ఉన్నట్లు.. ఓడిపోతే ఎన్నికల సంఘం, ఈవీఎంలదే తప్పు అన్నట్లు మాట్లాడటం సరికాదు. కోర్టులపై ఒత్తిడి పెంచేలా రాహుల్ గాంధీ మార్చ్‌లు నిర్వహించడం దారుణం. దేశ భద్రత, అర్హులైన ఓటర్ల హక్కులను కాపాడటంలో భాజపా రాజీపడదు. ఇండీ కూటమి చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని ఎండగట్టేలా భాజపా కార్యాచరణ సిద్ధం చేసింది. అక్టోబర్ 23 నుంచి ముఖ్య పట్టణాలలో సభలు, విద్యావంతులు, మేధావులతో చింతన్ సంవద్, ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో 200 మందితో సమావేశాలు నిర్వహిస్తాం"అని లక్ష్మణ్ తెలిపారు.

వాయు కాలుష్యం ఎఫెక్ట్..
మళ్లీ ఆంక్షల చట్రంలోకి దిల్లీ!

మొదటిపేజీ తరువాయి

దిల్లీ – ఎన్‌సీఆర్ పరిధిలో 'గ్రేడెడ్ రెస్పాన్స్ యాక్షన్ ప్లాన్-1 నిబంధనలను తక్షణమే అమల్లోకి తీసుకొస్తున్నట్లు ప్రకటించింది. ఈ మేరకు సీఏక్యూఎం చైర్‌పర్సన్ రాజేశ్ వర్మ అధ్యక్షతన దిల్లీ ఉన్నతాధికారులు, పలు ప్రభుత్వ ఏజెన్సీలతో సమక్షా సమావేశం జరిగింది. నగరంలో వాయు కాలుష్య సమస్యలను సమీక్షించడంతో పాటు రాబోయే రోజుల్లో కాలుష్య నివారణ చర్యల్ని బలోపేతం చేయడంపై చర్చించారు.

దిల్లీలో ఈ నెల 20న వాయు నాణ్యత సూచీ 179గా (మధ్యస్థ కేటగిరీ) నమోదు కాగా.. బుధవారం మధ్యాహ్నం 2గంటలకు 244 (పూర్ కేటగిరీ)కి ఒక్కసారిగా పెరిగిందని సీఏక్యూఎం ఓ ప్రకటనలో పేర్కొంది. రాబోయే రోజుల్లో వాయు నాణ్యత సూచీ 'పూర్' కేటగిరీలోనే ఉంటుందని భారత వాతావరణ శాఖ, ఇతర సంస్థలు అంచనా వేసినట్లు తెలిపింది. వాయు నాణ్యత మరింతగా క్షీణించకుండా నిరోధించేందుకు జీఆర్ఏపీ-1 నిబంధనలను వెంటనే అమలు చేయాలని, ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా గ్రాప్-1 కింద హోటళ్లు, రెస్టారంట్లలో ఇంధనంగా బొగ్గు, వంట చెరకు వినియోగం నిషేధం, అత్యవసర పరిస్థితుల్లో మాత్రమే డీజిల్ జనరేటర్ల వాడకానికి అనుమతించడం వంటి ఆంక్షలను అమలు చేస్తున్నట్లు పేర్కొంది.

1986 నుంచే నా దగ్గర రివాల్వర్ ఉంది

మొదటిపేజీ తరువాయి

విజయదశమి సందర్భంగా హైదరాబాద్ బోయినపల్లిలోని తన క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే మల్లారెడ్డి ఆయుధ పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా తన రివాల్వర్‌కు పూజలు చేసిన అనంతరం ఆయన తన తుపాకీకి సంబంధించిన కొన్ని పాత జ్ఞాపకాలను పంచుకున్నారు.

తానున్న ఈ రివాల్వర్‌ను 1986లో సింగపూర్‌లో కేవలం 3 వేల రూపాయలకే కొనుగోలు చేసినట్లు వెల్లడించారు. ఈ ఆయుధాన్ని కేవలం తన ఆత్మరక్షణ కోసమే దగ్గర ఉంచుకున్నానని ఆయన స్పష్టం చేశారు.
దీనికి అప్పట్లోనే ఆల్ ఇండియా లైసెన్స్ పర్మిషన్ తీసుకున్నానని, 40 ఏళ్లుగా ఈ

వాటికి హాని తలపెడితే కఠిన చర్యలు : సీపీ సజ్జనార్

మొదటిపేజీ తరువాయి

అంతే కాదు వన్యప్రాణులకు హాని తలపెట్టే ఘటనలు ఎక్కడ కనిపించినా వెంటనే 18004255364, 9803338666 టోల్‌ఫ్రీ నంబర్లకు ఫోన్ చేయాలి, లేదా డయల్ 112 కు సమాచారం అందించి బాధ్యతాయుత పౌరులుగా వ్యవహరించాలని కోరుతూ ట్వీట్ చేయడం విశేషంగా నిలిచింది.

పాలపిట్టను బోనుల్లో బంధించేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించినప్పటికీ, దసరా సమయంలో కొందరు ఆ పక్షిని ఇనుప బోనుల్లో బంధించిన ఘటనలు చోటుచేసుకున్నాయి. జంతువులకు, పక్షులకు హాని తలపెట్టేవారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వి.సి. సజ్జనార్ గతంలోనే స్పష్టంగా హెచ్చరించారు. అప్రమత్తంగా ఉన్న పౌరుల నుండి అందిన విశ్వసనీయ సమాచారం మేరకు హైదరాబాద్ నగర పోలీసులు వెంటనే స్పందించి, మూడు వేర్వేరు ప్రాంతాలపై దాడులు చేసి నాలుగు పక్షులను రక్షించారు. వాటిని అటవీ అధికారులకు అప్పగించారు.

"పండుగ పేరుతో నిస్సహాయ పక్షిని బంధించి, దానికి ఆహారం, నీరు లేకుండా చేసి, హింసించడం వల్ల ఎవరికీ మంచి జరగదు. ఇది మన సమాజానికి మంచిది కాదు," అని హైదరాబాద్ సీపీ వీసీ సజ్జనార్ 'ఎక్స్'లో పంచుకున్న ఒక పోస్ట్‌లో పేర్కొన్నారు. "కేవలం డబ్బు కోసం పంజరం కడ్డీల మధ్య భయంతో విలవిలలాడుతున్న పక్షి అరుపులలో ఎవరైనా ఎలా శుభాన్ని చూడగలరు? నిజమైన భక్తి అంటే జీవుల పట్ల కరుణ కలిగి ఉండటమే తప్ప, ప్రకృతిని బంధించడం కాదు," అని ఆయన

దసరా వేళ మద్యం అమ్మకాలు జోరు

మొదటిపేజీ తరువాయి

గత ఏడాదితో పోలిస్తే ఈసారి మద్యం అమ్మకాల్లో ఏకంగా 37.02 శాతం వృద్ధి నమోదైనట్లు అధికారులు తెలిపారు.

ఈ లెక్కలు రాష్ట్రంలో మద్యం వినియోగం పెరుగుదలను, తద్వారా ప్రభుత్వానికి గణనీయమైన ఆదాయాన్ని సూచిస్తున్నాయి. ముఖ్యంగా దసరా పండుగకు ముందురోజు, అక్టోబర్ 19న, మద్యం అమ్మకాలు అత్యధిక స్థాయికి చేరుకున్నాయి. ఆ ఒక్క రోజులోనే ఏకంగా రూ.303 కోట్ల 40 లక్షల విలువైన మద్యం అమ్ముడుపోయింది. పండుగకు ముందు ఈ అమ్మకాలు పెరగడం సాధారణంగా జరిగే పరిణామమే అయినప్పటికీ, ఈసారి నమోదైన సంఖ్యలు గత రికార్డులను అధిగమించాయి.

అమ్మకాల వివరాలను పరిశీలిస్తే, అక్టోబర్ 14న రూ.102 కోట్ల 17 లక్షల విలువైన మద్యం విక్రయాలు జరిగాయి. అక్టోబర్ 15న మద్యం డిపోలకు సెలవు కావడంతో అమ్మకాలు నమోదు కాలేదు. తిరిగి అక్టోబర్ 16న రూ.126 కోట్ల 32 లక్షలు, అక్టోబర్ 17న రూ.223 కోట్ల 25 లక్షల విలువైన మద్యం అమ్ముడైంది. అక్టోబర్ 18న ఆదివారం సెలవు కావడంతో అమ్మకాలు తగ్గగా, అక్టోబర్ 19న అత్యధికంగా రూ.303 కోట్ల 40 లక్షల విక్రయాలు జరిగాయి. ఈ నాలుగు పనిదినాల్లో మొత్తం రూ.755 కోట్ల 14 లక్షల అమ్మకాలు నమోదయ్యాయి.

విక్రయించిన మద్యం రకాలలో

విక్రయించిన మద్యం రకాలలో, ఈ నాలుగు రోజుల్లో 6,83,000 కేసుల హార్డ్ లిక్కర్ అమ్ముడైంది. బీరు విక్రయాలు మరింత ఎక్కువగా, 10,44,000 కేసులకు చేరుకున్నాయి. తెలంగాణ రాష్ట్రంలో సాధారణంగానే బీరు వినియోగం అధికంగా ఉంటుందని ఈ గణాంకాలు మరోసారి ధృవీకరించాయి. అక్టోబర్ 19 వరకు మొత్తం అక్టోబర్ నెలలో రూ.2,055 కోట్ల విలువైన మద్యం అమ్ముడైంది. గత నెలలతో పోలిస్తే, సెప్టెంబర్ నెలలో రూ.3,209 కోట్లు, ఆగస్టు నెలలో రూ.3,482 కోట్ల విలువైన మద్యం విక్రయాలు జరిగాయి. దసరా పండుగ కారణంగా అక్టోబర్ నెలలో కూడా అమ్మకాలు భారీగానే నమోదయ్యే అవకాశం ఉందని ఎక్సైజ్ శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు. గత దసరా పండుగతో పోలిస్తే ఈసారి అమ్మకాలు పెరిగాయి. గత దసరా సమయంలో నాలుగు రోజుల్లో రూ.698 కోట్ల విలువైన మద్యం అమ్ముడవగా, ఈసారి రూ.755 కోట్ల 14 లక్షలకు చేరుకోవడం గణనీయమైన వృద్ధిని సూచిస్తుంది.

రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 2,620 వైన్ షాపులు, సుమారు 1,200 బార్ అండ్ రెస్టారెంట్లు, పబ్బులు, క్లబ్బుల ద్వారా ఈ మద్యం విక్రయాలు జరుగుతాయి. ఈ మద్యం మొత్తం తెలంగాణలో ఉన్న 17 మద్యం డిపోల నుంచి సరఫరా అవుతుంది. ఎక్సైజ్ శాఖ ద్వారా లభించే ఆదాయం రాష్ట్ర ప్రభుత్వానికి అత్యంత ముఖ్యమైన వనరులలో ఒకటి. సంక్షేమ కార్యక్రమాలకు, ఇతర ప్రభుత్వ ప్రయోజిత పథకాలకు నిధులు సమకూర్చడంలో మద్యం అమ్మకాల ద్వారా వచ్చే ఆదాయం కీలక పాత్ర పోషిస్తుంది. రిజిస్ట్రేషన్ స్టాంప్స్ శాఖ తర్వాత అత్యధిక ఆదాయాన్ని సమకూర్చే శాఖగా ఎక్సైజ్ డిపార్ట్‌మెంట్ నిలుస్తుంది. ఈ కారణంగానే ప్రభుత్వాలు మద్యం అమ్మకాలపై ప్రత్యేక దృష్టి సారిస్తుంటాయి. ఈ పండుగ సీజన్ అమ్మకాలు ప్రభుత్వానికి ఆశించిన స్థాయిలో ఆదాయాన్ని సమకూర్చినట్లు తెలుస్తోంది.

ఒక్కరోజే రూ.303 కోట్ల మద్యం సేల్!.. కారణం ఇదే..

తెలంగాణలో దసరా పండుగ వేళ మద్యం విక్రయాలు సరికొత్త రికార్డులు సృష్టించాయి. అక్టోబర్ 19న ఒక్కరోజే రాష్ట్ర వ్యాప్తంగా అసాధారణ రీతిలో రూ.303.40 కోట్ల విలువైన మద్యం అమ్ముడుపోయింది. గత ఏడాదితో పోలిస్తే ఆ ఒక్కరోజే అమ్మకాల్లో ఏకంగా 801.90 శాతం భారీ వృద్ధి నమోదు కావడం గమనార్హం. అక్టోబర్ 19న మద్యం అమ్మకాలు ఈ స్థాయిలో అసాధారణంగా పెరగడానికి పలు కారణాలు ఉన్నట్లు తెలుస్తోంది.

అక్టోబర్ 19వ తేదీన దుర్గాష్టమి (మహా అష్టమి), మరుసటి రోజు (అక్టోబర్ 20) విజయదశమి (దసరా) పండుగలు వచ్చాయి. తెలుగు రాష్ట్రాల్లో దసరాను మాంసాహార విందులతో అత్యంత వైభవంగా జరుపుకోవడం ఆనవాయితీ. పండుగ విందులు, ఆత్మీయుల కలయికలు, పార్టీల కోసం మందుబాబులు ముందుగానే పెద్ద ఎత్తున మద్యం నిల్వలను కొనుగోలు చేశారు.

పండుగ సెలవులు ప్రారంభం కావడంతో నగరాలు, పట్టణాల నుంచి లక్షలాది మంది ప్రజలు తమ సొంతూళ్లకు పయనమయ్యారు. గ్రామాల్లో పండుగ వాతావరణం నెలకొనడం, స్నేహితులు, బంధువుల కలయికలతో వైన్‌షాపులు, బార్ల వద్ద విపరీతమైన రద్దీ ఏర్పడింది. పండుగ రోజుల్లో ఎలాంటి ఇబ్బందులు రాకుండా, విపరీతమైన డిమాండ్‌కు తగ్గట్టుగా వైన్‌షాపుల యజమానులు, స్థానిక వ్యాపారులు డిపోల నుంచి భారీగా మద్యాన్ని ముందుగానే కొనుగోలు చేసి స్టాక్ పెట్టుకున్నారు. ఈ కారణాలన్నింటి వల్లే దసరా పండుగ ముందు రోజు ఎక్సైజ్ శాఖకు కాసుల వర్షం కురిసింది.

దసరా ఆత్మీయ సమ్మేళనం..
అక్టోబర్ 22న కొడంగల్ కు సీఎం రేవంత్..

మొదటిపేజీ తరువాయి

దసరా సమ్మేళనంలో పాల్గొంటారు. 4 గంటలకు హైదరాబాద్ బయల్దేరుతారు. పండుగడెకర్ కొనండి సొంత నియోజకవర్గానికి సీఎం రాకతో అధికారులు ముందస్తు ఏర్పాట్లు చేశారు. భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. స్థానిక నాయకులు, కార్యకర్తలు సీఎం దసరా సమ్మేళనంలో పాల్గొననున్నారు.

కేన్స్ సెమికాన్‌తో ఐఐటీహెచ్ ఒప్పందం

మొదటిపేజీ తరువాయి

డిజైన్, యంత్రాలు, మెటీరియల్స్, ప్యాకేజింగ్, పరిశోధన అభివృద్ధి (ఆర్ అండ్ డి), నైపుణ్యాభివృద్ధి వంటి విభిన్న రంగాలను విస్తరించే ప్రభుత్వ సెమికాన్ 2.0 కార్యక్రమాన్ని స్వాగతిస్తూన్నామని, ఈ వ్యవస్థకు తోడ్పడగల పరిశోధన, సాంకేతికతలు, మేధో సంపత్తి, నైపుణ్యం కలిగిన మానవ వనరుల నిరంతర సరఫరా కూడా అవసరం" అని అన్నారాయన.ఈ సందర్భంగా ఐఐటీ హైదరాబాద్ డైరెక్టర్ ప్రొఫెసర్ బి.ఎస్. మూర్తి మాట్లాడుతూ, విద్యాసంస్థల్లో జరిగే పరిశోధనకు, పరిశ్రమకు మధ్య ఏర్పడిన ఈ భాగస్వామ్యం అధునాతన మెటీరియల్స్, ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్, సిలికాన్ సాంకేతికతల రంగాల్లోని పరిశోధనలను ఆచరణాత్మక అనువర్తనాలుగా మార్చేందుకు దోహదపడుతుందన్నారు. సెమీకండక్టర్లకు సంబంధించిన పరిశోధన, అభివృద్ధి కార్యకలాపాలకు తోడ్పడటంలో సంస్థ పరిశోధన, ఆవిష్కరణల వ్యవస్థ పోషించే పాత్రను కూడా ఆయన వివరించారు.

'నార్లాపూర్' నుంచి ఎల్లూరు రిజర్వాయర్‌కు నీరు విడుదల

మొదటిపేజీ తరువాయి

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేయకుండా వదిలేసిన బీఆర్ఎస్ నేతలు ఇప్పుడు నీటిని విడుదల చేయాలని కోరడం విడ్డూరంగా ఉందన్నారు.
ఈ 1000 క్యూసెక్కుల నీటి విడుదలతో మహాత్మా గాంధీ కల్వకుర్తి ఎత్తిపోతల పథకం పరిధిలోని కల్వకుర్తి, అచ్చంపేట, నాగర్‌కర్నూల్, కొల్లాపూర్, వనపర్తి నియోజకవర్గాల్లో అదనంగా లక్ష ఎకరాలకు సాగునీటి సదుపాయం కలగనుందని మంత్రి వివరించారు. సాగునీటితో పాటు ప్రజలకు తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా మిషన్ భగీరథ ద్వారా అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.
మాజీ మంత్రులు నిరంజన్‌రెడ్డి, కేటీఆర్ సహా బీఆర్ఎస్ నేతలు ప్రాజెక్టుల క్షేత్రస్థాయి పరిస్థితులను తెలుసుకోకుండా నీటిని విడుదల చేయాలని డిమాండ్ చేయడం ప్రజలను తప్పుదోవ పట్టించడమేనని మంత్రి అన్నారు. నీటిని విడుదల చేయాలని కోరడం సులువేనని, అయితే ఆ నీరు కాలువల ద్వారా ఎక్కడికి చేరుతుందో కూడా ఆలోచించాలన్నారు. నిర్మాణ పనులు పూర్తికాకుండా నీటిని విడుదల చేస్తే ఆశించిన ప్రయోజనం ఉండదని తెలిపారు. ప్రాజెక్టుల పురోగతిని పరిశీలించి వాస్తవాల ఆధారంగా మాట్లాడాలని హితవు పలికారు. గాలి మాటలతో ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు మానుకోవాలన్నారు. అసంపూర్తిగా ఉన్న పనులను పూర్తి చేసి రైతులకు సాగునీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు.

తెలంగాణ సాంస్కృతిక వైభవాన్ని ప్రపంచానికి చాటేలా గ్లోబల్ సమ్మిట్‌లో కళా ప్రదర్శనలు

డిసెంబర్ 7, 8, 9 తేదీల్లో ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్--2026

సమ్మిట్ ప్రారంభోత్సవం, కల్చరల్ కార్నివాల్, ప్రచార కార్యక్రమాలను ఘనంగా నిర్వహించాలి

రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు



హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్,

అక్టోబర్ 21: తెలంగాణ గొప్ప సాంస్కృతిక, కళా వారసత్వాన్ని జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో చాటిచెప్పేలా డిసెంబర్ 7, 8, 9 తేదీల్లో నిర్వహించనున్న ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్--2026 సందర్భంగా జానపద, శాస్త్రీయ సంగీత, నృత్య కార్యక్రమాలతో పాటు వివిధ సాంస్కృతిక కళారూపాల ప్రదర్శనలను విస్తృతంగా ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు అధికారులను ఆదేశించారు. ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్--2026 నిర్వహణకు చేపట్టాల్సిన ఏర్పాట్లపై బుధవారం సంబంధిత ఉన్నతాధికారులతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సమ్మిట్ నిర్వహణ, అతిథులకు స్వాగతం, సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రచార వ్యూహాలు తదితర అంశాలపై అధికారులకు పలు సూచనలు చేశారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయి ప్రముఖ పారిశ్రామికవేత్తలు, ప్రతినిధులు హాజరుకానున్న ఈ సమ్మిట్ ద్వారా తెలంగాణ పెట్టుబడుల అవకాశాలతో పాటు రాష్ట్ర చారిత్రక, సాంస్కృతిక వైభవాన్ని ప్రపంచానికి పరిచయం చేయాలని సీఎస్ సూచించారు. సమ్మిట్ ప్రారంభోత్సవం సందర్భంగా అతిథులకు ఘన స్వాగతం పలికేలా రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు చెందిన సంప్రదాయ కళారూపాలతో ప్రత్యేక ప్రదర్శనలు ఏర్పాటు చేయాలన్నారు. సమ్మిట్‌లో భాగంగా డిసెంబర్ 7 నుంచి 9 వరకు నిర్వహించనున్న రక్షా ఎక్స్‌పో చివరి రోజైన డిసెంబర్ 9న ఏర్పాటు చేయనున్న ఎయిర్ షోను వీక్షించేందుకు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యే అవకాశం ఉన్నందున, ఆ రోజున తెలంగాణ సాంస్కృతిక వైభవాన్ని ప్రతిబింబించేలా ప్రత్యేక కల్చరల్ కార్నివాల్ నిర్వహించాలని ఆదేశించారు.

సమ్మిట్‌కు విస్తృత ప్రచారం కల్పించాలి

ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్‌కు కర్టెన్ రైజర్ కార్యక్రమాలను ఈ నెల 24న హైదరాబాద్‌లో, 29న న్యూఢిల్లీలో ఘనంగా నిర్వహించాలని సీఎస్ సూచించారు. సమ్మిట్, రక్షా ఎక్స్‌పోలకు సంబంధించిన సమాచారాన్ని విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ఢిల్లీ, ముంబై, బెంగళూరు వంటి ప్రధాన నగరాల్లోని అంతర్జాతీయ విమానాశ్రయాల్లో ఆకర్షణీయమైన హోర్డింగులు ఏర్పాటు చేయాలన్నారు.

న్యూఢిల్లీలోని తెలంగాణ భవన్‌తో పాటు ఇతర ప్రముఖ ప్రాంతాల్లోనూ ప్రచార హోర్డింగులు ఏర్పాటు చేయాలని, హైదరాబాద్‌లో శంషాబాద్ విమానాశ్రయానికి వెళ్లే మార్గంతో పాటు నగరంలోని ప్రధాన రహదారులు, ప్రముఖ ప్రాంతాలు, స్టార్ హోటళ్ల వద్ద వెంటనే హోర్డింగులు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. జాతీయ స్థాయి ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాతో పాటు సోషల్ మీడియా వేదికల ద్వారా సమ్మిట్‌కు విస్తృత ప్రచారం కల్పించాలని తెలిపారు. సినీ ప్రముఖులు, ఇతర సెలబ్రిటీల భాగస్వామ్యంతో ప్రత్యేక షార్ట్ ఫిల్మ్‌లు రూపొందించి, సమ్మిట్ ప్రాధాన్యతను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి నవీన్ మిట్టల్, ముఖ్య కార్యదర్శి శిఖా గోయల్, కార్యదర్శులు హరిచందన, శశాంక, ముకుంద్ రెడ్డి, అజిత్ రెడ్డి, ముఖ్యమంత్రి కార్యాలయ సీపీఆర్ఓ మల్సూర్, డిజిటల్ విభాగం డైరెక్టర్ కర్రీ శ్రీరామ్ తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

ఢిల్లీలో ఆర్మీ కమాండర్ల సదస్సు ప్రారంభం

భద్రతా సవాళ్లు, సైన్యం సన్నద్ధతపై చర్చలు

న్యూఢిల్లీ, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 21:

భారత సైన్యం అత్యున్నత స్థాయిలో ఏటా రెండుసార్లు నిర్వహించే ఆర్మీ కమాండర్ల సదస్సు బుధవారం న్యూఢిల్లీలో ప్రారంభమైంది. సైన్యాధిపతి అధ్యక్షతన అక్టోబర్ 23 వరకు జరిగే ఈ సదస్సులో సైనిక ఉన్నతాధికారులు పాల్గొంటున్నారు. మారుతున్న భద్రతా పరిస్థితులు, కార్యాచరణ సన్నద్ధత, సామర్థ్యాల అభివృద్ధి, భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా సైన్యం పరివర్తనపై చర్చించనున్నారు.

రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ సదస్సును ఉద్దేశించి ప్రసంగించనున్నారు. చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్, నౌకాదళాధిపతి, కేంద్ర ఎలక్ట్రానిక్స్, సమాచార సాంకేతిక మంత్రిత్వ శాఖ కార్యదర్శి సమకాలీన భద్రతా అంశాలపై ప్రసంగించనున్నారు.

సదస్సులో భాగంగా రాజ్‌నాథ్ సింగ్ 'భూ యుద్ధ సిద్ధాంతం' (ల్యాండ్ వార్‌ఫేర్ డాక్ట్రిన్)ను విడుదల చేయనున్నారు. మారుతున్న యుద్ధ స్వరూపం, భవిష్యత్తు సంఘర్షణల సవాళ్లను ఎదుర్కొనేందుకు భారత సైన్యాన్ని సిద్ధం చేసే సమగ్ర మార్గదర్శక చట్రాన్ని ఇది అందించనుంది.

ఐక్యరాజ్యసమితి వార్షిక జర్నల్‌ను కూడా రక్షణ మంత్రి ఆవిష్కరించనున్నారు. ఐరాస శాంతి పరిరక్షకులుగా విశిష్ట సేవలందించిన భారత సైనికులను సత్కరించనున్నారు. అంతర్జాతీయ శాంతి, భద్రతకు వారు అందించిన సేవలకు గుర్తింపుగా ఈ కార్యక్రమం నిర్వహించనున్నారు.

పర్యావరణ పరిరక్షణ, వనరుల సమర్థ నిర్వహణలో ప్రతిభ కనబరిచిన సైనిక కేంద్రాలకు 'గ్రీన్ మిలిటరీ స్టేషన్స్' పురస్కారాలను, విమానయాన భద్రతను ప్రోత్సహించినందుకు 'ఏవియేషన్ ఫ్లైట్ సేఫ్టీ' అవార్డులను సైన్యాధిపతి ప్రదానం చేయనున్నారు. సాంకేతిక సామర్థ్యంతో భవిష్యత్తు సవాళ్లను ఎదుర్కొనే సైన్యాన్ని తీర్చిదిద్దేందుకు అవసరమైన విధాన దిశలను సదస్సులో నిర్ణయించనున్నారు.

రాష్ట్రానికి ఏదో ఒకరోజు బీసీ వ్యక్తి ముఖ్యమంత్రి అవుతారు

టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్



హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 21:

తెలంగాణ రాష్ట్రానికి ఏదో ఒకరోజు బీసీ వ్యక్తి ముఖ్యమంత్రి అవుతారని, బీసీ సీఎం విషయంలో మాకు ఎలాంటి తొందర కానీ డెడ్లైన్లు లేవని టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. తమ ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలు, సీఎం రేవంత్ రెడ్డి పరిపాలన చూస్తుంటే 2034 వరకే కాదు 2039 వరకు కూడా మేమే అధికారంలో ఉంటామని ధీమా వ్యక్తం చేశారు. భవిష్యత్తో ఈ రాష్ట్రానికి ఖచ్చితంగా ముఖ్యమంత్రిగా బీసీ వ్యక్తి అవుతారని, ఇది కాంగ్రెస్ పార్టీ వల్లే సాధ్యం అవుతుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పని తీరువల్ల వచ్చే ఎన్నికల్లో మేమే గెలస్తామని అప్పుడు ఆయనే ముఖ్యమంత్రి అవుతారన్నారన్నారు. వచ్చే టర్మ్ లో రేవంత్ రెడ్డి సీఎం అయినా మాకు ఎలాంటి తొందర లేదని భవిష్యత్తో బీసీ వ్యక్తి సీఎం అవుతారన్నారు. తాజాగా ఓ యూటూబ్ చానల్ కు ఇచ్చిన ఇంటర్వూలో మాట్లాడిన ఆయన పలు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ పార్టీలో ఎప్పుడు ఏం జరుగుతుంతో ఎవరూ చెప్పలేరన్నారు. బీసీ నినాదం రాహుల్ గాంధీ ఆలోచన అన్నారు. 2034 వరకు నేనే ముఖ్యమంత్రిగా ఉంటానని రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యల వెనుక కార్యకర్తలకు భరోసా ఇవ్వడానికేనన్నారు. ఇందులో తప్పేమి లేదన్నారు. బీసీ ముఖ్యమంత్రి అనేది బీఆర్ఎస్ సాధ్యం అవుతుందా అని ప్రశ్నించారు. తాము అధికారంలోకి వస్తే బీసీలను సీఎం చేస్తామంటున్న బీజేపీ కనీసం రాష్ట్ర అధ్యక్షుడిని

పదవిని కూడా బీసీకి ఇవ్వలేని దుస్థితి ఉందన్నారు. బీసీ నేత బండి సంజయ్ రాష్ట్ర అధ్యక్షుడిగా ఉంటే ఆ పదవిని, గతంలో బండారు దత్తాత్రేయ సీటును కిషన్ రెడ్డి లాక్కున్నారన్నారు. తాము ఇచ్చిన కార్పొరేషన్ పదవులు

అత్యధికులు ఎస్సీ, ఎస్టీ, బీసీలే ఉన్నారన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ బడుగు, బలహీన వర్గాలకే ఎక్కువ అవకాశం ఇచ్చామన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీల విషయంలో కాంగ్రెస్ పార్టీ కమిట్ మెంట్తో ఉందన్నారు. కొండా సురేఖ అంశంపై స్పందిస్తూ కొండా సురేఖ కూతురు కొండా సుస్మిత తొందరపడ్డారని అన్నారు. బీఆర్ఎస్ సోషల్ మీడియాలో జబ్బలు చరుచుకుంటే సరిపోదని క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ బలంగా ఉందన్నారు. బీఆర్ఎస్ పరిపాలనను, వారి పోలీసు రాజ్యాన్ని ప్రజలు చూశారు. మరోసారి వారికి అవకాశం ఇచ్చే అవకాశం లేదన్నారు. ఈ రాష్ట్రంలో బీజేపీ మొక్క మొలకెత్తదన్నారు. రేవంత్ రెడ్డికి తనకు మధ్య కెమిస్ట్రీ కుదిరిందన్నారు. తన విషయంలో జరుగుతున్న దుష్ప్రచారం పట్టించుకోని టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు.

ఈ--వ్యర్థాల క్రమబద్ధ విక్రయంతో ఆదాయం

స్వచ్ఛత ప్రత్యేక ప్రచారం 6.0లో కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్



న్యూఢిల్లీ, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 21:

నిరుపయోగంగా ఉన్న ఎలక్ట్రానిక్ పరికరాలను క్రమబద్ధంగా విక్రయించడం ద్వారా కార్యాలయాల్లో పరిశుభ్రతతోపాటు ఆదాయం సమకూరుతుందని కేంద్ర మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ అన్నారు. స్వచ్ఛత ప్రత్యేక ప్రచారం 6.0లో భాగంగా బుధవారం సిబ్బంది, శిక్షణ విభాగం (డీఓపీటీ)లో నిర్వహించిన ఈ--వ్యర్థాల తొలగింపు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.గాంధీ జయంతి నుంచి పటేల్ జయంతి వరకు నిర్వహిస్తున్న ఈ నెలరోజుల కార్యక్రమం పరిశుభ్రత పద్ధతులను మరింత బలోపేతం చేసేందుకు ఉద్దేశించిందని మంత్రి తెలిపారు. ఏడాది పొడవునా స్వచ్ఛతకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. గత ప్రచారాల అనుభవాలతో నిరుపయోగ వస్తువుల్లో మిగిలి ఉన్న విలువను గుర్తించి, ఆదాయం పొందే విధానాలను మెరుగుపరుస్తున్నట్లు వివరించారు.ప్రస్తుత ప్రచారంలో తొలి 15--17 రోజుల్లోనే తుక్కు విక్రయాల ద్వారా సుమారు రూ.490 కోట్ల ఆదాయం లభించిందని జితేంద్ర సింగ్ వెల్లడించారు. అక్టోబర్ 31 నాటికి ఈ మొత్తం రెండింతలకు మించి పెరుగుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. నిరుపయోగ పరికరాల విక్రయానికి ప్రభుత్వ ఈ--మార్కెట్‌ప్లేస్ (జెమ్) పోర్టల్‌ను వినియోగిస్తున్నట్లు తెలిపారు. డీఓపీటీలో ఐటీ పరికరాలు, విద్యుత్--ఎలక్ట్రానిక్ వస్తువులు, ఫర్నిచర్ విక్రయానికి సెప్టెంబర్ 30న జెమ్ పోర్టల్‌లో మూడు వేలం నోటీసులు జారీ చేశారు. వీటిలో 152 డెస్క్‌టాప్‌లు, 35 ప్రింటర్లు, ఎనిమిది స్కానర్లు, మూడు ఫొటోకాపీ యంత్రాలు, 59 యూపీఎస్‌లు, కీబోర్డులు, మౌస్‌లు సహా 217 ఇతర వస్తువులు ఉన్నాయి. అలాగే 52 ఎయిర్ కండిషనర్లు, నాలుగు టెలివిజన్లు, ఐదు రిఫ్రిజిరేటర్లు, 17 వాటర్ డిస్పెన్సర్లు, వివిధ ఫర్నిచర్ వస్తువులను వేలానికి ఉంచారు. మూడు విభాగాలకు కలిపి సిఫార్సు చేసిన కనీస వేలం ధర సుమారు రూ.9 లక్షలు.కంప్యూటర్‌లో ఒక విడిభాగం పనిచేయనంత మాత్రాన మొత్తం సెట్‌ను నిరుపయోగంగా పరిగణించే పద్ధతిపై మంత్రి దృష్టి సారించారు. మిగిలిన పరికరాల విలువను కూడా పరిగణనలోకి తీసుకోవాల్సిన అవసరాన్ని వివరించారు. కార్యక్రమంలో డీఓపీటీ కార్యదర్శి రచనా షా, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

శశి మోహన కాంతి కిరణం...83



" జీవితాల్లో కష్టాలు ఆటంకాలు ఎదురైనప్పుడే మనిషి రాటు తేలుతాడు విజయాలు సాధిస్తాడు."

(Only when faced with hardships and obstacles in life does a person become resilient and achieve success.")

జీవితంలో కష్టాలు మరియు అడ్డంకులను ఎదుర్కొన్నప్పుడు మాత్రమే మనిషి తట్టుకునే శక్తిని (స్థితప్రజ్ఞతను) పొంది విజయం సాధిస్తాడు."మనిషి తన జీవన గమనంలో నిరంతరం ప్రయాణం చేస్తూనే ఉంటాడు ఆ ప్రయాణం ఎప్పుడూ పూలబాట కాదు. ఎన్నెన్నో ఎత్తు పల్లాలు ,సుఖదుఃఖాలు ,కష్ట నష్టాలు అన్నీ కూడా దాటవలసి ఉంటుంది.కష్టాలు ఎదురైనప్పుడే మనిషి బలోపేతంగా తయారవుతాడు. కష్టాలకు కోర్చుకొన్ననే సుఖాలు దక్కును.. అన్నాడు ఒక మహాకవి. ఉలి దెబ్బలు తింటేనే రాయి అద్భుతమైన శిల్పంగా మారుతుంది.నిప్పులో కాలిస్తేనే బంగారం అపరంజిగా మారుతుంది. జీవితంలో ఎదురయ్యే కష్టనష్టాలు అనుభవాలు మనిషిని స్థితప్రజ్ఞుడిగా మారుస్తాయి . జ్ఞానవంతుడిగా తీర్చి దిద్దుతాయి. సుఖాలలో ఉన్న వ్యక్తి కష్టం యొక్క విలువను గ్రహించలేడు. ఆకలితో ఉంటే గానీ మనిషికి అన్నం విలువ, ఆహారం విలువ తెలియదు.

ూఎఖుఎశ్రీవం ఖతీవ్ ష్ట్రవఎ ర్వజూజూఅఅస్త్ర ర్శీఅవం టశీతీ జఅఖీశీతీఎ. అవరోధాలే మనిషి విజయానికి సోపానాలు.థామస్ ఆల్వా ఎడిసన్ బల్బును కనిపెట్టడానికి ఎంతో కష్టపడ్డాడు. ఓటములు చవిచూచాడు. చివరికి విజయం సాధించాడు. పేదరికంలో పుట్టి ఎన్నో వ్యక్తిగత రాజకీయ పరజయాలను చవిచూసిన అబ్రహం లింకన్ అమెరికా అధ్యక్షుడు కాగలిగాడు.

కష్టాలు వచ్చినప్పుడు క్రుంగగూడదు. సుఖాలు వచ్చినప్పుడు పొంగకూడదు. ఇది ప్రతి మనిషి తెలుసుకోవలసిన నీతి. అందుకే అన్నారు "సోమరియై తిరుగువాడు సూక్ష్మమ్మ గ్రహింపలేడు" అని. సుఖమైన జీవితం మనిషిని సోమరిగా అసమర్థుడుగా తయారు చేస్తుంది. అతనిలో నిద్రాణమై ఉన్న నైపుణ్యాన్ని దాచేస్తుంది. ఆ శక్తిని బయటకు తీసి ,పదును పెట్టి నప్పుడే కొత్త కొత్త ఆవిష్కరణలు జరుగుతాయి. కష్టాలు పడ్డప్పుడు మనిషి ఆ ఒరవడికి పదునెక్కుతాడు రాటుదేలుతాడు. దక్షిణ ఆఫ్రికాలో రైలు నుంచి కిందకి తోసిపడిన ఒక సాధారణ న్యాయవాది, ఒక అసాధారణ శక్తిగా గొప్ప నాయకుడిగా మారాడు. ఎవరో కాదు మహాత్మా గాంధీ.

విపరీతమైన ఒత్తిడి ,వేడికి గురైనప్పుడు బొగ్గు అమూల్యమైన వజ్రంగా మారుతుంది.


జీవిత ప్రయాణంలో ఎదురయ్యే ప్రతి కూలత మనిషిని తేజోవంతంగా మారుస్తుంది. విజేతకు ఆటంకాలు తాత్కాలికమైనవి. ప్రతి ఓటమిలోనూ విజేత తన లోపాలను గుర్తించి వాటిని అధిగమిస్తాడు.అంతేకాదు కష్టాలలో ఉన్నప్పుడే మనిషి తన మిత్రులెవరో ,శత్రువులెవరో గ్రహిస్తాడు. ఇలా కష్టాలు మనిషిని తీర్చిదిద్దుతాయి .అతనికి ఒక ఆటంకం వల్ల గమనం ఆగిపోకుండా, కొత్త నైపుణ్యాలను నేర్చుకుంటూ సాగిపోయే గుణాన్ని అలవరుస్తుంది.

కష్టేఫలి అన్నారు అందుకే.

శుభోదయం ...శశిబాల

యువ కళాకారుల ప్రతిభకు విస్తృత అవకాశాలు కల్పించాలి

లలిత కళా అకాడమీ అవార్డుల ప్రదానంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము



న్యూఢిల్లీ, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 21:

యువ, వర్ధమాన కళాకారులు తమ ప్రతిభను అభివృద్ధి చేసుకునేందుకు, నూతన మాధ్యమాల్లో ప్రయోగాలు చేసేందుకు విస్తృత అవకాశాలు కల్పించాలని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పిలుపునిచ్చారు. న్యూఢిల్లీలో బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో 65వ జాతీయ కళా ప్రదర్శనకు ఎంపికైన కళాకారులకు లలిత కళా అకాడమీ అవార్డులను ప్రదానం చేశారు. మూడో ప్రింట్ బియన్నాలే ఇండియా--2026 గ్రాండ్ ప్రైజ్ విజేతలను, ప్రత్యేక ప్రశంసలు పొందిన కళాకారులను కూడా సత్కరించారు.ఈ సందర్భంగా రాష్ట్రపతి మాట్లాడుతూ.. ఈ పురస్కార ప్రదానోత్సవం భారతీయ కళా వారసత్వం, సాంస్కృతిక వైవిధ్యం, సమకాలీన సృజనాత్మకతకు వేదుకగా నిలుస్తోందన్నారు. కళ అనేది చిత్రాలు, శిల్పాలు, ఇతర మాధ్యమాల్లో రూపొందించిన కృతులకే పరిమితం కాదని, మన సంస్కృతికి ప్రతిబింబమని పేర్కొన్నారు. గత జ్ఞాపకాలు, వర్తమాన అనుభవాలు, భవిష్యత్తు ఆకాంక్షలను కళ ఆవిష్కరిస్తుందని తెలిపారు. సమాజాన్ని, మన కాలాన్ని కొత్త దృక్కోణంలో అర్థం చేసుకునేందుకు కళ దోహదపడుతుందన్నారు.మారుమూల ప్రాంతాల్లోని సంప్రదాయ కళాకారులకు నూతన సాంకేతికతలు, సమకాలీన కళా పద్ధతుల్లో శిక్షణ అందించాలని సూచించారు. తద్వారా వారు విస్తృత వేదికలపై తమ నైపుణ్యాన్ని ప్రదర్శించడంతోపాటు పోటీల్లో పాల్గొనే అవకాశం లభిస్తుందన్నారు.కళాకారులకు సృజనాత్మక అవకాశాలతోపాటు ఆర్థిక సహాయం, విస్తృత మార్కెట్ సదుపాయం, కళా సేకరణదారులతో పరిచయాలు అవసరమని రాష్ట్రపతి పేర్కొన్నారు. కళాఖండాల విక్రయాలను ప్రోత్సహించేందుకు లలిత కళా అకాడమీ, కేంద్ర సాంస్కృతిక మంత్రిత్వ శాఖ చేస్తున్న కృషిని అభినందించారు.కళ గ్యాలరీలకే పరిమితం కాకుండా పాఠశాలలు, విశ్వవిద్యాలయాలు, బహిరంగ ప్రదేశాలు, సమాజంలోని విస్తృత వర్గాలకు చేరాలని ఆకాంక్షించారు. యువ కళాకారుల సృజనాత్మక సామర్థ్యాన్ని పెంపొందించేందుకు సంబంధిత వర్గాలన్నీ కృషి చేయాలని పిలుపునిచ్చారు.

పెంజెండ్రలో జోరందుకున్న వైఎస్సార్ సీపీ ఎన్నికల ప్రచారం...

నామినేషన్ వేసిన మొదటి రోజునే వైఎస్సార్ సీపీ ఎన్నికల ప్రచారం బుధవారం పెంజండ్రలో ఊపందుకుంది. యువనేత, ప్రముఖ పారిశ్రామికవేత్త బొప్పన రాము నాయకత్వాన వైఎస్సార్ సీపీ ఎంపీటీసీ అభ్యర్థి జక్కుల అనీలా ప్రచారంలో కుల, మత, రాజకీయ పార్టీలకతీతంగా ప్రజలంతా ఎన్నికల ప్రచారంలో పాల్గొని అభ్యర్థికి తమ మద్దతును తెలియజేశారు. మాజీ మంత్రి కొడాలి శ్రీవెంకటేశ్వరరావు(నాని) ఆశీస్సులతో బొప్పన రాము నాయకత్వాన గ్రామాన్ని సంక్షేమాభివృద్ధి చేస్తామని వినీలా ప్రజలకు హామి ఇచ్చి...ఇంటింటికీ ఓట్లను అభ్యర్థించారు. మాజీ ఎంపీటీసీ పోలుకొండ వైదేహి, పోలుకొండ వైఎస్సార్ సీపీ నాయకులు నాంచారయ్య, పి.రాము, నత్త నరేష్, ముత్యాల భార్గవ్, సయ్యద్ గౌస్, నారగం లక్ష్మి కుమార్, పటాన్ నాజిర్ ఖాన్, షేక్ మహబూబ్ సుభాని, బాల యేసు, రేమల్లి డేవిడ్, రేమల్లి తాతబ్బాయి, గల్లా విష్ణు, బాసతాటి శ్రీకాంత్, గరికముకు కోటేశ్వరరావు, గల్లా కేశవ, నత్త భాను, నత్త వెంకటేశ్వరరావు,స్థానిక పార్టీ నాయకులు కార్యకర్తలు మరియు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రశాంతంగా ఎన్నికలు జరిగేందుకు ఓటర్లు సహకరించాలి

రెడ్డిచంద్రిక

స్థానిక జెడ్పిటిసి ఎంపీటీసీ సర్పంచ్ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు ఓటర్లు సహకరించాలని మండల ఎన్నికల అధికారి రెడ్డి చంద్రిక పేర్కొన్నారు. సోమవారం స్థానిక ఎంపీడీవో సబా భవనంలో రాజకీయ ప్రజాప్రతినిధులు ప్రజలు పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరుపుకోవాలని ఆమే పిలుపునిచ్చారు నవంబర్ 5వ తేదీ వరకు 144 సెక్షన్ అమల్లో ఉంటుందని ఎక్కడ గాని గుంపులు గుంపులు లేకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలకు సహకరించాలన్నారు 21 నుంచి 23 వరకు నామినేషన్లు ప్రశాంతంగా జరుపుకోవాలని అన్నారు గుంపులు గుంపులుగా వచ్చిన తగిన చర్యలు తీసుకుంటామని సీఐ కృష్ణంరాజు నాయక్ పేర్కొన్నారు నామినేషన్ వేసే వారు మాత్రమే లోపలికి అనుమతి ఉంటుందని గుంపులుగా నామినేషన్ కు రాకూడదన్నారు. గ్రామాలు వారిగా రిజర్వేషన్లు సభలో చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ క్రాంతి కుమార్

మైసూరు దసరా ఉత్సవాల్లో పాల్గొన్న సీఎం ఎ. రేవంత్ రెడ్డి



మైసూరు, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 21:

కర్ణాటక రాష్ట్రంలో అత్యంత వైభవంగా నిర్వహించే మైసూరు దసరా ఉత్సవాల్లో తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. కర్ణాటక రాష్ట్ర పండుగగా ప్రసిద్ధి చెందిన ఈ ఉత్సవాల్లో భాగంగా మైసూరు రాజభవనం ఎదుట నిర్వహించిన జంబూ సవారిని ఆయన వీక్షించారు. కర్ణాటక ముఖ్యమంత్రి ఆహ్వానం మేరకు ఈ వేడుకలకు హాజరైన రేవంత్ రెడ్డి, దేశ, విదేశాలకు చెందిన పలువురు ప్రముఖులతో కలిసి ఉత్సవాలను తిలకించారు. మైసూరు దసరా ఉత్సవాల్లో ప్రధాన ఆకర్షణగా నిలిచే జంబూ సవారిలో అందంగా అలంకరించిన ఏనుగుపై బంగారు అంబారీలో కొలువుదీరిన చాముండేశ్వరి అమ్మవారి ఉత్సవమూర్తిని ముఖ్యమంత్రి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా సంప్రదాయబద్ధంగా సాగిన ఊరేగింపు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. కన్నడ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా జానపద కళాకారులు, సంగీత బృందాలు, నృత్య బృందాలు, వివిధ సాంస్కృతిక బృందాలు ఊరేగింపులో పాల్గొన్నాయి. కళాకారుల ప్రదర్శనలు, సంప్రదాయ వేషధారణలు, ఉత్సవ వైభవం మైసూరు దసరా ప్రత్యేకతను చాటిచెప్పాయి. జంబూ సవారికి హాజరయ్యే ముందు సీఎం రేవంత్ రెడ్డి మైసూరు ప్రజల ఆరాధ్య దైవమైన చాముండేశ్వరి అమ్మవారి ఆలయాన్ని సందర్శించారు. అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కర్ణాటక నాడ హబ్బగా పేరొందిన మైసూరు దసరా ఉత్సవాలు భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు, భక్తి భావం, కళలు, చారిత్రక వారసత్వానికి ప్రతీకగా నిలుస్తాయి. ప్రతి ఏటా ఘనంగా నిర్వహించే ఈ వేడుకలు దేశవ్యాప్తంగా ప్రజలను ఆకర్షిస్తుండగా, వివిధ రాష్ట్రాలకు చెందిన ప్రముఖుల హాజరుతో ఉత్సవాలకు మరింత ప్రాధాన్యం చేకూరింది.


మెట్టుగూడ క్యాథలిక్ స్మశాన వాటిక అభివృద్ధికి ర్యాల రాజేందర్ యాదవ్ చొరవ



సికింద్రాబాద్: మెట్టుగూడ సెయింట్ ఆంథోనీస్ ష్రైన్‌కు చెందిన క్యాథలిక్ స్మశాన వాటికలో పిచ్చి మొక్కలు పెరిగి, వీధి దీపాల స్తంభాలు శిథిలావస్థకు చేరడంతో అభివృద్ధి పనులు చేపట్టాలని కమిటీ సభ్యులు కాంగ్రెస్ సీనియర్ నాయకులు ర్యాల రాజేందర్ యాదవ్‌ను కోరారు.స్పందించిన ఆయన జీహెచ్ఎంసీ డీఈ హేమునాయక్‌కు ఫోన్ ద్వారా సమస్యలను వివరించారు.స్మశాన వాటికలో కాంపౌండ్ గోడలు, ప్రపంచ యుద్ధం మరియు బ్రిటిష్ సమాధులకు సున్నం వేయడం, నవంబర్ 1, 2 తేదీల్లో లైటింగ్ ఏర్పాటు చేయడం, అంతర్గత రహదారులను శుభ్రం చేయడం, శిథిలాలను తొలగించడం, అవసరమైన చోట కొత్త వీధి దీపాల స్తంభాలను ఏర్పాటు చేయాలని కమిటీ సభ్యులు కోరారు.ఈ సందర్భంగా ఫాదర్ మాట్లాడుతూ, స్మశాన వాటిక మన పూర్వీకుల పవిత్ర స్థలమని, దాని పవిత్రతను కాపాడుకోవడం ప్రతి విశ్వాసి బాధ్యత అని పేర్కొన్నారు. నవంబర్ 1, 2 తేదీల్లో శ్రమదానం ద్వారా స్మశాన వాటికను శుభ్రం చేసే కార్యక్రమం చేపట్టనున్నట్లు తెలిపారు.
విశ్వాసులు స్వచ్ఛందంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పీటర్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ప్రతివి రాజ్ తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో పోచమ్మ మైసమ్మ అమ్మవార్లకు పూజలు

బిఆర్ఎస్ నాయకులు - మంద భవాని జగన్



అంబానగర్ డివిజన్ పరిధిలోని పోచమ్మ మైసమ్మ దేవాలయంలో అమ్మవార్లకు ప్రత్యేక పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా బిఆర్ఎస్ నాయకులు మాజీ వార్డు మెంబర్ సికింద్రాబాద్ పద్మశాలి సంఘం అధ్యక్షులు సికింద్రాబాద్ ఎస్సి ఎస్టి బిసి మైనారిటి సెల్ ప్రెసిడెంట్ మంద జగన్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా మంద జగన్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రజలందరికి ఆ యొక్క అమ్మవారి ఆశీస్సుల ఎల్లప్పుడూ ఉండాలని ఆకాక్షించారు.ఈ కార్యక్రమంలో అంబానగర్ అధ్యక్షులు కొండ కిషోర్ గౌడ్, ఉపాధ్యక్షులు మంద భవాని, మురళి, సముద్రాల యాదగిరి, దిండిగల శ్రీకాంత్, శ్రీను, సముద్రాల రాజు, మాజీ బిఆర్ఎస్ మహిళా అధ్యక్షురాలు భాగ్యలక్ష్మి, శ్రీను, రాజు గౌడ్, వల్లపు మురళి, వైట్ల వెంకటాద్రి, ఆమంచ మార్కండేయ తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో దసరా పూజలు..

బిఆర్ఎస్ నాయకులు - మంద భవాని జగన్

సికింద్రాబాద్ పద్మశాలి సంఘం ఆర్గనైజర్ పులి శివకుమార్ ఆధ్వర్యంలో దసరా పండుగ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో సంఘం అధ్యక్షులు, ఉద్యమకారులు, సికింద్రాబాద్ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సెల్ అధ్యక్షులు మంద జగన్ అన్న ముఖ్య అతిథిగాపాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.దసరా పండుగను పురస్కరించుకొని సంఘ సభ్యులు ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంద జగన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలందరికి విజయదశమి శుభాకాంక్షలు తెలియజేస్తూ చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా దసరా పండుగను జరుపుకుంటామని, ప్రతి ఒక్కరి జీవితాల్లో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, అభివృద్ధి కలగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో చింతకింది మల్లేష్ ఒగ్గు శ్రీధర్ కర్నాటి ఆనంద్ కుమార్, తౌటం సతీష్, తిరుమల సంతోష్,దిండిగల శ్రీకాంత్, తిరుమల రవి, తదితరులు పాల్గొన్నారు.

నామినేషన్ల వేళ ఖాకీల జులుం..!

నామినేషన్ వేళ ఉద్రిక్తత..!
పుల్లలచెరువులో ఇరుపార్టీల మధ్య తోపులాట
వైసీపీ నేతలపై లాఠీచార్జి చేశారంటూ ఆరోపణలు..
రోడ్డుపై ధర్నాకు దిగిన నాయకులు, కార్యకర్తలు





మండల కేంద్రంలో నామినేషన్ల దాఖలు సందర్భంగా బుధవారం నాడు ఇరుపార్టీల మధ్య ఉద్రిక్త వాతావరణం నెలకొంది. నామినేషన్ ప్రక్రియ కొనసాగుతున్న సమయంలో ఇరుపార్టీల నాయకులు, కార్యకర్తల మధ్య వాగ్వాదం చోటుచేసుకుని, అది కాస్తా తోపులాటకు దారితీసింది. దీంతో అక్కడ పరిస్థితులు ఉద్రిక్తంగా మారడంతో పోలీసులు జోక్యం చేసుకున్నారు. ఈ క్రమంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలపై పోలీసులు లాఠీచార్జి చేశారంటూ ఆ పార్టీ శ్రేణులు ఆరోపించాయి. పోలీసుల తీరుపై వైసీపీ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.
నామినేషన్లు దాఖలు చేసే సమయంలో చోటుచేసుకున్న పరిణామాలు వైసీపీ నాయకులు, కార్యకర్తల్లో తీవ్ర ఆగ్రహానికి కారణమయ్యాయి. తమ పార్టీ నాయకులు, కార్యకర్తలపై పోలీసులు లాఠీచార్జి చేయడాన్ని వైసీపీ శ్రేణులు తీవ్రంగా ఖండించాయి. నామినేషన్ దాఖలు చేసేందుకు వచ్చిన తమ పార్టీ నాయకులను అడ్డుకున్నారని, ఈ వ్యవహారంలో పోలీసులు వ్యవహరించిన తీరుపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయని వారు ఆరోపించారు. పోలీసులు అధికార పార్టీకి అనుకూలంగా వ్యవహరిస్తూ, మరో పార్టీ నాయకులు, కార్యకర్తలపై కఠినంగా ప్రవర్తిస్తున్నారనే అభిప్రాయాన్ని కొందరు స్థానికులు వ్యక్తం చేస్తున్నారు. టీడీపీ నాయకులకు పోలీసులు మద్దతుగా వ్యవహరిస్తున్నారంటూ వైసీపీ శ్రేణులు విమర్శలు గుప్పించాయి. అయితే, ఈ ఆరోపణలపై పోలీసుల వివరణ తెలియాల్సి ఉంది.
రోడ్డుపై బైఠాయించి నిరసన
తమ పార్టీ నాయకులు, కార్యకర్తలపై లాఠీచార్జి చేశారంటూ ఆగ్రహం వ్యక్తం చేసిన వైసీపీ నాయకులు రోడ్డుపై ధర్నాకు దిగారు. పోలీసుల తీరును నిరసిస్తూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. “పోలీసులు నశించాలి.. పోలీసుల జులుం నశించాలి” అంటూ నినదిస్తూ తమ నిరసనను వ్యక్తం చేశారు. దీంతో మండల కేంద్రంలో కొంతసేపు ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఎన్నికల సమయంలో అన్ని రాజకీయ పార్టీలకు సమాన అవకాశాలు కల్పించాల్సిన బాధ్యత అధికార యంత్రాంగంపై ఉంటుందని వైసీపీ నాయకులు పేర్కొంటున్నారు. నామినేషన్ల దాఖలు ప్రక్రియ ప్రశాంతంగా, పారదర్శకంగా జరిగేలా చూడాల్సిన పోలీసులు ఒక పార్టీకి అనుకూలంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు రావడం చర్చనీయాంశంగా మారింది. నిష్పక్షపాతంగా వ్యవహరించాలని,
ఎన్నికల ప్రక్రియలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు అప్రమత్తంగా వ్యవహరించాలని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. నామినేషన్ దాఖలు చేసేందుకు వచ్చే అభ్యర్థులకు, వారి మద్దతుదారులకు ఎలాంటి ఆటంకాలు కలగకుండా చూడటంతోపాటు, శాంతిభద్రతలను కాపాడాల్సిన అవసరం ఉందని పేర్కొంటున్నారు.

చెడుపై మంచి విజయం సాధించిన రోజే విజయదశమి...

-ఘనంగా జమ్మిసవారీ వేడుకలు.
- వైభవంగా ముగిసిన విజయ దశమి వేడుకలు.
-పాలపిట్టను తిలకిస్తే సకల పాపాలు తొలగుతాయని విశ్వాసం.



చెడు పైమంచి విజయం సాధించిన రోజే విజయ దశమని, ఈ విజయానికి సంకేతమే విజయదశమని కుందుర్పి మండల ఆలయ ధర్మకర్త , ఆలూరి, సత్యనారాయణ శాస్త్రి అన్నారు. మంగళవారం దసరా శరన్నవరాత్రులులో భాగంగా పదవ రోజు స్థానిక చెన్నకేశవ స్వామి రామస్వామి దేవాలయంలో విశేష పూజలు చేపట్టారు. నేడు చివరి రోజు కాగా వేద పండితుల మంత్రోచ్ఛారణ మధ్య అత్యంత వైభవంగా విజయ దశమి వేడుకలు చేపట్టారు. అనంతరం లక్ష్మణ, కోదండ రాముడు సమేటి సీత పంచలోహ విగ్రహాలు ఉత్సవ మూర్తులను మరియు దుర్గా దేవి ప్రతిష్ట విగ్రహంను ట్రాక్టర్ వాహనంపై అధిష్టింపజేసి పూలమాలలతో సుందరంగా అలంకరించారు. స్వామివారిని తప్పెట్లో మోదుతో మేళ తాళాలతో గ్రామ పురవీధుల గుండా స్థానిక శెమివృక్షం వరకు ర్వొలీ ప్రదర్శన చేపట్టారు. ఈ సందర్భంగా ధర్మకర్త మాట్లాడుతూ. రాముడు రావణుని పై గెలిచిన ఈ సందర్భమే పంచ పాండవుల వనవాసం వెళ్ళుతూ. శెమీ వృక్షంపై జమ్మి చెట్టు పై వుంచిన తమ ఆయుధాలను తిరిగి తీసిన రోజే ఇది అన్నారు. దుర్గాదేవి మహిషాసురుడనే రాక్షసుడితో 9 నవరాత్రులు సమరం చేసి వదించగా విజయానికి గుర్తుగా పదవరోజు ప్రజలందరూ పెద్ద ఎత్తున పండుగ చేసుకున్నట్టు ప్రతీతి. అంతే కాకుండా ఇవాళ పాలపిట్టను చూస్తే సకల పాపాలు తొలగుతాయని ప్రగాఢ నమ్మకం. శెమి వృక్షంకు పూజలు చేస్తే ప్రజలకు మంచి జరుగుతుందని విశ్వాసం కలదన్నారు. ధర్మకర్త శెమీ వృక్షం వద్ద ధనుస్సు విల్లు చేతబూని ధర్మసంస్థాపన కోసం నాలుదిశలు బాణం విడిచి అంబువేసి దశదిశ సల్పారు.ఈ కార్యక్రమంలో భక్తులు , గ్రామస్తులు పాల్గొన్నారు.

కొండలమ్మ సన్నిధిలో ముగిసిన దసరా మహోత్సవాలు...



మండలంలోని వేమవరంలో వేంచేసియున్న శ్రీ కొండలమ్మ అమ్మవారి దేవస్థానంలో శ్రీదేవి శరన్నవరాత్రులు మహోత్సవాలు వైభవోపేతంగా ముగిశాయి. శ్రీ అమ్మవారికి సహస్రనామార్చన, విజయప్రాప్తికి శ్రీ లలితా, రుద్ర హవనములు జరిగాయి. దేవస్థాన ధర్మకర్తల మండలి చైర్మన్ ఈడే వెంకట విష్ణు మోహన్‌రావు, ఈఓ ఆకుల కొండలరావు, టీడీపీ రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి కొడాలి రామరాజు, దేవస్థాన సభ్యులు తూము రాజ్యలక్ష్మీ, కళ్ళేపల్లి సుగుణ శేఖర్, వడ్లమూడి రవీంద్ర బాబు, పెద్దిబోయిన శ్యామలా దేవి, ఎక్స్-- అఫీషియో మెంబర్ రుద్రపాక శరశ్చంద్ర శివ సంతోష్ శర్మ కుంకుమ పూజ, హోమాల్లో పాల్గొన్నారు.

అదనంగా లక్ష ఎకరాలకు సాగునీరు: మంత్రి జూపల్లి కృష్ణారావు

నార్లాపూర్ నుంచి ఎల్లూరు రిజర్వాయర్‌లోకి నీటి విడుదల.. కాలువల పనులు పూర్తయ్యేందుకు మరో మూడు నెలలు





హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 21:

నార్లాపూర్ నుంచి ఎల్లూరు రిజర్వాయర్‌లోకి నీటిని విడుదల చేయడంతో మహాత్మా గాంధీ కల్వకుర్తి ఎత్తిపోతల పథకం పరిధిలో అదనంగా లక్ష ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందుబాటులోకి రానుందని మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. సాగునీటితోపాటు ప్రజలకు తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా మిషన్ భగీరథ ద్వారా అవసరమైన చర్యలు చేపడుతున్నామని వెల్లడించారు. నార్లాపూర్, ఎల్లూరు రిజర్వాయర్ల నుంచి 1,000 క్యూసెక్కుల నీటిని విడుదల చేయడం ద్వారా కల్వకుర్తి, అచ్చంపేట, నాగర్‌కర్నూల్, కొల్లాపూర్, వనపర్తి నియోజకవర్గాల్లో అదనంగా లక్ష ఎకరాలకు సాగునీటి సదుపాయం కలగనుందని పేర్కొన్నారు.
బీఆర్ఎస్ పాలనలో ప్రాజెక్టుల నిర్లక్ష్యం
పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఉమ్మడి పాలమూరు జిల్లాలోని సాగునీటి ప్రాజెక్టులపై నిర్లక్ష్యం వహించారని జూపల్లి విమర్శించారు. ప్రాజెక్టులను పూర్తిచేయకుండా అసంపూర్తిగా వదిలేసిన బీఆర్ఎస్ నేతలు ఇప్పుడు నీటిని విడుదల చేయాలని డిమాండ్ చేయడం విడ్డూరంగా ఉందన్నారు. గతంలో నిలిచిపోయిన పనులను తమ ప్రభుత్వం ముందుకు తీసుకెళ్తోందని తెలిపారు.
మరో మూడు నెలల్లో కాలువల పనులు పూర్తి
నార్లాపూర్ నుంచి ఏదుల వరకు కాలువల తవ్వకం, బ్రిడ్జిల నిర్మాణం వంటి కీలక పనులు ఇంకా కొనసాగుతున్నాయని మంత్రి వివరించారు. మార్గమధ్యంలో మూడు చోట్ల తవ్వకాలు చేపట్టాల్సి ఉందని, కొన్ని ప్రాంతాల్లో రాతి నేల ఉండటంతో పనులు పూర్తి చేయడానికి సమయం పడుతోందని చెప్పారు.
కాలువల నిర్మాణం, బ్రిడ్జిల పనులు పూర్తికాకుండా నీటిని విడుదల చేస్తే అది మధ్యలోనే నిలిచిపోయే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. ఈ పనులు పూర్తయ్యేందుకు మరో మూడు నెలల సమయం పట్టే అవకాశం ఉందని తెలిపారు.
వాస్తవాలు తెలుసుకొని మాట్లాడాలి
మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సహా ఆ పార్టీ నేతలు ప్రాజెక్టుల క్షేత్రస్థాయి పరిస్థితులను తెలుసుకోకుండా విమర్శలు చేస్తున్నారని జూపల్లి అన్నారు. నిర్మాణ పనులు పూర్తికాకుండా నీటిని విడుదల చేయాలని డిమాండ్ చేయడం ప్రజలను తప్పుదోవ పట్టించడమేనని విమర్శించారు. ప్రాజెక్టుల పురోగతిని క్షేత్రస్థాయిలో పరిశీలించి వాస్తవాల ఆధారంగా మాట్లాడాలని బీఆర్ఎస్ నేతలకు సూచించారు. గాలి మాటలతో ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు మానుకోవాలని హితవు పలికారు. అసంపూర్తిగా ఉన్న పనులను పూర్తి చేసి సాగునీటి ప్రాజెక్టుల ద్వారా రైతులకు ప్రయోజనం చేకూర్చడమే తమ ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు.

కేంద్ర నిధులను అడ్డుకునేందుకే వైసీపీ కుట్రలు: ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి

నెల్లూరు, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 21:



కేంద్రం నుంచి వచ్చే నిధులు అడ్డుకునేందుకు స్థానిక సంస్థల ఎన్నికలు జరగకుండా కుట్రలు చేస్తుందంటూ వైసీపీపై నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి మండిపడ్డారు. వైసీపీ.. క్రిమినల్ లిటిగెంట్ పార్టీగా మారిపోయిందని విమర్శించారు. వైసీపీ వల్ల రాష్ట్ర ఆర్థిక పరిస్థితి పతనమైందని తెలిపారు. బుధవారం నెల్లూరులో ఆయన మాట్లాడుతూ.. నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయిన తర్వాత ఆంధ్రప్రదేశ్ అటు సంక్షేమం.. ఇటు అభివృద్ధి దిశగా పరుగులు పెడుతోందని అన్నారు. ఈ ప్రభుత్వానికి అడుగడుగునా అడ్డంకులు సృష్టించడం అలవాటుగా పెట్టుకున్నారంటూ వైసీపీ చీఫ్ వైఎస్ జగన్‌పై నిప్పులు చెరిగారు. సుప్రీంకోర్టు తీర్పును కూడా తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేశారంటూ వైసీపీ సోషల్ మీడియాపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారులు, కూటమి నేతలపై వైసీపీ దాడులు చేస్తూ వారే కోర్టును తప్పుగా చూపించే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. ఈ క్రిమినల్ లిటిగెంట్ పార్టీకి సరైన గుణపాఠం చెప్పాలని ప్రజలకు ఆయన సూచించారు. నెల్లూరు రూరల్‌లోని 36 స్థానాల్లో 8 ఏకగ్రీవమయ్యాయని తెలిపారు. మరో 9 స్థానాల్లో వైసీపీ ప్రధాన అభ్యర్థులు పోటీ నుంచి తప్పుకున్నారని చెప్పారు. డమ్మీ అభ్యర్థులు మాత్రమే బరిలో నిలిచారని పేర్కొన్నారు. 17 స్థానాల్లో వైసీపీ పోటీ లేనట్లే అయిందని అన్నారు. నెల్లూరు రూరల్‌లో జెన్‌జీలకు అవకాశం ఇస్తానని తాను ముందే చెప్పానని ఈ సందర్భంగా గుర్తు చేశారు. భీమినేని వేదశ్రీ 44 డివిజన్ నుంచి అవకాశం ఇచ్చామని.. ఆమె ఎన్నిక ఏకగ్రీవమైందని ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి చెప్పారు.

ప్రత్యామ్నాయ పంటల సాగుతో రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి:

TGSPDCL సీఎండీ జితేశ్ వి. పాటిల్, ఐఏఎస్

హైదరాబాద్ అక్టోబర్ 21 జన

భూగర్భ జలాల సంరక్షణ, విద్యుత్ పొదుపునకు తక్కువ నీటితో సాగు చేసే పంటలు దోహదం

రైతులు ప్రస్తుత వాతావరణ పరిస్థితులు, భూగర్భ జలాల లభ్యతను దృష్టిలో ఉంచుకుని ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించాలని ఎ+స్రాణజూ చైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ (జవీణ) శ్రీ జితేశ్ వి. పాటిల్, ఐఏఎస్ సూచించారు. వ్యవసాయాన్ని మరింత లాభదాయకంగా మార్చుకోవడంతో పాటు నీటి వనరులను సంరక్షించేందుకు తక్కువ నీటితో సాగు చేయగల వాణిజ్య పంటలను ప్రోత్సహించాలని ఆయన పేర్కొన్నారు.

రైతులతో ముఖాముఖి కార్యక్రమంలో భాగంగా బుధవారం యాదాద్రి భువనగిరి జిల్లాలోని బీబీనగర్ మండలం బ్రాహ్మణపల్లి, చినరావులపల్లి, బట్టుగూడెం గ్రామాలతో పాటు వలిగొండ మండలం మందాపురం గ్రామంలో సీఎండీ పర్యటించారు. ఈ సందర్భంగా రైతులతో నేరుగా మాట్లాడి వ్యవసాయ పరిస్థితులు, పంటల సాగు విధానాలు, నీటి లభ్యత, వ్యవసాయ విద్యుత్ అవసరాలపై వివరాలు తెలుసుకున్నారు.

ఎల్‌నినో పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ప్రత్యామ్నాయ పంటల సాగు

ఎల్‌నినో ప్రభావంతో ఏర్పడే ప్రతికూల వాతావరణ పరిస్థితులు, భూగర్భ జలాల లభ్యతలో మార్పులను దృష్టిలో ఉంచుకుని నీటి వినియోగాన్ని తగ్గించే పంటల సాగుకు ప్రాధాన్యత ఇవ్వాలని సీఎండీ రైతులకు సూచించారు. అధిక నీటి అవసరం ఉండే సంప్రదాయ వరి సాగుకు ప్రత్యామ్నాయంగా మునగ వంటి వాణిజ్య పంటలు, వివిధ రకాల కూరగాయలు, చిరుధాన్యాలు వంటి పంటలను స్థానిక పరిస్థితులకు అనుగుణంగా సాగు చేసే అవకాశాలను పరిశీలించాలని తెలిపారు.

సంప్రదాయ వరి సాగుకు అయ్యే పెట్టుబడి, నిర్వహణ ఖర్చులు, నీరు, విద్యుత్ అవసరాలను పరిగణనలోకి తీసుకుని పంటలను ఎంపిక చేసుకోవాలని సూచించారు. సేంద్రియ



పద్ధతుల్లో కూరగాయల సాగు ద్వారా లభించే ప్రయోజనాలను కూడా రైతులకు వివరించారు. నీటి లభ్యత, సాగు ఖర్చులు, మార్కెట్ డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకుని పంటల వైవిధ్యాన్ని అనుసరించడం ద్వారా తక్కువ వనరులతో మెరుగైన ఆదాయం పొందే అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు.

పాడి పరిశ్రమ, అనుబంధ రంగాలతో అదనపు ఆదాయం

వ్యవసాయంతో పాటు పాడి పరిశ్రమ, మేకల పెంపకం వంటి అనుబంధ రంగాలపై కూడా రైతులు దృష్టి సారించాలని సీఎండీ సూచించారు. పాల ఉత్పత్తిని పెంపొందించడం, పశు పోషణ వంటి కార్యకలాపాలను వ్యవసాయంతో అనుసంధానించుకోవడం ద్వారా రైతు కుటుంబాలకు అదనపు ఆదాయ మార్గాలు ఏర్పడతాయని వివరించారు. అందుబాటులో ఉన్న వనరులను సమర్థవంతంగా వినియోగించుకుంటూ వ్యవసాయాన్ని ఆర్థికంగా స్థిరమైన జీవనోపాధిగా తీర్చిదిద్దుకోవాలని సూచించారు.

నీటి సంరక్షణతో పాటు విద్యుత్ పొదుపు

వ్యవసాయ బోర్ల ద్వారా భూగర్భ జలాలను తోడేందుకు విద్యుత్ అవసరమవుతున్న నేపథ్యంలో, నీటి వినియోగాన్ని తగ్గించే పంటల సాగు భూగర్భ జలాల సంరక్షణకు, వ్యవసాయ విద్యుత్ పొదుపునకు దోహదపడుతుందని సీఎండీ వివరించారు. నీటి లభ్యతకు అనుగుణంగా పంటలను ఎంచుకోవడం ద్వారా నీరు, విద్యుత్ వనరులపై ఒత్తిడిని తగ్గించవచ్చని తెలిపారు.

సంబంధిత వ్యవసాయ, ఉద్యానవన శాఖల సమన్వయంతో ప్రత్యామ్నాయ పంటల సాగు, సేంద్రియ కూరగాయల ఉత్పత్తి, నీటి పొదుపు పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. రైతులు పంటల ఎంపికలో స్థానిక వాతావరణ పరిస్థితులు, నీటి వనరులు, సాగు ఖర్చులు, మార్కెట్ అవకాశాలను పరిగణనలోకి తీసుకునేలా మార్గదర్శకత్వం అందించాలని పేర్కొన్నారు.

వ్యవసాయ విద్యుత్ సరఫరా మెరుగుదలకు ప్రత్యేక చర్యలు

రైతులకు నాణ్యమైన, విశ్వసనీయమైన విద్యుత్ సరఫరా అందించేందుకు అవసరమైన అభివృద్ధి పనులను యుద్ధప్రాతిపదికన చేపట్టాలని సీఎండీ విద్యుత్ అధికారులను ఆదేశించారు. వ్యవసాయ ఫీడర్లు, డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్లు, ఇతర విద్యుత్ మౌలిక సదుపాయాలను పరిశీలించి, సరఫరాలో అంతరాయాలకు కారణమయ్యే సమస్యలను గుర్తించి పరిష్కరించాలని సూచించారు.

అవసరమైన విద్యుత్ వ్యవస్థ అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని, క్షేత్రస్థాయి అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేస్తూ రైతుల సమస్యలకు సత్వర పరిష్కారం చూపాలని స్పష్టం చేశారు. వ్యవసాయ సీజన్లకు ముందుగానే నిర్వహణ పనులు పూర్తి చేసి, రైతులకు మెరుగైన విద్యుత్ సేవలు అందించడంపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు.

ఉన్నతాధికారులు, రైతులు పాల్గొన్నారు

ఈ కార్యక్రమంలో ఎ+స్రాణజూ డైరెక్టర్ (ఆపరేషన్స్) ఎన్. నరసింహులు, చీఫ్ ఇంజనీర్ (రూరల్ జోన్) యు. బాలస్వామి, యాదాద్రి సూపరింటెండింగ్ ఇంజనీర్ (ఆపరేషన్స్) కె. సురేశ్ కుమార్, భువనగిరి డివిజనల్ ఇంజనీర్ (ఆపరేషన్స్) ఎస్. వెంకటేశ్వర్లు, డివిజనల్ ఇంజనీర్ (వీ=) బి. విజయభాస్కర రెడ్డి, బీబీనగర్ అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ వి. మచ్చేందర్, అసిస్టెంట్ ఇంజనీర్ డి. మనోహర్ రెడ్డి, ఇతర విద్యుత్ శాఖ అధికారులు, క్షేత్రస్థాయి సిబ్బంది, ఆయా గ్రామాల సర్పంచులు, రైతులు పాల్గొన్నారు.

సమయపాలన పాటించని అధికారులు

లక్షల్లో జీతాలు

అధికారులకు ప్రజా సమస్యలపై ఫోన్ చేసిన లిఫ్ట్ చేయరు స్పందన కరువు

తెలంగాణ మాల సంఘం రాష్ట్ర నాయకులు జగదీష్

హైదరాబాద్ అక్టోబర్ 21

సికింద్రాబాద్ దక్షిణ మధ్య రైల్వే కార్యాలయంలో అధికారులు సమయపాలన పాటించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని విధులకు సరైన సమయంలో హాజరు కాలేకపోతున్నారని వీరు ప్రభుత్వ అధికారులు అని ప్రజలకు జవాబుదారులని పూర్తిగా మర్చిపోయారని తెలంగాణ మాల సంఘం రాష్ట్ర నాయకులు జగదీష్ ఆరోపించారు. సికింద్రాబాద్ దక్షిణ మధ్య రైల్వే కార్యాలయంలో డబ్బులు ఇస్తేనే పనులు లేకుంటే నెలల తరబడి కార్యాలయం చుట్టూ చెప్పులు అరిగేలా తిప్పుతున్నారని మండిపడ్డారు.అధికారులు ఆఫీస్కు రాకుండా వాళ్ళ సొంత పనులు చేసుకుంటూ నెలలో కొన్ని రోజులే ఆఫీసుకు వస్తు విధులకు సమయపాలన కూడా పాటించడం లేదని పేర్కొన్నారు. అధికారులు లక్షల్లో జీతాలు తీసుకుంటూ జల్సాలు చేస్తున్నారని ఆయన మండిపడ్డారు ప్రజా సమస్యలపై అధికారులకు ఫోన్ చేసిన నిర్లక్ష్యంగా మాట్లాడడం ఫోన్ లిఫ్ట్ చేయకపోవడం స్పందన కరువైందని ఆయన తెలిపారు. పి ఆర్ ఓ సెక్షన్లో సైతం అధికారులు ఫోన్ చేసిన లిఫ్ట్ చేయకుండా ఉండటం ఆఫీసు సిబ్బందితో కుంటి సాకులు చెబుతున్నారని చెబుతూ లక్షల్లో జీవితాలు తీసుకుంటూ జల్సాలు చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. అధికారుల పిఆర్ఓ సెక్షన్లో వ్యవహరిస్తున్న అధికారుల విషయాన్ని కేంద్ర రైల్వే మంత్రి దృష్టికి తీసుకువెళతానని సమయపాలన ప్రజలపై దురుసుగా ప్రవర్తించడం, విధులపై నిర్లక్ష్యం వహిస్తున్న అధికారుల పై చర్యలు తీసుకోవాలని వారిని ఉద్యోగం నుండి తొలగించాలని ప్రజా ధనాన్ని దుర్వినియోగం కాకుండా కాపాడాలని రైల్వే మంత్రిని కోరుతానని ఆయన తెలిపారు.

దసరా పండుగ సందర్భంగా ఉప్పల్ లో పెద్ద ఎత్తున జరిగిన రవాణా దహన కార్యక్రమంలో పాల్గొన్న టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ దంపతులు.

హైదరాబాద్ అక్టోబర్ 21



ఈ కార్యక్రమంలో ఉప్పల్ నియోజక వర్గ పరమేశ్వర్ రెడ్డి, డీసీసీ అధ్యక్షులు వజ్రేశ్ యాదవ్, మాజీ కార్పోరేటర్ రజిత, కాంగ్రెస్ నాయకులు భూపతిరెడ్డి నర్సారెడ్డి తదితరులు..

ఈ సందర్భంగా పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ ప్రజలకు దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు.దసరా పండుగ ఒక అద్భుతమైన హితం తెలిపే పండుగ అని చెడు మీద మంచి సాధించే విజయానికి గుర్తుగా దసరా పండుగ ను ప్రజలు పెద్ద ఎత్తున చేసుకుంటారని ప్రజల జీవితాలలో మంచి జరగాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్న అని అన్నారు.ఈ సందర్భంగా రవాణ దహన కార్యక్రమాన్ని మహేష్ కుమార్ గౌడ్ చేపట్టారు. నియోజక వర్గ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

అమరుల త్యాగాలతోనే రాష్ట్రంలో శాంతిభద్రతలు

పోలీసు సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యం

కొత్త నేరాలను ఎదుర్కొనేందుకు నైపుణ్యాలు పెంచుకోవాలి

నిజాయతీగా సేవ చేయడమే అమరులకు నిజమైన నివాళి: డీజీపీ

హైదరాబాద్ అక్టోబర్ 21

ప్రజల భద్రత కోసం విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన పోలీసు అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయమని డిజిపి సి.వి. ఆనంద్ అన్నారు. పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా గోషామహల్ స్టేడియంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, తీవ్రవాదం, నక్సలిజం, మావోయిజం, ఇతర అసాంఘిక శక్తులను ఎదుర్కొనే క్రమంలో ప్రాణాలు కోల్పోయిన పోలీసులకు నివాళులర్పించి, వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

తెలంగాణ ఉద్యమాల గడ్డ అని, నక్సలైట్ల హింసను ఎదుర్కొనే క్రమంలో వందలాది మంది పోలీసులు ప్రాణత్యాగం చేశారని గుర్తుచేశారు. వారి ధైర్యసాహసాల ఫలితంగానే రాష్ట్రంలో శాంతిభద్రతలు మెరుగుపడి అభివృద్ధి సాధ్యమవుతోందన్నారు. కరైగుట్టల వంటి మారుమూల ప్రాంతాల్లో జాతీయ జెండాను ఎగురవేయడం పోలీసుల పట్టుదలకు నిదర్శనమన్నారు. 1997లో తాను నిజామాబాద్ ఎస్పీగా పనిచేసిన సమయంలో 126 మంది పోలీసులు అమరులైన ఘటనను గుర్తుచేస్తూ, మందుపాతరలు, కాల్పులు, పోలీసు సిబ్బందిపై దాడుల్లో పలువురు ప్రాణాలు కోల్పోయారని తెలిపారు. ఈ ఏడాది



దేశవ్యాప్తంగా విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన 154 మంది పోలీసుల్లో తెలంగాణకు చెందిన ఏఎస్ఐ దేవ్‌సింగ్, కానిస్టేబుళ్లు ఎంపల్లి ప్రమోద్‌కుమార్, శీలం కరుణాకర్ ప్రాణత్యాగం చేశారన్నారు.

పోలీసు కుటుంబాల సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యమిస్తోందని, అమరవీరుల కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా, ఇతర ప్రయోజనాలు సకాలంలో అందేలా చూడాలని అన్నారు. పండుగలు, సెలవు రోజుల్లోనూ ప్రజల భద్రత కోసం పోలీసులు విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. పోలీసు పిల్లలకు నాణ్యమైన విద్య అందించేందుకు ముఖ్యమంత్రి యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ (వైఐపీఎస్)ను ప్రారంభించారని, ప్రస్తుతం సుమారు 350 మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. మంచిరేవులలో శాశ్వత క్యాంపస్ ఏప్రిల్ నాటికి పూర్తయితే సుమారు 720 మంది విద్యార్థులకు విద్య అందించే అవకాశం ఉంటుందని, పోలీసు సంక్షేమ కార్యక్రమాలను మరింత వేగవంతం చేయాలని ముఖ్యమంత్రిని కోరుతున్నట్లు తెలిపారు.

మాదకద్రవ్యాలు, సైబర్ నేరాలు, ఆహార కల్తీ, రోడ్డు ప్రమాదాలు, వ్యవస్థీకృత నేరాలు కొత్త సవాళ్లుగా మారుతున్నాయని, వాటిని ఎదుర్కొనేందుకు సిబ్బంది నిరంతరం నైపుణ్యాలు పెంపొందించుకుని, ఇన్ సర్వీస్ శిక్షణకు ప్రాధాన్యమివ్వాలని సూచించారు. ఆధునిక నేరాల నియంత్రణతోపాటు ప్రాథమిక, విజిబుల్ పోలీసింగ్‌ను కొనసాగించాలని స్పష్టం చేశారు. సైబర్ నేరాల నియంత్రణకు తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో, మాదకద్రవ్యాల నిర్మూలనకు ఈగల్ ఫోర్స్, ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి టి-మార్స్, ఆహార కల్తీ నియంత్రణకు తెలంగాణ ఫుడ్ సేఫ్టీ విభాగం ద్వారా చర్యలు చేపడుతున్నట్లు వివరించారు.

తెలంగాణ జనాభాలో కేవలం 0.3 శాతం మందికే పోలీసు యూనిఫాం ధరించి ప్రజలకు సేవ చేసే అవకాశం లభిస్తుందని డీజీపీ పేర్కొన్నారు. ప్రజల సమస్యలకు చట్టప్రకారం, నిజాయతీతో పరిష్కారం చూపాలని, సేవాభావంతో విధులు నిర్వర్తించాలని సిబ్బందికి పిలుపునిచ్చారు. చట్టాన్ని సమర్థంగా అమలు చేస్తూ ప్రజలకు నిబద్ధతతో సేవలందించడమే పోలీసు అమరవీరులకు అర్పించే నిజమైన నివాళి అని స్పష్టం చేశారు.

మైసూరు దసరా ఉత్సవాల్లో ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి

హైదరాబాద్ అక్టోబర్ 21

కర్ణాటక రాష్ట్రంలో అత్యంత వైభవంగా నిర్వహించే మైసూరు దసరా ఉత్సవాల్లో ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి పాల్గొన్నారు.

మైసూరు దసరా ఉత్సవాల్లో అత్యంత ముఖ్యమైన ఘట్టం జంబూ సవారిలో అందంగా అలంకరించిన ఏనుగుపై బంగారు అంబారీలో కొలువుదీరిన చాముండేశ్వరి అమ్మవారి ఉత్సవమూర్తిని ముఖ్యమంత్రి దర్శించుకున్నారు.

కన్నడ సంస్కృతిని ప్రతిబింబించే జానపద కళాకారులు, సంగీత బృందాలు, నృత్య బృందాలు, వివిధ సాంస్కృతిక ప్రదర్శనలు ఈ ఊరేగింపులో పాల్గొన్నాయి.

కర్నాటక నాడ హబ్బ (రాష్ట్ర పండుగ) ఉత్సవాలు భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు, భక్తి, కళలు, చారిత్రక వారసత్వానికి ప్రతీకగా నిలుస్తాయి.

కర్నాటక ముఖ్యమంత్రి డీకే శివకుమార్ గారి ఆహ్వానం మేరకు ముఖ్యమంత్రి గారు ఈ ఉత్సవాల్లో పాల్గొన్నారు.

కేరళం ముఖ్యమంత్రి వీడీ సతీశన్ గారితో పాటు ఎంతోమంది దేశ, విదేశాలకు చెందిన ప్రముఖులతో కలిసి ఉత్సవాలను వీక్షించారు.

మైసూరు రాజభవనం ముందు నిర్వహించిన ఈ దసరా వేడుకల్లో పాల్గొనడానికి ముందు ముఖ్యమంత్రి మైసూరు ప్రజల ఆరాధ్య దైవమైన చాముండేశ్వరి ఆలయానికి వెళ్లి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

పోలీసు అమరవీరుల త్యాగాలు మరువలేనివి: లయన్ కళ్లెం కృష్ణారెడ్డి

ప్రజల ప్రాణ, ఆస్తుల పరిరక్షణ కోసం విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన పోలీసు అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయమని లయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 320 సి జిల్లా గవర్నర్ లయన్ కళ్లెం కృష్ణారెడ్డి అన్నారు.పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని లయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 320 సి ఆధ్వర్యంలో కుషాయిగూడ పోలీసుల గౌరవార్థం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన కృష్ణారెడ్డి మాట్లాడుతూ, 1959 అక్టోబర్ 21న లడఖ్‌లోని హాట్ స్ప్రింగ్స్ ప్రాంతంలో జరిగిన దాడిలో ప్రాణాలు కోల్పోయిన పోలీసు సిబ్బంది స్మారకార్థం ప్రతి సంవత్సరం పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ప్రజల భద్రత కోసం పోలీసులు నిరంతరం విధులు నిర్వహిస్తూ ఎన్నో త్యాగాలు చేస్తున్నారని, శాంతిభద్రతల పరిరక్షణలో వారి పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. పోలీసుల సేవలను సమాజం ఎల్లప్పుడూ గుర్తుంచుకోవాలని



పిలుపునిచ్చారు.పోలీసుల సేవలను గుర్తించి లయన్స్ క్లబ్ నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలను మల్కాజిగిరి పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్ఓ, ఇన్‌స్పెక్టర్ ఎస్. విజయ్ కుమార్ అభినందించారు. ప్రజాసేవలో లయన్స్ క్లబ్ చేస్తున్న కృషిని ప్రశంసిస్తూ, భవిష్యత్తులో చేపట్టే కార్యక్రమాలకు తమ వంతు సహకారం అందిస్తామని తెలిపారు.

అనంతరం మల్కాజిగిరి పోలీసు అధికారులు, సిబ్బందిని లయన్స్ క్లబ్ జిల్లా నాయకులు ఘనంగా సన్మానించారు.


ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ 320 సి ప్రథమ ఉప గవర్నర్ లయన్ డాక్టర్ సురేష్ కుమార్ మండా, ద్వితీయ ఉప గవర్నర్ లయన్ గుంటుక శేఖర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి లయన్ కళ్లెం మోహన్ రెడ్డి, జిల్లా కోశాధికారి లయన్ శ్రీనివాసరావు, చీఫ్ కోఆర్డినేటర్ గుడిగంటల రాములు, ప్రోగ్రాం కమిటీ జిల్లా చైర్‌పర్సన్ లయన్ శేఖర్ మోరే, జోన్ చైర్‌పర్సన్ లయన్ వడ్లోజు జ్యోతిర్మయాచారి, పీఎస్‌టీ ఫోరం కోఆర్డినేటర్ లయన్ నాంపల్లి రూపారెడ్డి, మాజీ కార్పొరేటర్ పావని రెడ్డి, లయన్ నాంపల్లి సుధాకర్ రెడ్డి, అంజిరెడ్డి, లక్ష్మీమూర్తి, నాగన్న, రాఘవరెడ్డి, దత్తు, పెద్ది నాగరాజు, కృష్ణవేణి, కలకొండ భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా కుషాయిగూడలో పోలీసు అధికారులను సన్మానిస్తున్న లయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 320 సి జిల్లా గవర్నర్ లయన్

బండి రమేష్ గారి సేవా సంస్థ ద్వారా విద్యార్థిని డి. వర్షిణికి కూకట్పల్లి బిటెక్ ఫస్టియర్ రూ.15,000 ఆర్థిక సహాయం అందించిన బండి రమేష్

కూకట్‌పల్లి అక్టోబర్ 21

కూకట్‌పల్లిలోని శ్రీ హేమ దుర్గా భవన్‌లో ఉన్న కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బండి రమేష్ గారి సేవా సంస్థ ద్వారా విద్యార్థిని డి. వర్షిణికి కళాశాల విద్య కోసం రూ.15,000 (పదిహేను వేల రూపాయలు) ఆర్థిక సహాయం అందజేశారు.



ఈ సందర్భంగా టిటీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ బండి రమేష్ మాట్లాడుతూ, ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఏ విద్యార్థి కూడా చదువుకు దూరం కాకూడదనే ఉద్దేశంతో బండి రమేష్ గారి సేవా సంస్థ ద్వారా తన వంతు సహాయ సహకారాలు అందిస్తున్నామని తెలిపారు.

విద్య అనేది ప్రతి ఒక్కరి జీవితంలో వెలుగులు నింపే గొప్ప ఆయుధమని, విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని పట్టుదలతో చదివి తమ తల్లిదండ్రులకు, సమాజానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు అండగా నిలవడం, విద్యార్థుల భవిష్యత్తుకు తోడ్పడటం తన బాధ్యతగా భావిస్తున్నానని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లక్ష్మయ్య, కూకట్‌పల్లి డివిజన్ అధ్యక్షులు కావేటి నాగార్జున, బాలాజీనగర్ డివిజన్ అధ్యక్షులు రాజేష్ గౌడ్, నరసింహ యాదవ్, ముస్తఫా, రమణ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల చదువుకు ఆర్థిక భరోసా కల్పిస్తూ, వారి ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేయడమే లక్ష్యంగా బండిరమేష్ గారి సేవా సంస్థ నిరంతరం ప్రజలకు అండగా నిలుస్తోంది.

రావణ దహనంలో పాల్గొన్న ఎమ్మెల్యే పద్మారావు గౌడ్



చెడుపై మంచి విజయం సాధించడమే విజయదశమి పండుగ విశిష్టతని సికింద్రాబాద్ ఎమ్మెల్యే, మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుళ్ల పద్మారావు గౌడ్ అన్నారు.తుకారాంగేట్‌లోని పహాడీ హనుమాన్ దేవాలయం వద్ద నిర్వహించిన దసరా వేడుకల్లో ఆయన పాల్గొని రావణ దహన కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్, బీఆర్ఎస్ యువనేత రామేశ్వర్ గౌడ్, మాజీ కార్పొరేటర్ లింగాని ప్రసన్న లక్ష్మీ శ్రీనివాస్, పహాడీ హనుమాన్ డెవలప్‌మెంట్ కమిటీ చైర్మన్ నక్క మధుసూదన్ రావు తదితరులు పాల్గొన్నారు.

క్రీడల ద్వారా శారీరక మానసిక దృఢత్వం పెరుగుతుంది

గ్రామ సర్పంచ్ అనూష మేఘన రాజ్



పూడూరు మండలం తిరుమలా పూర్ గ్రామంలో నిర్వహించిన ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీలను గ్రామ సర్పంచ్ అనూష మేఘన రాజ్,ఉప సర్పంచ్ కలిసి టాస్ వేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ...గ్రామాల్లో పండుగ వేళ క్రీడా పోటీలు నిర్వహించడం శుభ పరిణామం అని అన్నారు.ఈక్రీడల ద్వారా మానసిక శారీరక దృఢత్వంతో పాటు మంచి స్నేహభావం పెరుగుతుందని తెలిపారు.సామాజిక సేవ భావాలు అలవడతాయని అన్నారు.ఈ పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రధానం చేయడం జరుగుతుందని అన్నారు.

ఘనంగా ముగిసిన భద్రకాళీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు

•విజయదశమి రోజున 60 వేల మందికి పైగా భక్తుల దర్శనం
•భద్రేశ్వర స్వామితో అమ్మవారి కల్యాణం

వరంగల్ నగరంలోని చారిత్రక శ్రీ భద్రకాళీ దేవస్థానంలో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు విజయదశమితో ఘనంగా ముగిశాయి. విజయదశమి సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు, కలశోద్వాసన, అమ్మవారికి సామ్రాజ్య పట్టాభిషేకం నిర్వహించారు. అనంతరం చక్రతీర్థోత్సవం (చక్రస్నానం), ధ్వజావరోహణ కార్యక్రమాలను శాస్త్రోక్తంగా జరిపారు. విజయదశమి రోజున దాదాపు 60 వేల మంది భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. భక్తులు శమీ వృక్షానికి పూజలు నిర్వహించి, జమ్మి ఆకులను పరస్పరం పంచుకున్నారు.ప్రముఖుల ప్రత్యేక పూజలు

విజయదశమి సందర్భంగా అమ్మవారిని దర్శించుకున్న ప్రముఖుల్లో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, కుడా చైర్మన్ గుండు సుధారాణి, పోలీస్ కమిషనర్ శ్వేతా రెడ్డి ఐపీఎస్, శాసన మండలి డిప్యూటీ చైర్మన్ డాక్టర్ బండా ప్రకాష్, దేవాదాయ శాఖ స్థపతి వల్లినాయగం తదితరులు ఉన్నారు. ఈ రోజు ఉభయదాతలుగా రత్న హోటల్ అధినేతలు పింగిళి సంపత్ రెడ్డి, సునీత దంపతులు వ్యవహరించారు.వైభవంగా భద్రకాళీ భద్రేశ్వరుల కల్యాణం

బుధవారం మధ్యాహ్నం అమ్మవారికి



శతఘటాభిషేకం నిర్వహించారు. అనంతరం సాయంత్రం 7.30 గంటలకు ఆలయ ప్రాంగణంలోని కల్యాణ మండపంలో శ్రీ భద్రకాళీ భద్రేశ్వరుల కల్యాణ మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. కల్యాణం అనంతరం భక్తులకు భగవత్ప్రసాదంగా అన్నప్రసాదం పంపిణీ చేశారు.కల్యాణ మహోత్సవానికి ఉభయదాతలుగా మంచాల శ్రీకాంత్--కవిత దంపతులు, మంచాల నవీన్--స్వప్న దంపతులు, యాదా కిషన్--శోభ దంపతులు, రేగూరి ఆంజనేయులు--సరళ



దంపతులు వ్యవహరించారు.భక్తులకు సేవలందించిన భక్తసేవా సమితి

దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో పది రోజులపాటు శ్రీ అయితా గోపీనాథ్ ఆధ్వర్యంలో శ్రీ భద్రకాళీ భక్తసేవా సమితి నిర్వహించిన ప్రసాద వితరణ, అన్నదాన కార్యక్రమాలు భక్తుల ప్రశంసలు అందుకున్నాయి. ఉత్సవాల విజయవంతానికి సహకరించిన అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రముఖులు, పోలీసు సిబ్బంది, మీడియా ప్రతినిధులకు ఆలయ పాలకవర్గం కృతజ్ఞతలు తెలిపింది.ఆలయ చైర్మన్ డాక్టర్ బి. శివసుబ్రహ్మణ్యం, ధర్మకర్తలు కమటం వేణుగోపాల్, కల్లూరి పవన్ కుమార్, కటకం రాములు, కారెంగుల సురేష్ బాబు, గాదె శ్రవణ్ కుమార్ రెడ్డి, చిదర అంజనీదేవి, మాడిశెట్టి సతీష్, పేరాల శ్రీనివాసరావు, రమేష్ చంద్ భంగ్, చింతలపణి వాసవి రెడ్డి, మోతుకూరి మయూరి, ఎక్స్ అఫీషియో సభ్యుడు పార్నంది నర్సింహమూర్తి, కార్యనిర్వహణాధికారి రామల సునీత తదితరులు ఉత్సవాలకు సహకరించిన వారందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ వివరాలను ఆలయ కార్యనిర్వహణాధికారి రామల సునీత వెల్లడించారు.

వేయి స్తంభాల ఆలయంలో వైభవంగా త్రిశూల స్నానార్చన

•రాజరాజేశ్వరిగా దర్శనమిచ్చిన రుద్రేశ్వరి అమ్మవారు

విజయదశమి దసరా పర్వదినాన్ని పురస్కరించుకొని చారిత్రక రుద్రేశ్వర స్వామి వేయి స్తంభాల దేవాలయంలో మంగళవారం త్రిశూల స్నానార్చన మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ఆశ్వయుజ శుద్ధ దశమి సందర్భంగా ఆలయంలో ఉదయం నిత్యాహ్నిక కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం విజయదశమి కృత్యాలు, అపరాజిత పూజ, ఆయుధ పూజ, శమీ పూజ, చతుష్షష్టి ఉపచార పూజలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రుద్రేశ్వరి అమ్మవారిని రాజరాజేశ్వరి దేవిగా అలంకరించి నీరాజన మంత్రపుష్పాలు, మహదాశీర్వచనం, తీర్థప్రసాద వితరణ నిర్వహించారు. ఉత్సవ సమాప్తి కలశ ఉద్వాసన అనంతరం హంస వాహనంపై అమ్మవారిని మంగళ వాయిద్యాలు, మంగళహారతులు, దుర్గామాత ధ్వజాలతో ఊరేగింపుగా ప్రాచీన కాకతీయుల కోనేరు వద్దకు తీసుకెళ్లారు. మహిళలు, భక్తులు జయజయధ్వానాలు చేస్తూ ఉత్సవంలో పాల్గొన్నారు.



కోనేరు వద్ద వేదమంత్రాల నడుమ జలక్రీడోత్సవం, త్రిశూల స్నానార్చనను వైభవంగా నిర్వహించారు.గంగమ్మ జలాలను భక్తులపై చల్లుతూ అమ్మవారి చల్లని చూపు అందరిపై ఉండాలని అర్చకులు ఆకాంక్షించారు.ఈ పవిత్ర కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.దసరా పండుగకు విజయదశమి అనే పేరు ప్రసిద్ధి.పూర్వకాలంలో చక్రవర్తులు ఈ రోజును శుభప్రదమైన ఘడియగా భావించి జైత్రయాత్రలు ప్రారంభించడంతోపాటు ఆయుధ పూజలు నిర్వహించేవారు. కొత్త కార్యక్రమాలు, శుభకార్యాలు ప్రారంభించడానికి కూడా విజయదశమిని విశేషమైన రోజుగా



భావిస్తారు.ఆదిపరాశక్తి వివిధ రూపాలైన రాజరాజేశ్వరి, మహాకాళి, గాయత్రి, దుర్గాదేవి, సరస్వతీ దేవి రూపాల్లో అమ్మవారిని ఆరాధించడం ఈ పండుగ ప్రత్యేకత.సాయంత్రం వేలాది మంది భక్తులకు చిత్రాన్న ప్రసాదాన్ని పంపిణీ చేయడంతోపాటు జమ్మి వృక్ష పత్రాలను అందజేశారు.ఈ త్రిశూల స్నానార్చన కార్యక్రమంలో పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, దేవన విష్ణువర్ధన్ రెడ్డి, ఉత్సవ సమితి సభ్యులు పల్లం రమేష్, కోన శ్రీకర్, ఆలయ ప్రధాన అర్చకులు గంగు ఉపేంద్ర శర్మ, మణికంఠ శర్మ, దత్త కుమార్ శర్మ, ప్రణవ్ తదితరులు పాల్గొని వైదిక కార్యక్రమాలను నిర్వహించారు.

ఎల్‌నినో ముప్పు నేపథ్యంలో నీటి విద్యుత్ పొదుపుపై అవగాహన

నీటి వృథాను అరికట్టాలి విద్యుత్‌ను పొదుపుగా వినియోగించాలి: దేవత్‌పల్లి సర్పంచ్ ముదిగొండ ఏసు

ఎల్‌నినో ప్రభావంతో భవిష్యత్తులో నీటి కొరత ఏర్పడే అవకాశాలను దృష్టిలో ఉంచుకుని దేవత్ పల్లి గ్రామంలో నీటి విద్యుత్ పొదుపుపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించేందుకు గ్రామపంచాయతీ చర్యలు చేపట్టనుంది నీటి వృథాను అరికట్టడంతో పాటు అందుబాటులో ఉన్న నీటిని అవసరాలకు అనుగుణంగా వినియోగించుకోవాలని గ్రామ ప్రజలకు సూచించనుంది. భవిష్యత్తులో నీటి ఎద్దడి సమస్యలు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉందని గ్రామపంచాయతీ పేర్కొంది.ముఖ్యంగా ఓవర్‌హెడ్ ట్యాంకుల నుంచి నీరు వృథాగా బయటకు పోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ప్రతి ఇంట్లో నీటిని పొదుపుగా వినియోగించాలని ప్రజలకు అవగాహన కల్పించనున్నారు. అదేవిధంగా విద్యుత్ వృథాను అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని అవసరం లేని సమయంలో విద్యుత్ పరికరాలను ఆపివేయాలని సూచించనున్నారు. గ్రామంలోని వీధి దీపాలను



అవసరమైన సమయాల్లోనే వినియోగించేలా చర్యలు తీసుకోవడంతో పాటు వ్యవసాయ బోరు మోటార్ల వద్ద విద్యుత్ ను అవసరానికి తగిన విధంగా వినియోగించుకునేలా రైతులకు అవగాహన కల్పించనున్నారు.

ఈ సందర్భంగా దేవత్ పల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ ముదిగొండ ఏసు మాట్లాడుతూ ఎల్‌నినో ప్రభావంతో భవిష్యత్తులో వాతావరణ పరిస్థితుల్లో మార్పులు చోటుచేసుకుని నీటి కొరత ఏర్పడే అవకాశాలను దృష్టిలో ఉంచుకుని ప్రజలు ఇప్పటి నుంచే అప్రమత్తంగా ఉండాలని సూచించారు. నీటిని వృథా చేయకుండా పొదుపుగా వినియోగించడం విద్యుత్ అవసరాలను నియంత్రించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు.గ్రామ ప్రజలు రైతులు ప్రతి కుటుంబం నీటి విద్యుత్ పొదుపు కార్యక్రమాల్లో భాగస్వాములై గ్రామ అభివృద్ధికి సహకరించాలని కోరారు.నీరు విద్యుత్ భవిష్యత్తు తరాలకు ఎంతో అవసరమైన విలువైన వనరులని వాటిని బాధ్యతాయుతంగా వినియోగించినప్పుడే రాబోయే రోజుల్లో ఎదురయ్యే సమస్యలను సమర్థవంతంగా ఎదుర్కోగలమని సర్పంచ్ ముదిగొండ ఏసు తెలిపారు. నీటిని కాపాడుకుందాం విద్యుత్‌ను పొదుపు చేద్దాం భవిష్యత్తు తరాలకు విలువైన వనరులను అందిద్దాంఅనే లక్ష్యంతో గ్రామ ప్రజలందరూ కలిసికట్టుగా ముందుకు సాగాలని ఆయన

దసరా శుభాకాంక్షలు తెలిపిన సామ మహేందర్

•సబితా ఇంద్రారెడ్డి కుటుంబ సభ్యులతో ఆత్మీయ భేటీ

దసరా పండుగ సందర్భంగా మహేశ్వరం నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ సెక్రటరీ సామ మహేందర్ రెడ్డి మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే పట్లోళ్ల సబితా ఇంద్రారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆమెకు పుష్పగుచ్ఛం అందజేసి విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. రాజేంద్రనగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జ్ పట్లోళ్ల కార్తీక్ రెడ్డి, యువ నాయకులు పట్లోళ్ల కౌశిక్ రెడ్డి, పట్లోళ్ల కళ్యాణ్ రెడ్డిలను కూడా కలిసి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజలతో పాటు మహేశ్వరం





నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ప్రతి ఇంటా ఆనందం వెల్లివిరియాలని, ప్రజలందరికీ విజయదశమి శుభాలు కలగాలని కోరుకున్నారు.దసరా పండుగ సందర్భంగా వాహన పూజ అనంతరం పట్లోళ్ల కార్తీక్ రెడ్డి, పట్లోళ్ల కౌశిక్ రెడ్డి, పట్లోళ్ల కళ్యాణ్ రెడ్డిలు ఒకేచోట కలుసుకోవడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచిందని సామ మహేందర్ రెడ్డి తెలిపారు. ముగ్గురు అన్నదమ్ముల మధ్య ఉన్న ఆప్యాయత, సోదరభావం ఆత్మీయ వాతావరణాన్ని మరింత పెంచాయని పేర్కొన్నారు.

ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సందర్శించిన ఎమ్మెల్యే జారే

లయన్స్ క్లబ్ వారి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం మరియు అవసరమైన వారికి టెస్ట్ నిర్వహించి ఆపరేషన్ అందించే విధంగా లైన్స్ క్లబ్ అశ్వారావుపేట వారు ఏర్పాటు చేసినారు ఈ కార్యక్రమంలో మండలం నుంచి సుమారు 200 మంది వచ్చి కంటి చెకప్ చేయించుకొని మందులు తీసుకొని వెళ్ళినారు.ఇందులో 30 మంది వరకు కంటి ఆపరేషన్ కు సెలెక్ట్ అయినారు.వారిని అశ్వారావుపేట లైన్స్ క్లబ్ వారు వైరా కంటి ఆసుపత్రికి ఈనెల 24వ తారీఖున పంపించి ఆపరేషన్ నిర్వహిస్తున్నారు.ఈ కార్యక్రమం స్థానిక టీవీఎస్ షోరూం మరియు ఆదిత్య చిన్న పిల్లల ఆసుపత్రి సహకారంతో కాంటాక్ట్ చేసినారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అశ్వారావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ పాల్గొని లైన్స్ క్లబ్ కార్యక్రమాలను మరియు భవిష్యత్తులో కావలసినటువంటి వసతులు మరియు భావనానికి కావాల్సిన కేటాయిస్తానని హామీ ఇచ్చినారు. సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. ఈ. కార్యక్రమంలో ఎక్స్ ఎమ్మెల్యే మెచ్చ నాగేశ్వరరావు,లయన్స్ క్లబ్ అధ్యక్షులు లక్కినేని



నరేంద్రబాబు, సెక్రటరీ బలమూరి సూర్యారావు, ట్రెజరర్ జూపల్లి బ్రహ్మారావు, యూఎస్ ప్రకాష్ రావు, మరియు సీనియర్ లయన్స్ కోటగిరి మోహన్ రావు, కొఠారి చలపతిరావు, కంచర్ల రామారావు,చీమకుర్తి వెంకటేశ్వరరావు, చీమకుర్తి చక్రం, సుబ్బారావు, చంటిబాబు, పెన్నాడ శ్రీనివాసరావు, కంచర్ల భాస్కరరావు, సమయమంతుల మహేశ్వర రావు,మరియు లయన్ కంటి వైద్యులు వైరా కాప మురళీకృష్ణ. డాక్టర్ రవి చంద్ర, మరియు వారి సిబ్బంది వైద్య బృందం వచ్చి ఈ కార్యక్రమాన్ని నిర్వహించినారు.

మౌలాలిలో ఘనంగా జమ్మిచెట్టు పూజ, రావణ దహనం





మల్కాజిగిరి–మౌలాలి: విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకుని మౌలాలిలోని భారత మాతా భజన్ మందిర్ ఆధ్వర్యంలో జమ్మిచెట్టు పూజ, రావణ దహనం కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. జమ్మిచెట్టుకు సంప్రదాయబద్ధంగా ప్రత్యేక పూజలు నిర్వహించి, ప్రజలందరికీ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు కలగాలని ఆకాంక్షించారు. అనంతరం చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా రావణ దహనం నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పోతుల ఉమామహేశ్వరి, పోతుల వినోద్ యాదవ్, వెంకటేశ్వరరావు, సుంకు శ్రీనివాస్, డిస్ట్రిక్ట్ సెక్రటరీ మంద భాస్కర్ చందు తదితరులు హాజరయ్యారు. యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మల్కాజిగిరి అజయ్, మౌలాలి మైనారిటీ ప్రెసిడెంట్ షకిల్ నాయుడు, అనిత, పద్మావతి, కాసింబి తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ విజయదశమి చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక అని, జమ్మిచెట్టు పూజ మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. ప్రజలందరూ పరస్పర ప్రేమాభిమానాలు, సోదరభావంతో మెలగాలని ఆకాంక్షిస్తూ దసరా శుభాకాంక్షలు తెలిపారు.

భారత మాతా భజన్ మందిర్ అధ్యక్షుడు బెజ్జంకి గురు, ఉపాధ్యక్షుడు మధు శివ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. కమిటీ సభ్యులు ప్రేమ్ సాయి, సతీష్, శ్రీకాంత్, వెంకటేష్, వేణు, శివ, ధనరాజ్, కుమార్, ప్రేమ్, సూరి, క్రాంతి, దాసి, నవీన్, లడ్డు, చరణ్, గౌరీ, దశరథ్, సత్యయ్య, సతీష్ బాబు, శేఖర్ తదితరులు ఏర్పాట్లలో పాల్గొన్నారు.

ఈ వేడుకల్లో కమిటీ సభ్యులతో పాటు స్థానిక ప్రజలు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, హిందూ--ముస్లిం సోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొని మతసామరస్యం, సోదరభావం, ఐక్యతను చాటారు.

ఉప్పలమ్మ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నవరాత్రి ఉత్సవాలు





ఉత్సవాల్లో పాల్గొన్న మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా ఇన్‌చార్జ్ చామకూర మహేందర్ రెడ్డి

జవహర్ నగర్: ఉప్పలమ్మ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన నవరాత్రి ఉత్సవాల్లో మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా ఇన్‌చార్జ్ చామకూర మహేందర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేకల కావ్య, సంగీత రాజశేఖర్, కొండల్ ముదిరాజ్, రెడ్డి శెట్టి మహేష్, బండి నవీన్ గౌడ్‌తో పాటు అసోసియేషన్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు హరీష్ రెడ్డి, డి. మధు, హరిబాబు గౌడ్, టీ. యాదగిరి గౌడ్, పుట్ట కన్నా రెడ్డి, బి. సురేష్, గణేష్, ఏ. అనిల్, సతీష్ గౌడ్, పి. అనిల్, జమాల్పూర్ శివ, టీ. అనిల్, ఆర్. శ్రీనివాస్ గౌడ్, ఆర్. ప్రవీణ్ గౌడ్, జి. ప్రవీణ్ గౌడ్, కె. పవన్ గౌడ్, అజయ్ రెడ్డి, డి. అభిషేక్, ఆర్. నవీన్ గౌడ్, డి. మురళి తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే జారె ఆదినారాయణ అధ్యక్షతన అశ్వారావుపేటలో కాంగ్రెస్ ముఖ్య నాయకుల సమావేశం

•త్వరలో జరగనున్న ఖమ్మం వరంగల్ నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి రాంరెడ్డి సర్వోత్తమరెడ్డి విజయమే లక్ష్యంగా పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పిలుపునిచ్చారు.

అశ్వారావుపేట నియోజకవర్గ కేంద్రంలో శ్రీశ్రీ కళ్యాణ మండపంలో ఎమ్మెల్యే జారె ఆదినారాయణ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఎన్నికల ప్రచార ప్రణాళిక పట్టభద్రులను కలవడం పార్టీ శ్రేణుల సమన్వయం తదితర అంశాలపై చర్చించారు.ఈ సమావేశానికి ఖమ్మం లోక్‌సభ సభ్యులు రామసహాయం రఘురామిరెడ్డి ఎమ్మెల్సీ అభ్యర్థి రాంరెడ్డి సర్వోత్తమరెడ్డి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు తోట దేవిప్రసన్న ఎమ్మెల్సీ శంకర్ నాయక్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ముఖ్య నాయకులు మాట్లాడుతూ రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి విజయానికి ప్రతి నాయకుడు కార్యకర్త



అంకితభావంతో పనిచేయాలని సూచించారు. పట్టభద్రులను కలిసి కాంగ్రెస్ పార్టీ విధానాలను అభ్యర్థి గెలుపు ఆవశ్యకతను వివరించాలని తెలిపారు గ్రామస్థాయి నుంచి మండల స్థాయి వరకు పార్టీ శ్రేణులన్నీ ఒకే లక్ష్యంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారుపార్టీలో ఎలాంటి వర్గ విభేదాలకు తావివ్వకుండా అందరూ కలిసికట్టుగా పనిచేయాలని వ్యక్తిగత అభిప్రాయాలను పక్కనపెట్టి పార్టీ అభ్యర్థి గెలుపునకు ప్రాధాన్యత ఇవ్వాలని నాయకులు సూచించారు ఎన్నికల్లో అనుసరించాల్సిన విధివిధానాలు ప్రచారంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు కార్యకర్తల మధ్య సమన్వయం వంటి అంశాలపై దిశానిర్దేశం చేశారు ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి విజయానికి ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా కృషి చేసి పార్టీ విజయానికి తోడ్పడాలనిపిలుపునిచ్చారు.ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర,జిల్లా నాయకులు, సర్పంచులు ఉప సర్పంచ్లు కౌన్సిలర్లు ప్రజాప్రతినిధులు, వివిధ మండలాల పార్టీ బాధ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పోలీసుల త్యాగాలు, సేవలు చిరస్మరణీయం,

•శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసుల పాత్ర కీలకం

•జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్





సమాజంలో శాంతి, సామరస్యం నెలకొల్పడంతో పాటు ప్రజల ప్రాణాలకు, ఆస్తులకు రక్షణ కల్పించడంలో పోలీసుల పాత్ర అత్యంత కీలకమని, పోలీసుల త్యాగాలు, సేవలు చిరస్మరణీయమని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం పెద్దపల్లి జిల్లా రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవ వేడుకలకు కమీషనర్ ఆఫ్ పోలీస్ అంబర్ కిషోర్ ఝా, పోలీస్ ఉన్నతాధికారులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ ప్రజల భద్రత కోసం పోలీసులు 24 గంటల పాటు విధులు నిర్వహిస్తూ, అవసరమైన సందర్భాలలో తమ ప్రాణాలను సైతం త్యాగం చేస్తున్నారని, పోలీసుల త్యాగాలు, సేవలు చిరస్మరణీయమని తెలిపారు. విధి నిర్వహణలో ప్రాణాలు అర్పించిన పోలీసు అమరవీరుల త్యాగాలను స్మరించుకోవడం అందరి బాధ్యత అని తెలిపారు. దేశ సరిహద్దుల పరిరక్షణలో సైన్యం, నావికాదళం, వైమానిక దళం కీలక పాత్ర పోషిస్తుండగా, దేశ అంతర్గత భద్రత, శాంతిభద్రతల పరిరక్షణ బాధ్యతను పోలీసులు సమర్థవంతంగా నిర్వహిస్తున్నారని తెలిపారు. సమాజంలో అసాంఘిక కార్యకలాపాలను అరికట్టడం, ప్రజలకు రక్షణ కల్పించడం, శాంతి భద్రతలను కాపాడటం పోలీసుల ప్రధాన బాధ్యతలని తెలిపారు. రాష్ట్రంలో, దేశంలో శాంతి సామరస్యాలు నెలకొన్నప్పుడే అభివృద్ధి సాధ్యమవుతుందని, పోలీసు శాఖ నిరంతర కృషి, అంకితభావం వల్ల ప్రజలు ప్రశాంత వాతావరణంలో జీవించగలుగుతున్నారని తెలిపారు. పోలీసు విధులు సవాళ్లతో కూడుకున్నవని, ప్రజల రక్షణ కోసం పోలీసులు చేస్తున్న సేవలు అభినందనీయమని తెలిపారు. ప్రజలు తమ బాధ్యతను గుర్తించి చట్టాలను, నిబంధనలను పాటించాలని, ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా అనుసరించాలని సూచించారు. సామాజిక బాధ్యత, పౌర స్పృహతో నిబంధనలు పాటించడం ద్వారా సమాజంలో సమస్యలను తగ్గించి, మెరుగైన సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని తెలిపారు. పోలీసు శాఖకు ప్రజలు సహకరించడం ద్వారా శాంతిభద్రతల పరిరక్షణ మరింత సమర్థవంతంగా జరుగుతుందని, తద్వారా అభివృద్ధికి దోహదపడుతుందని తెలిపారు.రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ అంబర్ కిషోర్ ఝా,(ఐపీఎస్), మాట్లాడుతూ 1959 అక్టోబర్ 21న భారత సరిహద్దు గస్తీ విధులలో ఉన్న సిఆర్పిఎఫ్ బృందంపై శత్రు బలగాలు ఆకస్మిక దాడి చేయగా, మన జవాన్లు వీరోచితంగా పోరాడి వీరమరణం పొందారని, ఆ చారిత్రక ఘటన స్ఫూర్తితోనే దేశ వ్యాప్తంగా ప్రతి సంవత్సరం ఈ రోజున పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని అమరవీరుల స్మారకంగా నిర్వహించుకోవడం జరుగుతుందని తెలిపారు. ఉన్నత ఆశయం కోసం తమ ప్రాణాలను ఫణంగా పెట్టి అంకితభావంతో పని చేస్తారని, ప్రజల శాంతిభద్రతల పరిరక్షణ కోసం ప్రాణత్యాగం చేసిన ప్రతీ పోలీస్, సైనిక జవాను త్యాగం వెలకట్టలేనిదని తెలిపారు. రాష్ట్రంలో శాంతిభద్రతల పరిరక్షణ, అంతర్గత భద్రతా సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కోవడం, ప్రజల ప్రాణ, ఆస్తులకు రక్షణ కల్పించడమే పోలీస్ శాఖ ప్రధాన బాధ్యత అని తెలిపారు. విధులలో ఉండే సిబ్బంది అంతా పూర్తి మనస్ఫూర్తిగా, అంకితభావంతో పని చేస్తూ పోలీస్ వ్యవస్థ గౌరవాన్ని మరింత పెంపొందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఎంపీటీసీ స్థానానికి తొలి నామినేషన్ దాఖలు



కారంపూడి మండలంలో స్థానిక సంస్థల ఎన్నికల సందడి బుధవారం మొదలైంది. మండల పరిషత్ కార్యాలయంలో (ఎంపీటీసీ) స్థానానికి బుధవారం సాయంత్రం తొలి నామినేషన్ దాఖలైంది. కారంపూడి మండలంలోని చిన్న కోదమగుండ్ల గ్రామంలో యాదవ్ సామాజిక వర్గానికి చెందిన గురుమెల్ల సౌజన్య(27), భర్త సాంబశివరావు చిన్నగార్లపాడు ఎంపీటీసీ గా తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు రిటర్నింగ్ అధికారి కే. వి.ఎన్ ఉపేంద్ర కుమార్ కి మొదటి నామినేషన్ పత్రాలను సమర్పించారు. కారంపూడి మండలం లో మొదటిరోజు ప్రశాంతంగా ఎంపీటీసీ నామినేషన్ లు దాఖలయ్యాయి. ఈ సందర్భంగా సీఐ భాస్కరరావు, ఎస్ఐ వాసు పర్యవేక్షణలో భారీగా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేసి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టారు.

ప్రశాంత ఎన్నికలకు సహకరించండి - ద్వారకా తిరుమల ఎస్ఐ సుధీర్



ఏలూరు జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్ ఆదేశాల మేరకు స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ద్వారకా తిరుమల పోలీసులు అవగాహన కార్యక్రమాలు చేపట్టారు.ఈ సందర్భంగా ద్వారకా తిరుమల ఎస్ఐ టి. సుధీర్ మాట్లాడుతూ.. ప్రశాంతమైన ఎన్నికలు ప్రజాస్వామ్యానికి పునాది అని అన్నారు. ఓటర్లు ప్రలోభాలకు లొంగవద్దని, బెదిరింపులకు భయపడవద్దని సూచించారు.ఎన్నికల సమయంలో గొడవలకు దిగితే క్రిమినల్ కేసులు నమోదవుతాయని, నేరం రుజువైతే జరిమానా లేదా జైలు శిక్ష తప్పదని హెచ్చరించారు. ఎన్నికలు వస్తాయి పోతాయి కానీ ఒక్క క్షణం ఆవేశంలో చేసిన తప్పు ఏళ్ల తరబడి వెంటాడుతుందని, ప్రతి ఎన్నికల సమయంలో బైండోవర్ కు హాజరు కావాల్సి వస్తుందని తెలిపారు.గొడవ పడేవాడు గొప్పవాడు కాదని, గొడవను ఆపేవాడే నిజమైన గొప్పవాడని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ ఎన్నికల నిబంధనలు పాటిస్తూ శాంతిభద్రతల పరిరక్షణకు సహకరించాలని కోరారు.

సీఎం, మంత్రి చిత్రపటాలతో రావణాసురుని ఫ్లెక్సీ దహనం

- దహనం చేసిన ఆరుగురుపై కేసు నమోదు

-రెచ్చగొట్టే చర్యలు అశాంతి సంఘటనలకు పాల్పడితే కఠిన చర్యలు

--ఏసీపి సదానందం



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్ ల చిత్రపటాలతో కూడిన రావణాసురుని ఫ్లెక్సీ నీ తగలబెట్టిన ఆరుగురు వ్యక్తులపై కేసు నమోదైన సంఘటన ఇది. మండలంలో సంచలనం సృష్టించిన ఈ సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. సిద్దిపేట జిల్లా కోహెడ మండలం ధర్మసాగర్ పల్లి గ్రామంలో మంగళవారం దసరా వేడుకల సందర్భంగా హనుమాన్ గుడి వద్ద ఈ సంఘటన చోటు చేసుకున్నట్లు ఏసిపి సదానందం వివరించారు. గ్రామంలో అశాంతిని సృష్టిస్తూ వర్గవైశమ్యాలను రెచ్చగొట్టేలా ప్రజల మనోభావాలు దెబ్బతినేలా రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, రాష్ట్ర బీసీ సంక్షేమ రవాణా శాఖ మంత్రి, స్థానిక శాసనసభ్యులు పొన్నం ప్రభాకర్ ఫోటోలతో కూడిన ఫ్లెక్సీని రావణాసురుని రూపంలో కోహెడలోని మణికంఠ ఫ్లెక్సీ ప్రింటర్స్ లో ఎండి ఆరిఫ్ అనే వ్యక్తి సహాయంతో తయారు చేయించి, గ్రామానికి చెందిన పోతరవేని రాకేష్, లోనే హరీష్, మోతుకూరు శ్రీకాంత్, గోండా అజయ్ కుమార్, బండ అభిషేక్, అనే వ్యక్తులు సదర్ ఫ్లెక్సీని నిప్పు పెట్టి దహనం చేశారని తెలిపారు. అంతేకాకుండా ఈ దృశ్యాలను వీడియో తీసి సామాజిక మధ్యమాలలో పోస్ట్ చేసి ప్రజల మధ్య పగలు, విద్వేషాలు పెంచే విధంగా గొడవలు సృష్టించేలా ప్రసారం చేశారని ఏసీపీ సదానందం వివరించారు. గ్రామ సర్పంచ్ కరివేద చంద్రారెడ్డి ఫిర్యాదు మేరకు నిందితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వివరించారు. గ్రామాల్లో అశాంతిని సృష్టించేలా వర్గ వైశమ్యాలు రెచ్చగొట్టేలా ప్రవర్తించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఏసిపి సదానందం హెచ్చరించారు. ఎసిపి సదానందం వెంట సీఐ శ్రీధర్, ఎస్సై అభిలాష్ ఉన్నారు.

ఎంపీడీవో కార్యాలయంలో 8 నామినేషన్ల స్వీకరణ



మొగల్తూరు మండల పరిషత్ కార్యాలయం నందు ఎంపీటీసీ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియలో బుధవారం 8 నామినేషన్లు దాఖలైనట్లు మొగల్తూరు మండల ఎన్నికల రిటర్నింగ్ అధికారి జి స్వాతి అన్నారు. బుధవారం ఎంపీడీవో కార్యాలయంలో ఆమె విలేకరులతో మాట్లాడారు. 9 నామినేషన్ల లో నాలుగు జనసేన నాలుగు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ లకు చెందిన అభ్యర్థులు తమ నామినేషన్లను వేయటం జరిగిందని తెలిపారు. ఈ సమావేశంలో మొగల్తూరు మండల ఎన్నికల అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు సిహెచ్ త్రిశూలపాణి, అబ్దుల్ ఫరూక్ మరియు ఎంపీడీవో కార్యాలయ సూపరింటెండ్ ఎన్ఎస్ ఎన్ శ్రీనివాస్, డిప్యూటీ ఎంపీడీవోలు మేడిది నవీన్ కిరణ్, నూకల వెంకట సూర్యనారాయణ, మరియు గ్రామ పంచాయతీ అభివృద్ధి అధికారులు, మహిళా పోలీసులు, సచివాలయ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు. ఎన్నికల నామినేషన్ల ప్రక్రియను నరసాపురం డి.ఎస్.పి మేక సుధాకర్ రావు పరిశీలించారు., నరసాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ కె నాగరాజు, మొగల్తూరు సబ్ ఇన్స్పెక్టర్ జి. వాసు, ఏ.ఎస్.ఐ. కేత నాగేశ్వరరావు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

అమర పోలీసుల సేవలకు లయన్స్ క్లబ్ ఘన నివాళి..

•కుషాయిగూడ పోలీసులను సన్మానించిన డిస్ట్రిక్ట్ 320 సి ప్రతినిధులు

•మల్కాజిగిరి, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా



దేశ రక్షణలో, ప్రజల భద్రతలో పోలీసుల పాత్ర అత్యంత కీలకమని, విధి నిర్వహణలో ప్రాణాలను సైతం త్యాగం చేసిన అమర పోలీసుల సేవలు తరతరాలకు స్ఫూర్తిగా నిలుస్తాయని లయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 320 సి జిల్లా గవర్నర్ లయన్ కళ్లెం కృష్ణారెడ్డి అన్నారు. పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని లయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 320 సి ఆధ్వర్యంలో కుషాయిగూడ పోలీసుల గౌరవార్థం ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసు అధికారులను, సిబ్బందిని సన్మానించి వారి సేవలను కొనియాడారు.కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా గవర్నర్ కళ్లెం కృష్ణారెడ్డి మాట్లాడుతూ, 1959 అక్టోబర్ 21న లడఖ్‌లోని హాట్ స్ప్రింగ్స్ ప్రాంతంలో విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన భారత పోలీసు సిబ్బంది త్యాగాలకు గుర్తుగా ప్రతి సంవత్సరం పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రజల ప్రాణాలు, ఆస్తులను కాపాడేందుకు పోలీసులు నిరంతరం అప్రమత్తంగా ఉంటూ విధులు నిర్వర్తిస్తున్నారని పేర్కొన్నారు. పోలీసుల సేవలను గుర్తించి వారిని గౌరవించడం సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. పోలీసుల సంక్షేమం, ప్రజా సేవల పట్ల లయన్స్ క్లబ్ ఎల్లప్పుడూ తన వంతు కృషి చేస్తుందని తెలిపారు.
మల్కాజిగిరి పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌ఓ, ఇన్‌స్పెక్టర్ ఎస్. విజయ్ కుమార్ మాట్లాడుతూ, పోలీసుల సేవలను గుర్తించి సన్మానించిన లయన్స్ క్లబ్ ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. సమాజ సేవలో లయన్స్ క్లబ్ చేస్తున్న కార్యక్రమాలను అభినందించారు.ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ 320 సి ప్రథమ ఉప గవర్నర్ లయన్ డాక్టర్ సురేష్ కుమార్ మండా, ద్వితీయ ఉప గవర్నర్ లయన్ గుంటుక శేఖర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి లయన్ కళ్లెం మోహన్ రెడ్డి, జిల్లా కోశాధికారి లయన్ శ్రీనివాసరావు, చీఫ్ కోఆర్డినేటర్ గుడిగంటల రాములు, ప్రోగ్రాం కమిటీ జిల్లా చైర్‌పర్సన్ లయన్ శేఖర్ మోరే, జోన్ చైర్‌పర్సన్ లయన్ వడ్లోజు జ్యోతిర్మయాచారి, పిఏస్టి ఫోరం కోఆర్డినేటర్ లయన్ నాంపల్లి రూపారెడ్డి, మాజీ కార్పొరేటర్ పావని రెడ్డి, లయన్ నాంపల్లి సుధాకర్ రెడ్డి, అంజిరెడ్డి, లక్ష్మీమూర్తి, నాగన్న, రాఘవరెడ్డి, దత్తు, పెద్ది నాగరాజు, కృష్ణవేణి, కలకొండ భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

శరణు ఘోషతో భక్తుల పాదయాత్ర

•సరిపల్లి రోడ్డులో మాలాధారణ భక్తులు మరియు బోణాల భక్తుల భారీ ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం.



ఏలూరు జిల్లా, కొయ్యలగూడెం మండలం, అయ్యప్ప, భవాని మాల ధారణ స్వాములు, భవానీలు, బోణాలను ధరించిన భక్తుల భారీ ఆధ్యాత్మిక ర్యాలీ ఆధ్యాత్మిక సాగరాన్ని తలపించింది. సరిపల్లి రోడ్డు మొదలుకొని బయ్యనగూడెం జాతీయ ప్రధాన రహదారి మీదుగా నాలుగువేల మందికి పైగా భక్తులు నిర్వహించిన ర్యాలీ ప్రజలను విశేషంగా ఆకట్టుకుంది. రింగ్ రోడ్డు గ్రామాలుగా పిలవబడే ఊళ్ళలో పది రోజులు పాటు కనకదుర్గమ్మ ఆలయాలతో పాటుగా దసరా శిబిరాలు గ్రామ దేవతల ఆలయాల వద్ద నిర్వహించిన ప్రత్యేక పూజలు, వ్రతాలను ఆచరించిన భక్తులు స్వాములు, భవానీలు 11వ రోజున చేపట్టిన ఆధ్యాత్మిక ర్యాలీలో అమ్మవారి శరణు ఘోష, అయ్యప్ప స్వాముల శరణు చేస్తూ వేలాదిమందిగా పాల్గొన్నారు.

ఘనంగా కనకదుర్గ అమ్మవారి ఊరేగింపు

జన సముద్రం న్యూస్ పల్నాడు జిల్లా ప్రతినిధి అక్టోబర్ 21

దసరా నవరాత్రుల సందర్భంగా స్థానిక డౌన్ మార్కెట్ లో ఏర్పాటుచేసిన కనకదుర్గ అమ్మవారి విగ్రహ ఊరేగింపు బుధవారం ఘనంగా నిర్వహించారు.జై దుర్గా భవాని ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అమ్మవారి చీరలు,నగదు మాలను వేలంపాట నిర్వహించగా రూ.3 లక్షల 17 వేలకు భక్తులు దక్కించుకున్నారు.అనంతరం అమ్మవారి ని గ్రామ పురవీధుల్లో ఘనంగా ఊరేగింపు జరిపారు.

అన్నదానంతో ఆధ్యాత్మిక సేవ..

భవాని నగర్ ఎల్లమ్మ ఆలయంలో ప్రత్యేక కార్యక్రమం

•అమ్మవారిని దర్శించుకున్న మాజీ కార్పొరేటర్ శ్రావణ్ కుమార్



మల్కాజిగిరి నియోజకవర్గం మీర్జాలగూడ డివిజన్ పరిధిలోని భవాని నగర్‌లో కొలువైన శ్రీశ్రీశ్రీ ఉప్పలమ్మ రేణుక ఎల్లమ్మ దేవాలయంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. భక్తి శ్రద్ధలతో జరిగిన ఈ కార్యక్రమంలో భక్తులకు అన్నప్రసాదం అందజేశారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ కార్పొరేటర్ శ్రావణ్ కుమార్ హాజరయ్యారు. ఆలయంలో అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్నప్రసాదం పంపిణీ చేశారు.
దేవాలయాల్లో నిర్వహించే పూజలు, అన్నదాన కార్యక్రమాలు ప్రజల్లో ఆధ్యాత్మిక భావనను పెంపొందించడంతో పాటు సేవా స్ఫూర్తిని చాటుతాయి. అన్నదానం ద్వారా భక్తులకు ఆహారం అందించడం గొప్ప సేవా కార్యక్రమమని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా భక్తులు అమ్మవారిని దర్శించుకుని అన్నప్రసాదాన్ని స్వీకరించారు.ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ మధు భవాని, ప్రెసిడెంట్ కె. సత్యనారాయణ, దిలీప్ కుమార్, ఉదారి సత్యనారాయణ యాదవ్, ఎస్. రవి, కె. లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



పెళ్లి కుమారుడుగా ముస్తాబైన ద్వారకాతిరుమలేశుడు

•శ్రీ మహావిష్ణు అలంకారంలో దర్శనమిచ్చిన శ్రీవారు

ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకా తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి సన్నిధిలో ఆశ్వయుజ మాస తిరు కళ్యాణ మహోత్సవాలు బుధవారం అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి.క్షేత్ర సంప్రదాయం ప్రకారం ఉదయం నుంచే ఆలయంలో విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించారు. బ్రహ్మోత్సవాల తొలిరోజు సందర్భంగా శ్రీ స్వామివారిని శ్రీమహావిష్ణువు అలంకారంలో అత్యంత సుందరంగా తీర్చిదిద్దారు. శంఖు, చక్ర, గదాధారియై సాక్షాత్తు వైకుంఠనాథుడే దిగివచ్చాడా అన్నట్లుగా ఉన్న స్వామివారి రూపం భక్తులను మంత్రముగ్ధులను చేసింది.అనంతరం శుభ ముహూర్తాన శ్రీ వేంకటేశ్వర స్వామివారిని పెళ్లి కుమారుడిగా, శ్రీదేవి, భూదేవి అమ్మవార్లను పెళ్లి కుమార్తెలుగా అలంకరించారు. ఈ వేడుక కోసం నిత్యాకళ్యాణ మండపాన్ని రంగురంగుల పచ్చి పూలతో కనుల పండువగా ముస్తాబు చేశారు. ప్రకృతి సిద్ధమైన పుష్పాల అలంకరణ భక్తులను విశేషంగా ఆకట్టుకుంది.





మంగళవాయిద్యాల నడుమ, వేద పండితుల మంత్రోచ్ఛారణలతో వేడుక కనుల పండువగా సాగింది.కళ్యాణోత్సవాలు ప్రారంభం కావడంతో ద్వారకా తిరుమల క్షేత్రం భక్తులతో కిక్కిరిసిపోయింది. ఉత్సవాల సందర్భంగా వారం రోజుల పాటు ప్రముఖ కళాకారులచే అన్నమయ్య సంకీర్తనలు, హరికథలు మరియు కూచిపూడి నృత్య ప్రదర్శనలు భక్తులను అలరించనున్నాయి.భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా దేవస్థాన అధికారులు, సిబ్బంది విస్తృత ఏర్పాట్లు చేశారు. రానున్న వారం రోజుల పాటు ఆలయంలో వివిధ వాహన సేవలు జరగనున్నాయి. ఈ కార్యక్రమంలో దేవస్థాన అధికారులు, అర్చకులు మరియు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. రాత్రి స్వామివారిని అమ్మవార్లను గజవాహనంపై కొలువుతీర్చు క్షేత్ర పురవీధుల్లో భక్తులకి దర్శనమిచ్చారు.

ఘనంగా జమ్మి చెట్టు పూజ రావణ దహనం

హుజూర్ నగర్ పట్టణంలో విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకొని హుజూర్నగర్లో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జమ్మి చెట్టు పూజా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించినారు జమ్మి చెట్టుకు సాంప్రదాయబద్ధంగా ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రజలందరికీ సుఖ సంతోషాలతో ఆరు ఆరోగ్యాలతో కలగాలని పూజా కార్యక్రమాలు నిర్వహించినారు అనంతరంచెడుపై మంచి సాధించి ప్రతి ప్రతి విజయానికి పత్రికగా రావణ దహనం నిర్వహించినారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్ వైస్ చైర్మన్ తన్నీరు మల్లికార్జున్ శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయ కమిటీ నిర్వాహకులు తదితరులు భక్తులు పాల్గొన్నారు



నర్సాపురం ఎమ్మెల్యే కార్యాలయంలో సమీక్ష సమావేశం

•ఎన్నికల నిర్వహణపై అనుసరించాల్సిన పద్మవ్యూహం పై చర్చ

నరసాపురం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి గొట్టిపాటి రవికుమార్, రాజ్యసభ సభ్యులు భాష్యం రామకృష్ణ, టీడీపీ జిల్లా అధ్యక్షులు మంతెన రామరాజు , కాపు కార్పొరేషన్ చైర్మన్ కొత్తపల్లి సుబ్బారాయుడు , డీసీఎంఎస్ చైర్మన్ చాగంటి మురళీకృష్ణ తో కలిసి రాష్ట్ర ప్రభుత్వ విప్, నరసాపురం శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్ పాల్గొన్నారు.
రాబోయే మున్సిపల్, సర్పంచ్, ఎంపీటీసీ మరియు





జెడ్పీటీసీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల ఘనవిజయమే లక్ష్యంగా అనుసరించాల్సిన ఎన్నికల వ్యూహాలు, ప్రచార కార్యాచరణపై సుదీర్ఘంగా సమీక్షించారు. పట్టణ మరియు గ్రామీణ ప్రాంతాల్లో కూటమి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు, చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రతి గడపకూ తీసుకెళ్లాలని నిర్ణయించారు. కూటమి నాయకులు మరియు కార్యకర్తలు పూర్తి సమన్వయంతో పనిచేసి మున్సిపల్ చైర్‌పర్సన్, వార్డు కౌన్సిలర్లతో పాటు సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పీటీసీ స్థానాల్లో కూటమి అభ్యర్థుల అఖండ విజయానికి సమిష్టిగా కృషి చేయాలని ఈ సమావేశంలో దిశానిర్దేశం చేశారు.

అట్టహాసంగా తెలుగుదేశం పార్టీ కన్నాపురం ఎంపీటీసీ అభ్యర్థులు నామినేషన్

•భారీ ర్యాలీగా తరలివచ్చి నామినేషన్ దాఖలు నామినేషన్ కార్యక్రమంలో పాల్గొన్న గొడవర్తి. విద్యాసాగర్





ఏలూరు జిల్లా, కొయ్యలగూడెం మండల, కన్నాపురం గ్రామంలో తెలుగుదేశం పార్టీ ఎంపీటీసీ అభ్యర్థులుగా పాకనాటి.సుగుణ పుష్ప , గడి.సామ్రాజ్యం , నామినేషన్ పత్రాలను కొయ్యలగూడెం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేశారు,పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో కలిసి భారీ ర్యాలీగా తరలివచ్చి నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారి, ఐ.సాయి రమేష్ , ఎంపీడీఓ కిరణ్ కుమార్ కు సమర్పించారు, ఈ నామినేషన్ కార్యక్రమంలో కన్నాపురం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు , జనసేన పార్టీ , బిజెపి పార్టీ, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

దసరా సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డికి ఆత్మీయ స్వాగతం

దసరా పండుగ సందర్భంగా స్వగ్రామం కొండారెడ్డిపల్లికి విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి ఆసిఫ్ అలీ ఆధ్వర్యంలో ఆత్మీయ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రిని మర్యాదపూర్వకంగా కలిసి దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.తెలంగాణ రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ సభ్యులు ఆసిఫ్ అలీ ఆధ్వర్యంలో యువ సైన్యం సభ్యులు పోతగళ్ల శివ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. పండుగ సందర్భంగా



ముఖ్యమంత్రిని కలవడం ఆనందంగా ఉందని వారు తెలిపారు.

నిబంధనలకు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు

•సిఐ కృష్ణంరాజు నాయక్
•ఎస్ ఐ గోల్కొండ శోభ

స్థానిక సంస్థ ఎన్నికల సందర్భంగా పోలీసుల నిబంధనలు పాటించకపోతే ఎతటివారికైన ఉపేక్షించలేదని చర్యలు తప్పవని సిఐ కృష్ణంరాజు నాయక్ ఎస్ఐ గోల్కొండ షాపులు పేర్కొన్నారు బుధవారం వారు విలేకరులతో మాట్లాడుతూ లక్కిరెడ్డిపల్లి మండలంలోని స్థానిక సంస్థ ఎన్నికల నేపథ్యంలో శాంతి భద్రతలను కాపాడేందుకు 21 నుంచి 23 తేదీ వరకు మండల వ్యాప్తంగా 144 సెక్షన్ అమలు చేశామని ప్రజలు రాజకీయ



నాయకులు వాహనదారులు పోలీసులు సూచనలు కచ్చితంగా పాటించాలన్నారు ఎన్నికల నామినేషన్ కేంద్ర వద్ద డ్రోన్ కెమెరాలు సిసి కెమెరాలు గట్టి భద్రతలు ఏర్పాటు చేస్తామని ఎవరైనా అసంఘటిత కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తప్పమన్నారు ఎంపీడీవో కార్యాలయం ఎటువంటి వాహనాలకు అనుమతి లేదన్నారు ప్రతి ఒక్కరూ నిబంధనలు పాటించాలన్నారు కొత్త వ్యక్తులు కనిపించిన వెంటనే అరెస్టు చేస్తామని హెచ్చరికలు జారీ చేశారు ఈ నిబంధనలు అందరూ పాటించాలని వారి కోరారు

అమ్మవారి సన్నిధిలో భక్తిప్రపత్తులతో శమీపూజ...

దసరా నవరాత్రుల్ని పురస్కరించుకుని మండలంలోని డోకిపర్రు మహాక్షేత్రం భూ సమేత శ్రీ వేంకటేశ్వర స్వామివారి సన్నిధిలోని అమ్మవారి వద్ద దసరాను పురస్కరించుకుని శమీ పూజను చేపట్టారు. వేద మంత్రోచ్చరణ నడుమ వేద పండితులు నిర్వహించిన ఈ పూజను భక్తులు భక్తిప్రపత్తులతో పాల్గొన్నారు. మెయిల్ అధినేత, దేవస్థాన వ్యవస్థాపక ధర్మకర్తలు పురిటిపాటి వేంకట క్రిష్ణారెడ్డి, సుధారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించే ఈ కార్యక్రమానికి భక్తులు అధికసంఖ్యలో విచ్చేసి అమ్మవారితో పాటు స్వామివారి ఉత్సవమూర్తుల పల్లకీసేవలో పాల్గొని దర్శించుకుని తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.





శ్రీ జ్ఞానసాయి సన్నిధిలో దసరా ఉత్సవాలు....

అంగలూరు శ్రీ జ్ఞానసాయి మందిరంలో విజయదశమిని పురస్కరించుని ఉత్సవాలు అంగరంగ వైభవంగా అమ్మవారి ఊరేగింపుతో ముగిశాయి. శ్రీ దత్తసాయి గాయత్రి సహిత శ్రీ మహాలక్ష్మీ హోమ కార్యక్రమాన్ని మందిర ప్రధాన నిర్వాహకులు యలమంచి నాగమోహన్, లక్ష్మి దంపతుల ఆధ్వర్యంలో నిర్వహించారు. 27రకాల ద్రవ్యాలతో అమ్మవారికి, జ్ఞానసాయికి విశేషాభిషేకాలు, సువర్ణ పుష్పాభిషేకాలు చేశారు. అమ్మవారికి కుంకుమార్చనను నిర్వహించారు. బాబావారి మహా సమాధి ఉత్సవాలు చేశారు. శమీ పూజలు చేశారు. బాబావారి గ్రామోత్సవాన్ని వెండి పల్లకీలో చేపట్టారు. ఈ ఉత్సవాలకు భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చారు. కార్యక్రమాల్లో నిర్వాహకులు దుగ్గిరాల ఆంజనేయప్రసాద్, నాగవల్లి, తిపిర్నేని రాజా తదితరులు పాల్గొన్నారు.



లక్కిరెడ్డిపల్లి మండలంలో తొలిరోజు నామినేషన్లు నిల్

స్థానిక జెడ్పిటిసి ఎంపీటీసీ ఎన్నికలలో భాగంగా ఈనెల 21 22 23 తేదీలలో నామినేషన్లు వేసుకోవచ్చని ప్రభుత్వం ప్రకటించింది అయితే తొలి రోజు బుధవారం ఒక్క నామినేషన్ కూడా వేయలేదు టిడిపి నాయకులు గానీ వైసీపీ నాయకులు గానీ ఎంపీడీవో కార్యాలయానికి ఎవరు రాలేదు అయితే ఎన్నికల్లో భాగంగా పోలీసులు సీఐ కృష్ణంరాజు నాయక్ ఎస్ఐ గోల్కొండ శోభ ఆధ్వర్యంలో గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు ఎంపీడీవో కార్యాలయం ప్రాంగణమంతా సీసీ కెమెరాలు డ్రోన్ కెమెరాలు చెక్పోస్టులు ఏర్పాటు చేశారు కొత్త వ్యక్తులు గాని లక్కిరెడ్డిపల్లి ప్రాంతంలో కనబడితే అదుపులోకి తీసుకుంటున్నారు ఏది ఏమైనా మొదటి రోజు ఒక్క నామినేషన్ కూడా వేయలేదు



శ్రీ వేంటేశ్వరుని సన్నిధిలో ముగిసిన దసరా ఉత్సవాలు...

మండలంలోని డోకిపర్రు మహాక్షేత్రం భూ సమేత శ్రీ వేంకటేశ్వర స్వామివారి సన్నిధిలో దసరా నవరాత్రుల ముగింపు వేడుకలను కనులపండువగా నిర్వహించారు. వేంకటేశ్వరునికి వేద మంత్రోచ్చరణ నడుమ వేద పండితులు విశేషాభిషేకాలు, ప్రత్యేక పూజలను నిర్వహించారు. అమ్మవారితో పాటు స్వామివారిని గ్రామ పుర వీధుల్లో ఊరేగించారు. అడుగడుగునా స్వామివారికి భక్తులు టెంకాయలు, పండ్లు సమర్పించి బ్రహ్మరథం పట్టారు. ఈ సందర్భంగా భక్తులకు భారీ అన్నసమారాధన చేపట్టారు. అధికసంఖ్యలో భక్తులు విచ్చేసి అన్న ప్రసాదాలను స్వీకరించారు. మెయిల్ అధినేత, దేవస్థాన వ్యవస్థాపక ధర్మకర్తలు పురిటిపాటి వెంకట కష్ణారెడ్డి, సుధారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించే ఈ కార్యక్రమానికి భక్తులు అధికసంఖ్యలో విచ్చేసి భక్తిప్రపత్తులతో స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.



అవాంఛనీయ సంఘటనల నిర్మూలనకు పోలీస్ బందోబస్తు....

మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహిస్తున్న ఎంపీటీసీల నామినేషన్ల ప్రక్రియలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిర్మూలించేందుకు పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేసినట్లు ఎస్.ఐ కొండపల్లి సురేష్‌బాబు తెలిపారు. మండల పరిషత్ కార్యాలయం వద్ద బుధవారం తన పోలీసు బందోబస్తును ఎస్.ఐ సురేష్‌బాబు ఏర్పాటు చేశారు.

గ్రామాలలో కొత్త వ్యక్తులు కనిపిస్తే పోలీసులకు ఫిర్యాదు చేయండి

సీఐ కృష్ణంరాజు నాయక్

ఎన్నికల సందర్భంగా గ్రామాలలో కొత్త వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలని సిఐ కృష్ణంరాజు నాయక్ పేర్కొన్నారు సోమవారం ఉదయం దీన్నే పాడు పంచాయతీలోని డి వడ్డేపల్లి బెస్తపల్లి హరిజనవాడ భరత్ రెడ్డి గారి పల్లి గ్రామాలలో కవాతు నిర్వహించారు లక్కిరెడ్డిపల్లి రామాపురం గాలివీడు పోలీస్ స్టేషన్ల సిబ్బందితో కవాతు నిర్వహించారు అనంతరం డిన్నబాటు వడ్డేపల్లిలో గ్రామసభ నిర్వహించి ప్రజలతో మాట్లాడారు ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని 144 సెక్షన్ అమల్లో ఉంటుందని గ్రామాల్లో గుంపులు గుంపులుగా చేరుకొని మద్యం సేవించి అల్లర్లు సృష్టించిన వెంటనే అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేస్తామన్నారు అంతే కాకుండా ఇతర ప్రాంతాల నుంచి వ్యక్తులు గ్రామాల్లో సంచరిస్తే వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలన్నారు



ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రశాంతంగా ఎన్నికలు జరిగేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు ఈ కార్యక్రమంలో ఎస్సైలు శివకుమార్, రామకృష్ణారెడ్డి గోల్కొండ శోభ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

పారదర్శకతా నీ చోటెక్కడ?

- ఎంపీటీసీ నామినేషన్లకు పాత్రికేయులకు ప్రవేశం లేదా?!
-- ఇదెక్కడి చోద్యం...

స్థానిక ఎన్నికల్లో భాగంగా నిర్వహిస్తున్న ఎంపీటీసీ ఎన్నికల నామినేషన్ ప్రక్రియలో పారదర్శకత కరువైంది. పాత్రికేయులను నామినేషన్ల స్వీకరణ ప్రక్రియకు ఎన్నికల కమీషన్ పేరిట దూరంగా ఉంచారు. దీనితో ఈ ఎన్నికల్లో పారదర్శకత లేకుండా పోయిందని మండల ప్రజలు విమర్శిస్తున్నారు. ఎన్నడూ లేని విధంగా ఇదెక్కడి చోద్యమని ప్రశ్నిస్తున్నారు. పారదర్శకత లేని ఎంపీటీసీ నామినేషన్ల ప్రక్రియను వ్యతిరేకిస్తున్నారు. ఈ ఎన్నికల్లో ఎవరి గుట్టు...ఎక్కడ రట్టు అవుతుందోనని...ఈ కొత్త నిబంధనలను ఎన్నడూ లేని విధంగా అమలు చేస్తున్నారని ఇదొక చోద్యంగా ప్రజలు పెదవి విరిస్తున్నారు.



వీరా వీరా ఓంకారా




'వీరా వీరా ఓంకారా.. జ్వాలా నయనం నీదేరా.. కట్టు మీరిన నీచుల సిగ నరకగా దూకరా అసురా..' అంటూ హీరో ధనుష్‌ని ఉగ్రరూపంలో పరిచయం చేస్తూ 'వీర వీర' గీతాన్ని విడుదల చేసింది 'ఓం చాప్టర్ 1: ఉధిరం- ది బ్లడ్ ఉడ్' సినీబృందం. ఆయన.. అగ్రహీరో మమ్ముట్టి, సాయి పల్లవి, శ్రీలీల ప్రధాన పాత్రల్లో నటిస్తున్న చిత్రమిది. రాజ్‌కుమార్ పెరియసామి తెరకెక్కిస్తున్నారు. ఉండర్‌బార్ ఫిల్మ్స్ నిర్మిస్తుంది. 'కొర కొర కొరమను భయమితదట అవసరమా.. మెడ విరిచేది కుడి ఎడమలా ముసిరొచ్చే శూలం రా.. ఒక్కడే వచ్చే ఫిరంగి లెక్క.. పొట్టను చీల్చే సింగము లెక్క.. ధీ కొడితే కొండలెక్క కొమ్ములుండవు పొట్టేలు లెక్క కాసుకోరా..' అంటూ సాగే ఈ గీతం ధనుష్ పాత్ర శక్తిమంతంగా ఉండబోతున్నట్టు తెలియజేసే సన్నివేశాలతో ఆకట్టుకుంటుంది. సాయి అభ్యంకర్ స్వరపరిచి ఈ పాటని రితేశ్ జీ రావుతో కలిసి ఆలపించారు. కాసర్ల శ్యామ్ సాహిత్యం అందించారు. నవంబరులో ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది.

'ఆదర్శ కుటుంబం'... విడుదలకు వేశాయే...



వెంకటేశ్ హీరోగా త్రివిక్రమ్ దర్శకత్వంలో రూపొందిన 'ఆదర్శ కుటుంబం' విడుదల తేదీ ఎట్టకేలకు ఖరారైంది. ఇప్పటికే పలుసార్లు వాయిదా పడిన ఈ సినిమా అక్టోబరు 30న ప్రేక్షకుల ముందుకు రానున్నట్లు చిత్రబృందం అధికారికంగా ప్రకటించింది. దసరా సందర్భంగా వెంకటేశ్ ఈ సినిమా విడుదల తేదీని ప్రకటిస్తూ పోస్టర్ పంచుకున్నారు. రెండు దశాబ్దాల తర్వాత త్రివిక్రమ్‌తో కలిసి పనిచేయడం చాలా ఆనందంగా ఉందన్నారు. వినోదం, యాక్షన్‌తో మిమ్మల్ని అలరించేందుకు అక్టోబరు 30న వచ్చేస్తున్నామని పేర్కొన్నారు మొదట 'ఆదర్శకుటుంబం' చిత్రాన్ని అక్టోబరు 2న ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలనుకున్నారు. అప్పటికి పోస్ట్ ప్రొడక్షన్ పనులు పూర్తికాకపోవడంతో అక్టోబరు 9కి వాయిదా వేశారు. చివరి నిమిషంలో ఆ తేదీకి కూడా రావడం లేదని క్షమాపణలు చెబుతూ టీమ్ పోస్ట్ పెట్టింది. అక్టోబరు 30కి కచ్చితంగా థియేటర్‌లో సందడి చేయడం ఖాయమంటూ తాజాగా పేర్కొంది. కుటుంబ అంశాలతో ముడిపడిన యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా దీన్ని తీర్చిదిద్దుతున్నారు. ఇందులో వెంకటేశ్ మధ్యతరగతి వ్యక్తిగా కనిపించనున్నారు. 'నువ్వు నాకు నచ్చావ్', 'మల్లీశ్వరి' సినిమాలకు త్రివిక్రమ్ స్క్రిప్ట్‌ని అందించారు. ఆ రెండిటి తర్వాత వీరిద్దరి కాంబినేషన్‌లో వస్తోన్న చిత్రం కావడంతో అంచనాలు నెలకొన్నాయి.


'జైలర్ 2' దర్శకుడితో..?



తనదైన యాక్షన్ సీక్వెన్స్‌తో ప్రేక్షకుల్ని ఉర్రూతలూగిస్తుంటారు బాలీవుడ్ హీరో హృతిక్ రోషన్. ఈ మధ్య పలు సినిమాల్లో ప్రత్యేక పాత్రలతో అదరగొడుతున్న ఈయన.. ఇటీవలే 'జైలర్ 2' చిత్రంలో కూడా అతిథి పాత్రలో తళుక్కున మెరిసి ఆకట్టుకున్నారు. ఈ సినిమాని దర్శకుడు నెల్సన్ దిలీప్ కుమార్ తెరకెక్కించారు. ఇప్పుడీ దర్శకుడితో తన రాబోయే చిత్రం కోసం చేతులు కలిపారట హృతిక్. "జైలర్ 2' విజయంతో నెల్సన్‌తో ఓ పూర్తి స్థాయి చిత్రాన్ని చేయాలని నిర్ణయించుకున్నారు హృతిక్. భారీ స్థాయిలో రూపొందనున్న ఈ ప్రాజెక్ట్‌ను ప్రముఖ నిర్మాణ సంస్థ హోంబలే ఫిల్మ్స్ నిర్మించనుంది. ప్రస్తుతం ఈ విషయంపైనే చిత్రబృందం చర్చలు చేస్తోంది. అన్నీ

ఆ విషయంలో ఇప్పటికీ సందేహమే!

ఈ ఏడాది వరుస సినిమాలతో జోరు మీదున్నారు మలయాళ కథానాయిక మమితా బైజు. ప్రస్తుతం అగ్రతారల అవకాశాలు అందుకుంటోన్న ఈమె.. 'బెత్లెహోం కుటుం బ యూనిట్' చిత్రం గురించి ఇటీవలే ఓ కార్యక్రమంలో మాట్లాడారు. "సూపర్ శరణ్య' సినిమా షూటింగ్ అప్పుడే ముగిసింది. ఇంకా ఇది విడుదల కాకముందే... దర్శకుడు గిరీశ్ నాకు 'బెత్లెహోమ్..' కథ చెప్పారు. ఆ పాత్రను నేను చేస్తేనే బాగుంటుందని అన్నారు. ఆయన నాతో ఎందుకలా అన్నారో.. నన్ను నమ్మడానికి ఆయనకు ధైర్యం ఎలా వచ్చిందో నాకు తెలియదు. ఇప్పటికీ ఈ విషయంలో నాకు సందేహంగానే ఉంది. కానీ ప్రధాన కథానాయిక పాత్రను నేను చేయగలనని కూడా నమ్మని సమయంలో.. గిరీశ్ నాపై నమ్మకం ఉంచి 'ప్రేమలు', 'బెత్లెహోమ్ కుటుంబ యూనిట్' చిత్రాల్లో అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు" అని చెప్పుకొచ్చారు మమిత.



థియేటర్ మొత్తం బుక్ చేసిన సంజు శాంసన్..

రజనీకాంత్‌పై వీరాభిమానం..!



టీమ్ ఇండియా ఓపెనర్ సంజు శాంసన్ తమిళ సూపర్ స్టార్ రజనీ కాంత్‌కు వీరాభిమాని. తాజాగా 'జైలర్2' సినిమా చూసేందుకు ఏకంగా థియేటర్ మొత్తాన్ని బుక్ చేసుకొన్నాడు. ఈ విషయాన్ని స్వయంగా సంజునే వెల్లడించాడు. ఈ చిత్రం రిలీజ్ నాడు చూడలేకపోయానని తెలిపాడు. "నాకు రజనీ సర్ మూవీస్ చూడటం అంటే ఇష్టం. ఆయన తర్వాత ఏ సినిమా చేస్తారని ఎప్పుడూ ఆసక్తిగా ఎదురుచూస్తాను. ఈసారి జైలర్2 చిత్రాన్ని చూడటంలో ఒక రోజు ఆలస్యమైంది. ఆయన సినిమాలను తొలిరోజే చూడటానికి వీలైనంత వరకు ప్రయత్నిస్తాను. నిన్న దిల్లీలో ఒక ఈవెంట్ కారణంగా చిత్రాన్ని చూడలేకపోయాను. కానీ, అదృష్టవశాత్తూ థియేటర్ మొత్తం బుక్ చేసుకొని నా భార్య, కుటుంబ సభ్యులు, మిత్రులతో కలిసి చూసే అవకాశం వచ్చింది. బిగ్‌స్క్రీన్‌పై రజనీ సర్‌ను చూసి చాలా సంబరపడ్డాను. మా జట్టులో తమిళం వచ్చిన ప్రతి సపోర్టింగ్ స్టాఫ్ కూడా సినిమా చూసేందుకు వచ్చారు" అని తన సంతోషాన్ని ఏమాత్రం దాచుకోకుండా సంజు వెల్లడించాడు. రజనీ ఫ్యాన్స్ ఎంత పెద్ద స్థాయిలో ఉన్నా తమ ఆరాధ్య నటుడిపై అభిమానం వ్యక్తం చేయడంలో మాత్రం ఏమాత్రం వెనుకాడరని సంజు నిరూపించాడు.

సల్మాన్ సారీ చెప్పడం మాత్రమే మార్గం: అనూప్ జలోటా



బాలీవుడ్ నటుడు టైగర్ ష్రాఫ్‌పై కాల్పులు జరిగిన నేపథ్యంలో బాలీవుడ్ గాయకుడు, నటుడు అనూప్ జలోటా స్పందించారు. ఈ ఘటనపై విచారం వ్యక్తం చేసిన ఆయన.. బిష్ణోయ్ వర్గానికి సల్మాన్ ఖాన్ క్షమాపణ చెప్పాలని సూచించారు. ఈ వివాదానికి ముగింపు పలకాలంటే సల్మాన్ ఈ మేరకు నిర్ణయం తీసుకోవాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. "ఈ కాల్పుల ఘటనతో తీవ్రంగా బాధపడ్డాను. ఇదంతా ఆగిపోవడానికి ఒకే ఒక మార్గం ఉంది. అదే సల్మాన్ ఖాన్ బిష్ణోయ్ వర్గానికి క్షమాపణ చెప్పడం. గతంలోనే సల్మాన్‌కు నేనీ సూచన చేశాను. ఆయన కారణంగా బిష్ణోయ్ వర్గం బాధపడింది. వారికి క్షమాపణ చెప్పడం ముఖ్యం. లేదంటే వారి బాధను ఈ రూపంలోనే చూపిస్తుంటారు. అప్పుడు సల్మాన్ ఖాన్‌తో కలసి పనిచేసేవారు, వారి కుటుంబాలూ ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది. ఇప్పటికైనా సల్మాన్ ఓ నిర్ణయం తీసుకోవాలి" అని అనూప్ కోరారు.

విజయదశమి పర్వదినం సందర్భంగా ఎమ్మెల్యే నవీన్ యాదవ్ చేతుల మీదుగా 'తొలిసారి మిమ్మల్ని చూసింది మొదలు' సినిమా పోస్టర్ లాంఛ్



కన్నడ చిత్ర పరిశ్రమలో 'సుప్రీమ్ స్టార్'గా గుర్తింపు తెచ్చుకున్న భార్గవ్ హీరోగా, దర్శకుడిగా తెరకెక్కిస్తున్న కొత్త సినిమా 'తొలిసారి మిమ్మల్ని చూసింది మొదలు'. ఆరియా మీనన్ కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రాన్ని తెలుగు, కన్నడ భాషల్లో రూపొందిస్తున్నారు. కొసల క్రియేటివ్ వర్క్స్ ప్రైవేట్ లిమిటెడ్ బ్యానర్‌పై బండి నాగరాజు నిర్మిస్తుండగా.. మద్దినేని రమేష్ ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తున్నారు. ప్రస్తుతం ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ లో ఉంది. ఇప్పటికే ఈ చిత్రానికి సంబంధించిన 70 శాతం చిత్రీకరణ పూర్తి చేశారు. దసరా పర్వదినం సందర్భంగా ఎమ్మెల్యే నవీన్ యాదవ్ చేతుల మీదుగా 'తొలిసారి మిమ్మల్ని చూసింది మొదలు' సినిమా పోస్టర్ లాంఛ్ జరిపారు. ఈ సందర్భంగాఎమ్మెల్యే నవీన్ యాదవ్ మాట్లాడుతూ – ఈ సినిమా పోస్టర్ లాంఛ్ చేయడం హ్యాపీగా ఉంది. ఇప్పటికే ఈ సినిమా మూడొంతుల షూటింగ్ పూర్తి చేసుకుంది. డిసెంబర్ లో ప్రేక్షకుల ముందుకు ఈ మూవీ రాబోతోంది. హీరో, డైరెక్టర్ భార్గవ్, ప్రొడ్యూసర్ నాగరాజు తో పాటు ఈ మూవీ కోసం కష్టపడుతున్న టీమ్ అందరికీ నా బెస్ట్ విశెస్ అందిస్తున్నా. ఈ సినిమా ఎలాంటి ఆటంకాలు లేకుండా పూర్తి చేసుకుని ప్రేక్షకుల ముందుకొచ్చి మంచి విజయం సాధించాలని కోరుకుంటున్నా అన్నారు.ప్రొడ్యూసర్ బండి నాగరాజు మాట్లాడుతూ – ఈ రోజు మా చిత్ర పోస్టర్ ను ఎమ్మెల్యే నవీన్ యాదవ్ గారు లాంఛ్ చేసి మాకు బెస్ట్ విశెస్ అందించడం సంతోషంగా ఉంది. మంచి క్వాలిటీతో ప్రొడక్షన్ పరంగా ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నాం. ప్రేక్షకులు కోరుకునే అన్ని అంశాలు మా సినిమాలో ఉంటాయి. యూత్ తో పాటు ఫ్యామిలీ ఆడియెన్స్ మా సినిమాను ఎంజాయ్ చేయవచ్చు. డిసెంబర్ లో మా సినిమాను గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు తీసుకొస్తాం అన్నారు.డైరెక్టర్, హీరో భార్గవ్ మాట్లాడుతూ – 'తొలిసారి మిమ్మల్ని చూసింది మొదలు' సినిమాతో తెలుగు ఆడియెన్స్ ముందుకు దర్శకుడిగా, హీరోగా వస్తున్నాను. ఈ అవకాశం కల్పించిన మా ప్రొడ్యూసర్ కు థ్యాంక్స్. మా టీమ్ అందరి సపోర్ట్ తో ఒక మంచి యూత్ ఫుల్, ఫ్యామిలీ ఎంటర్ టైనర్ సినిమా రూపొందిస్తున్నాను. షూటింగ్ మేము అనుకున్నట్లు బాగా జరుగుతోంది. మూవీ క్వాలిటీ, ఔట్ పుట్ తో సంతృప్తిగా ఉన్నాం. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసి డిసెంబర్ లో మా సినిమాను రిలీజ్ కు తీసుకొస్తాం అన్నారు.నటీనటులు -- భార్గవ్,, ఆరియా మీనన్,సాయి కిషోర్ చీ.+, యాషానా సన్నప్పనవర్, ఛత్రపతి శేఖర్,సుజాత రుద్రవరపు, ప్రేమ సాగర్, బెంగుళూరు రజినీ ,మైసూరు సుజాత,ధీుశ్రీుఖీుయి ఖీుఅఐ ,కిల్లి క్రాంతి, , టేస్టీ తేజ, , గడ్డము నవీన్, జబర్దస్త్ శాంతకుమార్, లుంగి మామ (ఖ- ర్యాంప్) ఫేమ్ తదితరులు

టెక్నీషియన్స్

డీవోపీ -- సాయి కృష్ణ,

కో డైరెక్టర్ - కె పి అరవింద్

మ్యూజిక్ -- పెద్దపల్లి రోహిత్

పాటలు -- విష్ణువర్ధన్, వెనిగల్ల రాంబాబు

పబ్లిసిటీ డిజైనర్ -- వివారెడ్డి

డిజిటల్ : లాభ డిజిటల్ మీడియా

పి ఆర్ ఓ -- చందు రమేష్

బ్యానర్ -- కొసల క్రియేటివ్ వర్క్స్ ప్రై.లి.

ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ -- మద్దినేని రమేష్

ప్రొడ్యూసర్ -- బండి నాగరాజు

స్క్రిప్ట్, డైరెక్షన్ -- భార్గవ్ బి. వి.

89

పోలీసు అమరవీరుల కుటుంబాలకు అండగా ఉంటాం: సీఎం రేవంత్ రెడ్డి

పోలీసు శాఖలో మరో 5 వేల ఉద్యోగాల భర్తీకి చర్యలు.. 2028 నాటికి అన్ని ఖాళీలు భర్తీ
పోలీసు అమరవీరుల పరిహారం భారీగా పెంపు.. హోంగార్డుల ఎక్స్‌గ్రేషియా రూ.10 లక్షలకు పెంపునకు ఆదేశాలు
మహిళలు, చిన్నారుల భద్రతకు ప్రాధాన్యం.. డ్రగ్స్, గంజాయిపై ఉక్కుపాదం

హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 21:

విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీసు అమరవీరుల కుటుంబాలకు తెలంగాణ ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. అమరుల కుటుంబాలు ఒంటరివి కావని, ప్రభుత్వం, పోలీసు శాఖ, తెలంగాణ సమాజం వారికి అండగా నిలుస్తాయని భరోసా ఇచ్చారు. రాష్ట్ర అభివృద్ధికి శాంతిభద్రతల పరిరక్షణ అత్యంత ముఖ్యమని పేర్కొంటూ పోలీసు శాఖను బలోపేతం చేయడంతో పాటు సిబ్బంది సంక్షేమానికి తమ ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని తెలిపారు.

పోలీసు అమరవీరుల సంస్మరణ దినం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొని అమరులకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సమాజ రక్షణ కోసం ప్రాణాలను త్యాగం చేసిన పోలీసుల సేవలను కొనియాడారు. దేశవ్యాప్తంగా విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన దేవ్ సింగ్, ప్రమోద్ కుమార్, గాజుల సౌమ్య వంటి పోలీసుల త్యాగాలను మరువలేమని అన్నారు.

2028 నాటికి పోలీసు శాఖలో ఖాళీల భర్తీ

రాష్ట్రంలో శాంతిభద్రతలను మరింత పటిష్టం చేసేందుకు పోలీసు శాఖలో నియామకాలకు చర్యలు తీసుకుంటున్నామని సీఎం తెలిపారు. మరో 5 వేల ఉద్యోగాల భర్తీకి చర్యలు చేపట్టామని, 2028 నాటికి పోలీసు శాఖలోని అన్ని ఖాళీలను భర్తీ చేస్తామని వెల్లడించారు. గతంలో ఎన్నడూ లేని విధంగా 112 మంది డీఎస్పీలను నియమించామని పేర్కొన్నారు. ట్రాన్స్‌జెండర్లను ట్రాఫిక్ అసిస్టెంట్లుగా నియమించడం ద్వారా వారికి ఉపాధి కల్పించడంతో పాటు ఆత్మగౌరవాన్ని పెంపొందించామని తెలిపారు. పోలీసు శాఖలోని అన్ని స్థాయిల్లో సిబ్బంది కొరతను అధిగమించి, ప్రజలకు మెరుగైన సేవలు అందించేలా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు.

అమరుల కుటుంబాలకు భారీగా పరిహారం పెంపు

విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీసుల కుటుంబాలకు అందించే ఎక్స్‌గ్రేషియాను తమ ప్రభుత్వం గణనీయంగా పెంచిందని రేవంత్ రెడ్డి తెలిపారు. ఇది కేవలం ఆర్థిక సాయం మాత్రమే కాదని, అమరవీరుల కుటుంబాలకు ప్రభుత్వం అందించే గౌరవమని స్పష్టం చేశారు.

గతంలో వివిధ హోదాల్లో పనిచేసే పోలీసు సిబ్బందికి అందించే పరిహారాన్ని పెంచిన వివరాలను ముఖ్యమంత్రి వెల్లడించారు.

- కానిస్టేబుళ్లు: రూ.40 లక్షల నుంచి రూ.1 కోటికి పెంపు.
- హెడ్ కానిస్టేబుళ్లు, ఏఎస్ఐలు:లి రూ.45 లక్షల నుంచి రూ.1 కోటికి పెంపు.
- ఎస్ఐలు: రూ.45 లక్షల నుంచి రూ.1.25 కోట్లకు పెంపు.
- ఇన్స్పెక్టర్లు: రూ.50 లక్షల నుంచి రూ.1.25 కోట్లకు పెంపు.
- డీఎస్పీ, అడిషనల్ ఎస్పీ స్థాయి అధికారులు: రూ.50 లక్షల నుంచి రూ.1.50 కోట్లకు పెంపు.
- ఎస్పీ, ఐపీఎస్ అధికారులు: రూ.1 కోటి నుంచి రూ.2 కోట్లకు పెంపు.



హోంగార్డుల సంక్షేమానికి కూడా ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని సీఎం తెలిపారు. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయే హోంగార్డుల కుటుంబాలకు ప్రస్తుతం అందిస్తున్న రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియాను రూ.10 లక్షలకు పెంచాలని డీజీపీని ఆదేశిస్తున్నట్లు ప్రకటించారు.

పోలీసుల పిల్లలకు యంగ్ ఇండియా పోలీస్ స్కూల్

పోలీసు కుటుంబాల భవిష్యత్తుకు భరోసా కల్పించేందుకు యంగ్ ఇండియా పోలీస్ స్కూల్‌ను ప్రారంభించామని ముఖ్యమంత్రి తెలిపారు. హోంగార్డు నుంచి డీజీపీ స్థాయి వరకు పోలీసు సిబ్బంది పిల్లలకు ఈ పాఠశాలలో చదువుకునే అవకాశం కల్పించామని చెప్పారు. పోలీసు సిబ్బంది విధి నిర్వహణలో నిమగ్నమైన సమయంలో వారి కుటుంబాల సంక్షేమం, పిల్లల విద్యకు భరోసా కల్పించడం ప్రభుత్వ బాధ్యతగా భావిస్తున్నామని పేర్కొన్నారు.

ఆధునిక సాంకేతికతతో పోలీసు శాఖ బలోపేతం

కాలంతో పాటు నేరాల స్వభావం మారుతోందని, కొత్త సవాళ్లను ఎదుర్కొనేందుకు పోలీసు శాఖను ఆధునీకరించాలని నిర్ణయించినట్లు రేవంత్ రెడ్డి తెలిపారు. నేరాల నియంత్రణ, దర్యాప్తులో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకోవాలని



సూచించారు. అయితే సాంకేతికత ఎంతగా అభివృద్ధి చెందినా పోలీసుల్లో మానవీయ దృక్పథం తగ్గకూడదని స్పష్టం చేశారు. ప్రజల సమస్యలను సానుభూతితో అర్థం చేసుకుని, బాధితులకు న్యాయం అందించడంలో పోలీసులు కీలక పాత్ర పోషించాలని అన్నారు.

డ్రగ్స్, గంజాయిపై ఉక్కుపాదం

యువత మాదకద్రవ్యాల బారిన పడటం అత్యంత ప్రమాదకరమని ముఖ్యమంత్రి ఆందోళన వ్యక్తం చేశారు. డ్రగ్స్, గంజాయి వ్యాప్తిని అరికట్టేందుకు కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులకు సూచించారు. మాదకద్రవ్యాల నియంత్రణలో ఈగల్ ఫోర్స్ చేస్తున్న కృషిని, డీజీపీ పనితీరును అభినందించారు.

కల్తీ ఆహారంపై కఠిన చర్యలు తీసుకునేందుకు టీజీ సేఫ్ వ్యవస్థను తీసుకొచ్చామని తెలిపారు. ప్రజల ఆరోగ్యానికి హాని కలిగించే కార్యకలాపాలను ఉపేక్షించబోమని స్పష్టం చేశారు.

మహిళలు, చిన్నారుల భద్రతకు ప్రాధాన్యం

మహిళల భద్రతను మరింత బలోపేతం చేసేందుకు షీ టీమ్స్ సేవలను కొనసాగిస్తున్నామని రేవంత్ రెడ్డి తెలిపారు. మహిళలకు అండగా నిలిచే సామాజిక బాధ్యతను పెంచేందుకు ఈ ఏడాది మార్చిలో 'స్టాండ్ విత్ హర్' కార్యక్రమాన్ని ప్రారంభించామని చెప్పారు. మహిళలు, చిన్నారులు అత్యవసర పరిస్థితుల్లో ఉన్నప్పుడు తక్షణ రక్షణ అందించేందుకు ఏప్రిల్‌లో 'స్పందన -- తక్షణ రక్షణ బృందాల'ను ప్రారంభించినట్లు వెల్లడించారు. మహిళలు, చిన్నారులకు సంబంధించిన కేసుల్లో పోలీసులు మరింత సున్నితంగా వ్యవహరించాలని, బాధితులకు న్యాయం అందించడంలో జాప్యం జరగకూడదని ఆదేశించారు.

మహిళల భద్రత కేవలం పోలీసు శాఖ బాధ్యత మాత్రమే కాదని, సమాజంలోని ప్రతి ఒక్కరూ తమ బాధ్యతగా భావించాలని పిలుపునిచ్చారు.

మీ బాధలో ప్రభుత్వం మీకు అండగా ఉంటుంది

పోలీసు అమరవీరుల కుటుంబాలను ఉద్దేశించి ముఖ్యమంత్రి భావోద్వేగంగా మాట్లాడారు. కోల్పోయిన వ్యక్తిని ఎవరూ తిరిగి తీసుకురాలేరని, కుటుంబాల్లో ఏర్పడిన లోటును ఎవరూ పూర్తిగా భర్తీ చేయలేరని అన్నారు. అయినప్పటికీ, అమరవీరుల కుటుంబాలు తమ బాధలో ఒంటరిగా లేవని భరోసా ఇచ్చారు.

తెలంగాణ ప్రభుత్వం, పోలీసు శాఖ, సమాజం వారికి అండగా ఉంటాయని స్పష్టం చేశారు. పోలీసు సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ క్రమశిక్షణే వారి బలమని, నిజాయితీయే వారి గౌరవమని, ప్రజలకు అందించే భరోసాయే వారికి లభించే గొప్ప గుర్తింపని పేర్కొన్నారు. ప్రజల భద్రతకు పోలీసులు అండగా నిలవాలని, వారి సంక్షేమానికి, కుటుంబాల భవిష్యత్తుకు ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. అమరవీరుల త్యాగాలను గౌరవిస్తూ, వారి ఆశయాలను కొనసాగించాలని, శాంతియుతమైన, సురక్షితమైన, అభివృద్ధి చెందిన తెలంగాణ నిర్మాణానికి సమష్టిగా కృషి చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు.

ఎల్‌నినో ప్రభావంతో నీటి ఎద్దడి రాకుండా ముందస్తు చర్యలు

ప్రతి నీటి చుక్కను ఒడిసిపట్టాలి.. తాగునీటికి తొలి ప్రాధాన్యం: మంత్రి సీతక్క
రామప్ప చెరువులో 29 అడుగుల నీటి నిల్వ..
పంపింగ్ ద్వారా సరఫరాకు చర్యలు
ఉపాధి హామీ పనులతో నీటి సంరక్షణ నిర్మాణాలు

ములుగు, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 21:

ఎల్‌నినో ప్రభావంతో ఎండల తీవ్రత పెరిగి, వర్షాలు తగ్గే పరిస్థితులు నెలకొంటున్న నేపథ్యంలో రాష్ట్రంలో నీటి ఎద్దడి తలెత్తకుండా ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపడుతోందని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా శాఖ మంత్రి సీతక్క తెలిపారు. ప్రతి నీటి చుక్కను ఒడిసిపట్టడంతో పాటు తాగునీటి సరఫరాకు అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నామని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క నేతృత్వంలో వివిధ శాఖల అధికారులతో సమీక్షలు నిర్వహిస్తూ నీటి సంరక్షణ, తాగునీటి సరఫరాపై నిరంతరం పర్యవేక్షణ కొనసాగిస్తున్నామని పేర్కొన్నారు. ములుగు జిల్లా వెంకటాపురం మండల పరిధిలోని రామప్ప చెరువు, డీఫ్లోరైడేషన్ ప్రాజెక్టును మంత్రి సీతక్క పరిశీలించారు. ఈ సందర్భంగా నీటి నిల్వలు, తాగునీటి సరఫరా పరిస్థితి, భవిష్యత్తులో నీటి అవసరాలను తీర్చేందుకు చేపట్టాల్సిన చర్యలపై అధికారులతో చర్చించారు.

రామప్ప నుంచి నీటి సరఫరాకు చర్యలు

రామప్ప చెరువులో ప్రస్తుతం 29 అడుగుల మేర నీటి నిల్వలు ఉన్నాయని మంత్రి తెలిపారు. గోదావరి నుంచి నీటిని పంపింగ్ చేసి చెరువులు, పరిసర ప్రాంతాలకు నీటి సరఫరాను మెరుగుపరిచే అవకాశాలను పరిశీలిస్తున్నట్లు వెల్లడించారు. నీటి నిల్వలు పెంచుకునేందుకు వీలుగా, ఏటా పాటించే విరామాన్ని దృష్టిలో ఉంచుకుని మరో రెండు రోజుల్లో నీటిని విడుదల చేసేలా సంబంధిత అధికారులను కోరినట్లు చెప్పారు. రామప్ప చెరువు నుంచి నీటిని డీఫ్లోరైడేషన్ ప్రాజెక్టు ద్వారా శుద్ధి చేసి ములుగు, వెంకటాపురం, గోవిందరావుపేట,



మల్లంపల్లి పరిసర ప్రాంతాలతో పాటు భూపాలపల్లి జిల్లాలోని కొన్ని ప్రాంతాలకు తాగునీరు అందించేలా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. నీటి సరఫరా వ్యవస్థలు, చెరువులపై ఆధారపడిన గ్రామాలు, భూగర్భ జలాల పరిస్థితిని అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారని తెలిపారు.

ప్రకృతి వైపరీత్యాలపై రాజకీయాలు తగవు

అతివృష్టి, అనావృష్టి వంటి ప్రకృతి పరిణామాలను పూర్తిగా నియంత్రించడం సాధ్యం కాదని మంత్రి సీతక్క అన్నారు. ఇలాంటి పరిస్థితులను రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగించుకుంటూ ప్రభుత్వంపై విమర్శలు చేయడం సరికాదని పేర్కొన్నారు. పసిఫిక్ మహాసముద్ర ప్రాంతంలో ఉష్ణోగ్రతల మార్పులు వాతావరణ పరిస్థితులపై ప్రభావం చూపుతున్నాయని వివరించారు.ప్రకృతి విపత్తులు, వాతావరణ మార్పుల వల్ల ఎదురయ్యే సవాళ్లను అధిగమించేందుకు రాజకీయ విమర్శల కంటే సమష్టి కార్యాచరణ అవసరమని స్పష్టం చేశారు. ప్రజలకు నీటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

ఉపాధి హామీతో నీటి సంరక్షణకు ప్రాధాన్యం

వర్షపు నీటిని నిల్వ చేసేందుకు ఇంకుడు గుంతలు, ఊటకుంటలు, నీటి కుంటలు, చెక్‌డ్యామ్‌ల నిర్మాణం, చెరువుల పునరుద్ధరణ, బోర్ల రీచార్జ్ వంటి పనులకు ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని సీతక్క తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి హామీ పథకం కింద నీటి సంరక్షణ



పనులను విస్తృతంగా చేపట్టాలని అధికారులకు సూచించారు. గ్రామాల్లో కూలీల సంఖ్యను పెంచి, ఉపాధి హామీ పథకం ద్వారా అందుబాటులో ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సర్పంచులు, గ్రామస్థులకు పిలుపునిచ్చారు. వర్షాలు కురిసినప్పుడు నీటిని వృథాగా వెళ్లనివ్వకుండా నిల్వ చేసుకునే నిర్మాణాలను ఇప్పటి నుంచే చేపడితే భవిష్యత్తులో నీటి ఎద్దడి తీవ్రతను తగ్గించవచ్చని అన్నారు.

తాగునీటి సరఫరాకు తొలి ప్రాధాన్యం

సాగునీటి అవసరాలతో పాటు ప్రజలకు తాగునీరు అందించడమే అత్యంత ముఖ్యమని మంత్రి సీతక్క స్పష్టం చేశారు. నీటి వనరులు పరిమితంగా ఉన్న పరిస్థితుల్లో ప్రతి చుక్కను జాగ్రత్తగా వినియోగించుకోవాలని, నీటిని వృథా చేయకుండా ప్రజలంతా బాధ్యతగా వ్యవహరించాలని కోరారు. రామప్ప--లక్నవరం కాలువ వంటి ప్రతిపాదిత ప్రాజెక్టులతో పాటు ఇతర ప్రత్యామ్నాయ నీటి వనరులను అభివృద్ధి చేసే దిశగా చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ఎల్‌నినో ప్రభావంతో ప్రజలకు తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులతో నిరంతరం సమీక్షలు నిర్వహిస్తామని వెల్లడించారు. నీటి సంరక్షణ ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదని, ప్రజల భాగస్వామ్యంతోనే నీటి భద్రత సాధ్యమవుతుందని పేర్కొంటూ ఈ ప్రయత్నాలకు అందరూ సహకరించాలని మంత్రి సీతక్క విజ్ఞప్తి చేశారు.

పదోన్నతులు, కారుణ్య నియామకాలపై కేంద్ర మంత్రితో చర్చ

ఉద్యోగుల సమస్యలను నివేదించిన ఏఎఫ్‌హెచ్‌క్యూ సంఘం ప్రతినిధులు

న్యూఢిల్లీ, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 21:



సాయుధ దళాల ప్రధాన కార్యాలయం (ఏఎఫ్‌హెచ్‌క్యూ) ఉద్యోగుల పదోన్నతులు, నియామకాలు, కారుణ్య నియామకాలకు సంబంధించిన సమస్యలను ఉద్యోగుల సంఘం ప్రతినిధులు కేంద్ర మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ దృష్టికి తీసుకెళ్లారు. బుధవారం జరిగిన సమావేశంలో వారి సమస్యలను విన్న మంత్రి, సంబంధిత అధికారుల ద్వారా పరిశీలించి పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు.

ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో సిబ్బంది, శిక్షణ విభాగం (డీఓపీటీ) సకాలంలో పదోన్నతులు చేపడుతుండటాన్ని ప్రతినిధులు అభినందించారు. తమ సమస్యలను తెలియజేసేందుకు స్వల్ప వ్యవధిలో కోరినా సమావేశానికి అవకాశం కల్పిస్తున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు.భారతీయ మజ్దూర్ సంఘ్ జాతీయ ప్రధాన కార్యదర్శి (సంస్థాగత) పవన్ కుమార్, ఏఎఫ్‌హెచ్‌క్యూ సంఘం ప్రధాన కార్యదర్శి పంకజ్ యాదవ్ నేతృత్వంలోని ప్రతినిధి బృందం ముఖ్యంగా సెక్షన్ ఆఫీసర్ కేడర్‌లో ఖాళీలు, పదోన్నతి అవకాశాలపై చర్చించింది. 2018--2024 మధ్య యూపీఎస్సీ ద్వారా భర్తీకి ప్రతిపాదించిన ఖాళీలతో పోలిస్తే విధుల్లో చేరిన అభ్యర్థులు చాలా తక్కువగా ఉన్నారని వివరించింది.వాస్తవ నియామకాల తీరు, భర్తీ కాకుండా మిగిలిన ఖాళీలను పరిగణనలోకి తీసుకొని ప్రస్తుత నియామక కోటాను హేతుబద్ధీకరించే సాధ్యాసాధ్యాలను సంబంధిత అధికారులతో పరిశీలించాలని మంత్రి సూచించారు.మరణించిన ఉద్యోగుల అర్హులైన కుటుంబ సభ్యులకు కారుణ్య నియామకాల్లో జాప్యం, ప్రస్తుతం అమలులో ఉన్న ఐదు శాతం కోటా, అర్హత నిర్ధారణ ప్రమాణాలపైనా ప్రతినిధులు సమస్యలను వివరించారు. ప్రతిపాదిత మార్పులపై పరిపాలనా, చట్టపరమైన అంశాలతోపాటు నిర్దేశిత అర్హతలను పరిగణనలోకి తీసుకోవాలని మంత్రి పేర్కొన్నారు. అయితే నియామక కోటా లేదా కారుణ్య నియామక నిబంధనల మార్పుపై ఈ సమావేశంలో తుది నిర్ణయం ప్రకటించలేదు.

2029 నాటికి మాదకద్రవ్య రహిత భారత్ లక్ష్యం

పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవంలో అమిత్ షా
'మాదకద్రవ్యాలపై పోరాటం' సందేశంతో దేశవ్యాప్త బైక్ ర్యాలీ ప్రారంభం

న్యూఢిల్లీ, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 21:

దేశాన్ని 2029 డిసెంబర్ 31 నాటికి మాదకద్రవ్యాల మహమ్మారి నుంచి విముక్తం చేయడమే లక్ష్యంగా సమష్టిగా పోరాడాలని కేంద్ర హోం, సహకార శాఖల మంత్రి అమిత్ షా పిలుపునిచ్చారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో రూపొందించిన 'నషా ముక్త్ భారత్' కార్యాచరణను క్షేత్రస్థాయిలో అమలు చేసేందుకు దేశవ్యాప్తంగా పోలీసు బలగాలు అంకితభావంతో పనిచేయాలని కోరారు.

పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం న్యూఢిల్లీలోని జాతీయ పోలీసు స్మారకంలో విధి నిర్వహణలో ప్రాణత్యాగం చేసిన సిబ్బందికి ఆయన నివాళులర్పించారు. అనంతరం 'మాదకద్రవ్యాలపై పోరాటం' సందేశంతో నిర్వహిస్తున్న దేశవ్యాప్త మోటార్‌సైకిల్ ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు.

స్వాతంత్ర్యం అనంతరం ప్రపంచంలో భారత్ గౌరవప్రదమైన స్థానానికి చేరుకోవడానికి భద్రతా సిబ్బంది త్యాగాలు, అంకితభావమే పునాదిగా నిలిచాయని అమిత్ షా పేర్కొన్నారు. దేశ అంతర్గత భద్రతకు పోలీసులు తొలి, తుది రక్షణశ్రేణిగా వ్యవహరిస్తున్నారని అన్నారు. ఎన్నికలు, పండుగలు, నిరసనలు, సరిహద్దు భద్రత వంటి ప్రతి సందర్భంలోనూ అప్రమత్తంగా విధులు నిర్వర్తిస్తున్న కేంద్ర సాయుధ పోలీసు బలగాల సేవలను కొనియాడారు.



ప్రభుత్వ ఉద్యోగాల్లో పోలీసు సేవ అత్యంత సవాళ్లతో కూడుకున్నదని తెలిపారు. ప్రజలు కుటుంబాలతో పండుగలు జరుపుకుంటున్న సమయంలోనూ పోలీసులు విధుల్లో ఉండి శాంతిభద్రతలు, ట్రాఫిక్ నియంత్రణ, ప్రజల రక్షణకు కృషి చేస్తున్నారని అన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణలో, ఎన్నికలు సజావుగా నిర్వహించడంలో కేంద్ర సాయుధ పోలీసు బలగాల పాత్ర కీలకమని పేర్కొన్నారు. ఇటీవల పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికలు ఒక్క ప్రాణనష్టం కూడా లేకుండా పూర్తికావడంలో భద్రతా బలగాలు విశేష కృషి చేశాయని చెప్పారు.

భారత పోలీసు వ్యవస్థకు 2026 అత్యంత ప్రాధాన్యమైన సంవత్సరమని, మార్చి 31 నాటికి దేశం నక్సలిజం నుంచి విముక్తి సాధించిందని అమిత్ షా పేర్కొన్నారు. నక్సలిజం కారణంగా 1981 నుంచి 2026 మార్చి వరకు 3,600 మందికి పైగా భద్రతా సిబ్బంది, దాదాపు 13,700 మంది అమాయక పౌరులు ప్రాణాలు కోల్పోయారని తెలిపారు. అభివృద్ధి బాటలో ముందుకు సాగుతున్న ప్రాంతాల పురోగతికి అమరవీరుల త్యాగాలే పునాదని అన్నారు. సీఆర్‌పీఎఫ్, కోబ్రా బెటాలియన్, ఛత్తీస్‌గఢ్ పోలీసుల ధైర్యసాహసాలను ప్రశంసించారు.

దశాబ్దాలుగా అంతర్గత భద్రతకు సవాళ్లుగా నిలిచిన కశ్మీర్, ఈశాన్య ప్రాంతం, వామపక్ష తీవ్రవాద ప్రభావిత ప్రాంతాల్లో ఇప్పుడు శాంతి నెలకొని, అభివృద్ధికి అనుకూల వాతావరణం ఏర్పడిందని చెప్పారు. అయితే దేశం ఎదుట ఇంకా సవాళ్లు ఉన్నాయని, మాదకద్రవ్యాల వినియోగం, అక్రమ రవాణాను



అరికట్టేందుకు సమన్వయంతో ముందుకు సాగాలని సూచించారు. మాదకద్రవ్యాలు యువత భవిష్యత్తును దెబ్బతీయడంతోపాటు ఆర్థిక వ్యవస్థపై భారం మోపుతున్నాయని, దేశ వ్యతిరేక కార్యకలాపాలకు నిధులు సమకూర్చే మార్గంగా మారుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.

1959 అక్టోబర్ 21న లడఖ్‌లోని హాట్ స్ప్రింగ్స్ ప్రాంతంలో చైనా సైనికుల దాడిని ప్రతిఘటిస్తూ పది మంది సీఆర్‌పీఎఫ్ సిబ్బంది ప్రాణత్యాగం చేశారని గుర్తుచేశారు. వారి స్మరణార్థం ఏటా పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రధాని మోదీ 2018లో ప్రారంభించిన జాతీయ పోలీసు స్మారకం, విధుల్లో ప్రాణాలర్పించిన 36,852 మంది పోలీసుల సేవలకు నివాళులర్పించే పవిత్ర ప్రదేశంగా నిలిచిందని పేర్కొన్నారు.

బైక్ ర్యాలీలో వివిధ రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు, కేంద్ర సాయుధ పోలీసు బలగాలు, ఇతర కేంద్ర పోలీసు సంస్థలకు చెందిన సుమారు 90 మంది రైడర్లు పాల్గొంటున్నారు. మాదకద్రవ్యాల వ్యతిరేక సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్తూ గుజరాత్‌లోని ఏక్తా నగర్‌కు చేరుకుని 'ఏక్తా పరేడ్--2026'లో పాల్గొననున్నారు. కార్యక్రమంలో ఎంపీలు కృష్ణప్రసాద్ తెన్నేటి, రాజీవ్ కుమార్, కేంద్ర హోం కార్యదర్శి గోవింద్ మోహన్, ఐబీ డైరెక్టర్ మహేశ్ దీక్షిత్, ఐటీబీపీ డైరెక్టర్ జనరల్ శత్రుజీత్ కపూర్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక కష్టాలను అధిగమించి.. అధ్యాపక వృత్తే లక్ష్యంగా

హనుమకొండ పరిశోధక విద్యార్థికి అండగా ఎన్ఎఫ్ఎస్సీ ఫెలోషిప్

హనుమకొండ, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 21:

ఉన్నత విద్యను కొనసాగించాలనే పట్టుదలకు ఆర్థిక సహాయం తోడైతే లక్ష్యసాధనకు మార్గం సుగమమవుతుందని హనుమకొండ జిల్లాకు చెందిన పరిశోధక విద్యార్థి అర్జున్ కుమార్ (పేరు మార్చారు) ప్రయాణం చాటుతోంది. షెడ్యూల్డ్ కులాల విద్యార్థుల జాతీయ ఫెలోషిప్ (ఎన్ఎఫ్ఎస్సీ) పథకం ద్వారా అందుతున్న సాయం ఆయన పీహెచ్‌డీ పరిశోధనను కొనసాగించేందుకు అండగా నిలుస్తోంది.

ఆర్థికంగా వెనుకబడిన కుటుంబానికి చెందిన అర్జున్ కుమార్ ఉన్నత విద్యాభ్యాసంలో ఆర్థిక, సామాజిక అవరోధాలను ఎదుర్కొన్నారు. పరిమిత వనరులతో చదువు, పరిశోధన ఖర్చులను భరించడం కష్టంగా మారింది. అయినప్పటికీ పీహెచ్‌డీ పూర్తి చేసి ప్రొఫెసర్ కావాలనే లక్ష్యంతో ముందుకు సాగారు.

2022లో ఎన్ఎఫ్ఎస్సీ పథకం కింద సహాయం అందడం ప్రారంభమైనప్పటి నుంచి ఆయన పరిస్థితుల్లో మార్పు వచ్చింది. ఫెలోషిప్‌తోపాటు పరిశోధన అనుబంధ ఖర్చులకు అందిన సాయం ఆర్థిక ఒత్తిడిని తగ్గించింది. చదువు మధ్యలో నిలిచిపోయే పరిస్థితిని అధిగమించి పరిశోధనపై దృష్టి సారించేందుకు తోడ్పడింది.

పీహెచ్‌డీ కొనసాగిస్తూనే కుటుంబ అవసరాలకు కూడా కొంత అండగా నిలవగలుగుతున్నారు. ఈ సహాయం ఆర్థిక స్థిరత్వంతోపాటు ఉన్నత విద్యను కొనసాగించగలననే ఆత్మవిశ్వాసాన్ని పెంచింది.ప్రస్తుతం ప్రొఫెసర్ కావాలనే ఆశయంతో అర్జున్ కుమార్ పరిశోధన కొనసాగిస్తున్నారు. ఆర్థిక ఇబ్బందులతో ఉన్న విద్యార్థులకు నిరంతర విద్యా సహాయం అందించడం ఉన్నత విద్య, పరిశోధన అవకాశాలను విస్తరించడంలో ఎంత అవసరమో ఆయన అనుభవం తెలియజేస్తోంది.

ట్రైనెట్ తెలంగాణ న్యూస్
నిజం • బాధ్యత • నిబద్ధత
తెలుగు దిన పత్రిక

సాంస్కృతికం
మన సంస్కృతి.. మన గర్వం..

11
గురువారం అక్టోబర్ 22, 2026
www.trinetnews.com

ముంబైలో రేపటి నుంచి 'ఇండియా కెమ్--2026'

ప్రారంభించనున్న కేంద్ర మంత్రి జేపీ నడ్డా
భాగస్వామ్య దేశంగా జపాన్.. 100కు పైగా దేశాల నుంచి ప్రతినిధులు

న్యూఢిల్లీ, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 21:

రసాయన, పెట్రోరసాయన రంగాల్లో భారత పారిశ్రామిక సామర్థ్యాన్ని ప్రపంచానికి చాటేలా 14వ 'ఇండియా కెమ్--2026' సదస్సు, అంతర్జాతీయ ప్రదర్శన ముంబైలో జరగనుంది. అక్టోబర్ 22 నుంచి 24 వరకు నెస్కోలోని బాంబే ఎగ్జిబిషన్ సెంటర్‌లో నిర్వహించే ఈ కార్యక్రమాన్ని కేంద్ర రసాయనాలు, ఎరువులు, ఆరోగ్య--కుటుంబ సంక్షేమ శాఖల మంత్రి జేపీ నడ్డా గురువారం ప్రారంభించనున్నారు. కేంద్ర సహాయ మంత్రి అనుప్రియ పటేల్ హాజరుకానున్నారు.కేంద్ర రసాయనాలు, పెట్రోరసాయనాల విభాగం, భారత వాణిజ్య--పరిశ్రమల సమాఖ్య (ఫిక్కీ) సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాయి. 'అడ్వాంటేజ్ భారత్: అభివృద్ధి చెందుతున్న ప్రపంచ రసాయన పరిశ్రమల కేంద్రం' ఇతివృత్తంతో జరిగే సదస్సులో విధాన నిర్ణేతలు, అంతర్జాతీయ పారిశ్రామికవేత్తలు, పెట్టుబడిదారులు, పరిశోధకులు, సాంకేతిక నిపుణులు పాల్గొననున్నారు. మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఒడిశా ముఖ్యమంత్రులతోపాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఉన్నతాధికారులు హాజరుకానున్నారు.ఈ ఏడాది జపాన్ భాగస్వామ్య దేశంగా వ్యవహరించనుంది. అమెరికా, కెనడా, బ్రిటన్, యూరోపియన్ యూనియన్ దేశాలు, వియత్నాం, కొరియా, ఆసియాన్ దేశాలు సహా 100కు పైగా దేశాల నుంచి భాగస్వామ్యం



ఉంటుందని నిర్వాహకులు అంచనా వేస్తున్నారు. దేశవిదేశాలకు చెందిన 200కు పైగా ప్రదర్శనదారులు, 8 వేల మందికి పైగా వ్యాపార సందర్శకులు పాల్గొనే అవకాశం ఉంది. గ్లోబల్ సీఈవోల ఫోరంలో 50 మందికి పైగా ప్రముఖ సంస్థల సారథులు పాల్గొననున్నారు.రసాయన ఉత్పత్తిలో భారత్ ప్రపంచంలో ఆరో స్థానంలో, ఆసియాలో నాలుగో స్థానంలో ఉంది. దేశ రసాయన పరిశ్రమ విలువ 2030 నాటికి 300 బిలియన్ అమెరికన్ డాలర్లకు, 2040 నాటికి ఒక ట్రిలియన్ డాలర్లకు చేరుతుందని అంచనా. పెరుగుతున్న దేశీయ డిమాండ్, ఎగుమతి అవకాశాలు, నైపుణ్యం కలిగిన మానవ వనరులు, ప్రభుత్వ ప్రోత్సాహక చర్యలు ఈ రంగం విస్తరణకు దోహదపడుతున్నాయి.ప్రదర్శనలో ప్రత్యేక రసాయనాలు, వ్యవసాయ రసాయనాలు, ఎరువులు, ఔషధ తయారీ ముడిపదార్థాలు, రంగులు, నీటి శుద్ధి రసాయనాలు, పర్యావరణహిత ఉత్పత్తులను ప్రదర్శించనున్నారు. పెట్రోరసాయన విభాగంలో పాలిమర్లు, ఇంజనీరింగ్ ప్లాస్టిక్స్, సింథటిక్ ఫైబర్లు, పునర్వినియోగ ఉత్పత్తులు, వాహన--విమానయాన--ఎలక్ట్రానిక్స్ రంగాలకు ఉపయోగపడే అధునాతన పదార్థాలు అందుబాటులో ఉండనున్నాయి. ఆటోమేషన్, రోబోటిక్స్, కృత్రిమ మేధ ఆధారిత పరిష్కారాలు, కాలుష్య నియంత్రణ వ్యవస్థలు ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నాయి.ఆంధ్రప్రదేశ్, గుజరాత్, ఒడిశా, తమిళనాడు, మధ్యప్రదేశ్, రాజస్థాన్, మహారాష్ట్ర రాష్ట్రాలు తమ పారిశ్రామిక సామర్థ్యాలు, పెట్టుబడి అవకాశాలను వివరించనున్నాయి. పెట్రోలియం, రసాయనాలు, పెట్రోరసాయనాల పెట్టుబడి ప్రాంతాలు, కెమికల్ పార్కుల్లో పెట్టుబడులకు ఈ వేదిక ప్రాధాన్యం ఇవ్వనుంది.సాంకేతిక పరిజ్ఞాన బదిలీ, సంయుక్త వ్యాపారాలు, పరిశోధన--తయారీ ఒప్పందాలు, హరిత సాంకేతికత, రీసైక్లింగ్, అంకుర సంస్థల అభివృద్ధికి సదస్సు అవకాశాలు కల్పించనుంది. గత 2024 ఎడిషన్‌లో 72 దేశాలు పాల్గొనగా, ఈసారి అంతర్జాతీయ భాగస్వామ్యాన్ని మరింత విస్తరించి, ప్రపంచ రసాయన పరిశ్రమలో భారత్ స్థానాన్ని బలోపేతం చేయడమే లక్ష్యంగా నిర్వాహకులు ఏర్పాట్లు చేస్తున్నారు.

స్వచ్ఛతలో డేర్--ఐసీఏఆర్ ముందడుగు

దాదాపు 4 వేల పరిశుభ్రత కార్యక్రమాలు
సుమారు 1.3 లక్షల చదరపు అడుగుల స్థలం వినియోగంలోకి

న్యూఢిల్లీ, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 21:

స్వచ్ఛత ప్రత్యేక ప్రచారం--6.0లో భాగంగా వ్యవసాయ పరిశోధన, విద్యా విభాగం (డేర్),



భారత వ్యవసాయ పరిశోధనా మండలి (ఐసీఏఆర్) ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా దాదాపు నాలుగు వేల పరిశుభ్రత కార్యక్రమాలు చేపట్టారు. ఈ చర్యల ద్వారా సుమారు 1.3 లక్షల చదరపు అడుగుల స్థలాన్ని ఖాళీ చేసి, వినియోగానికి అందుబాటులోకి తీసుకొచ్చారు.అక్టోబర్ 2 నుంచి 31 వరకు నిర్వహిస్తున్న ఈ ప్రత్యేక ప్రచారంలో ఐసీఏఆర్‌తోపాటు దాని పరిధిలోని 114 సంస్థలు, ప్రాంతీయ కేంద్రాలు, వ్యవసాయ సాంకేతిక అనువర్తన పరిశోధనా సంస్థలు, కృషి విజ్ఞాన కేంద్రాలు పాల్గొంటున్నాయి. కార్యాలయాల పరిశుభ్రత, వ్యర్థాల నిర్వహణ, సుస్థిర పద్ధతుల ప్రోత్సాహానికి ప్రాధాన్యం ఇస్తున్నాయి.గాంధీ జయంతిని పురస్కరించుకుని అక్టోబర్ 2న దేశవ్యాప్తంగా సంస్థ కార్యాలయాల్లో పరిశుభ్రత కార్యక్రమాలతో ప్రచారాన్ని ప్రారంభించారు. న్యూఢిల్లీలోని పూసా జాతీయ వ్యవసాయ విజ్ఞాన సముదాయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఐసీఏఆర్ ప్రధాన కార్యాలయ అధికారులు పాల్గొన్నారు. మహాత్మాగాంధీకి పుష్పాంజలి ఘటించారు.పరిశుభ్రమైన పని ప్రదేశాలను తీర్చిదిద్దడం, ప్రజల భాగస్వామ్యాన్ని పెంచడం, నిరంతర పరిశుభ్రతను అలవాటుగా మార్చడం లక్ష్యంగా ఈ ప్రచారం కొనసాగుతోంది.

శాంతిభద్రతలే అభివృద్ధికి పునాది..
పోలీసింగ్‌లో టెక్నాలజీకి పెద్దపీట: సీఎం చంద్రబాబు

అమరావతి, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 21:

శాంతిభద్రతలు, అభివృద్ధి, ఉపాధి, ప్రజల సుఖసంతోషాలు ఒకదానితో ఒకటి ముడిపడి ఉన్నాయని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. భద్రతపై నమ్మకం ఉన్నచోటే పెట్టుబడులు వస్తాయని, పరిశ్రమలు ఏర్పాటవుతాయని, యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని స్పష్టం చేశారు. శాంతిభద్రతల పరిరక్షణకు తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు.

పోలీసు అమరవీరుల సంస్మరణ దినం సందర్భంగా అమరావతిలో నిర్వహించిన కార్యక్రమంలో సీఎం చంద్రబాబు పాల్గొని, విధి నిర్వహణలో ప్రాణాలు అర్పించిన పోలీసు అమరవీరులకు నివాళులర్పించారు. అనంతరం చంద్రబాబు మాట్లాడుతూ ప్రజల రక్షణ కోసం ప్రాణాలను సైతం త్యాగం చేసిన పోలీసుల సేవలను కొనియాడారు.

పోలీసు వృత్తి ఎంతో గొప్పది

మాతృభూమి రక్షణ, ప్రజల భద్రత కోసం ప్రాణత్యాగం చేసిన వారిని గౌరవించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యతని చంద్రబాబు పేర్కొన్నారు. 1959 అక్టోబర్ 21న లడఖ్‌లో చైనా సైనికుల దాడిని తిప్పికొడుతూ పది మంది పోలీసులు వీరమరణం పొందారని, వారి త్యాగానికి గుర్తుగా ప్రతి ఏడాది అక్టోబర్ 21న పోలీసు అమరవీరుల సంస్మరణ దినాన్ని నిర్వహిస్తున్నామని గుర్తుచేశారు. ఖాకీ అంటే బాధ్యత.. పోలీసు అంటే భరోసా అని అభివర్ణించారు. ప్రమాదం జరిగినా, నేరం చోటుచేసుకున్నా ముందుగా గుర్తుకొచ్చేది పోలీసులేనని అన్నారు. ఎల్లప్పుడూ విధుల్లో ఉంటూ ప్రజల కోసం సేవలందించే విభాగం పోలీసు శాఖ అని పేర్కొన్నారు. దుర్గగుడి శరన్నవరాత్రులు, విజయవాడ ఉత్సవ్ వంటి కార్యక్రమాల నిర్వహణ నుంచి వీఐపీల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణ వరకు పోలీసుల పాత్ర కీలకమని చెప్పారు. ప్రజల ఇళ్లలో పండుగ వెలుగులు నింపేందుకు పోలీసులు తమ కుటుంబాల పండుగలకు దూరంగా ఉండాల్సి వస్తోందని పేర్కొన్నారు. అమరులైన పోలీసుల త్యాగాలను స్మరించుకోవడం కేవలం సానుభూతి కాదని, అది సమాజ బాధ్యతని స్పష్టం చేశారు.

ఏపీ పోలీసులకు ప్రత్యేక గుర్తింపు

క్లిష్ట పరిస్థితులను ఎదుర్కోవడంలో, నేరాలను ఛేదించడంలో ఆంధ్రప్రదేశ్ పోలీసులకు మంచి ట్రాక్ రికార్డు ఉందని సీఎం అన్నారు. గతంలో ఫ్యాక్షన్‌ను నియంత్రించడం, తీవ్రవాదాన్ని ఎదుర్కోవడం, మత కలహాలను అరికట్టడంలో పలువురు



అధికారులు, సిబ్బంది అసాధారణ ధైర్యసాహసాలు ప్రదర్శించారని గుర్తుచేశారు.

ఇటీవల ఏపీ కౌంటర్ ఇంటెలిజెన్స్ విభాగం దేశ రక్షణకు భంగం కలిగించే కుట్రలను ఛేదించిందని తెలిపారు. ఈ చర్యలతో ఏపీ పోలీసుల ప్రతిష్ట మరింత పెరిగిందని, దేశ భద్రతలో కీలకంగా వ్యవహరించిన పోలీసు సిబ్బందిని అభినందించారు.

పోలీసింగ్‌లో మానవత్వం ముఖ్యం

పోలీసు విధుల్లో ధైర్యం ఎంత అవసరమో మానవత్వం కూడా అంతే అవసరమని చంద్రబాబు అన్నారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి వ్యక్తి తన సమస్యకు పరిష్కారం లభిస్తుందనే ఆశతో వస్తారని, కొందరు భయంతో, మరికొందరు కన్నీళ్లతో వస్తారని పేర్కొన్నారు. వారి సమస్యలను మానవత్వంతో పరిష్కరించాలని సూచించారు. పోలీసు యూనిఫాం బాధితులకు అభయాన్ని ఇవ్వాలని, పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి ఒక్కరికీ గౌరవం దక్కాలని అన్నారు. పోలీసుల తక్షణ స్పందన ప్రజల్లో నమ్మకాన్ని పెంచాలని, ప్రతి చర్య పోలీసు శాఖ ప్రతిష్టను ఇనుమడింపజేసేలా ఉండాలని సూచించారు. నేరస్థుడికి ఖాకీని చూస్తే భయం కలగాలని, బాధితుడికి పోలీసులంటే నమ్మకం ఏర్పడాలని స్పష్టం చేశారు.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

నేరాలు చేసే పద్ధతులు మారుతున్న నేపథ్యంలో దర్యాప్తు



విధానాలు కూడా మారాలని సీఎం సూచించారు. ఒక్క ఫోన్ కాల్, ఒక్క లింక్ లేదా ఒక్క మెసేజ్‌తో జీవితాంతం కష్టపడి సంపాదించిన డబ్బును సైబర్ నేరగాళ్లు దోచుకుంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. చదువుకున్నవారు సైతం సైబర్ మోసాల బారిన పడుతున్నారని పేర్కొంటూ, ఇలాంటి నేరాలను అరికట్టేందుకు పోలీసులు ఆధునిక దర్యాప్తు పద్ధతులను అనుసరించాలని అన్నారు.

రాజకీయ ముసుగులో జరిగే నేరాలను సహించకూడదని, రాజకీయాలు నేరస్థులకు రక్షణ కల్పించకూడదని స్పష్టం చేశారు. ప్రజలను ఇబ్బందులకు గురిచేసే రౌడీలపై కఠినంగా వ్యవహరించాలని, సోషల్ సైకోలుగా మారి సమాజంలో అలజడి సృష్టించే వారిని ఉపేక్షించకూడదని పోలీసులకు సూచించారు.

ఏపీ పోలీస్ అంటే టెక్నాలజీలో టాప్ కావాలి

నేరాన్ని ఛేదించడం పోలీసుల సమర్థతకు నిదర్శనమైతే, నేరం జరగకుండా నివారించడం అత్యుత్తమ పోలీసింగ్‌కు గుర్తింపు అని చంద్రబాబు పేర్కొన్నారు. నేరాల నియంత్రణలో సాంకేతిక పరిజ్ఞానాన్ని విస్తృతంగా వినియోగించుకోవాలని సూచించారు. సీసీ కెమెరాలు నేరాల దృశ్యాలను గుర్తించేందుకు ఉపయోగపడతాయని, డేటా విశ్లేషణ ద్వారా నేరాల వెనుక ఉన్న వాస్తవాలను తెలుసుకోవచ్చని చెప్పారు. డ్రోన్లు పోలీసుల నిఘా పరిధిని పెంచుతాయని, కృత్రిమ మేధ (ఏఐ) ఆధారిత విశ్లేషణ దర్యాప్తు సామర్థ్యాన్ని మెరుగుపరుస్తుందని వివరించారు. దేశవ్యాప్తంగా 'ఏపీ పోలీస్ అంటే టెక్నాలజీలో టాప్' అనే గుర్తింపు రావాలని చంద్రబాబు ఆకాంక్షించారు. ప్రజలకు మెరుగైన భద్రత కల్పిస్తూ, ఆధునిక సాంకేతికతను వినియోగించుకుని నేరాల నివారణకు పోలీసులు మరింత సమర్థంగా పనిచేయాలని పిలుపునిచ్చారు.

ఆర్ఎస్ఎస్‌పై రాహుల్ తీవ్ర వ్యాఖ్యలు.



న్యూ ఢిల్లీ, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 21:

రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్)పై కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ తీవ్ర విమర్శలు చేశారు. ఆర్ఎస్ఎస్ అనేది కేవలం పురుషులతో కూడిన రాజ్యాంగ వ్యతిరేక సంస్థ అని ఆరోపించారు. మహిళలను పురుషుల ఆస్తిగా భావిస్తుందని విమర్శించారు. ఈ వ్యాఖ్యలపై బీజేపీ నేతలు స్పందించారు. రాహుల్ గాంధీకి సరైన అవగాహన లేదని, ఆయన వ్యాఖ్యలు పిల్లచేష్టలను తలపిస్తున్నాయని విమర్శించారు. ఆర్ ఎస్ఎస్‌ను విమర్శిస్తూ రాహుల్ గాంధీ మంగళవారం ఎక్స్‌లో ఓ పోస్ట్ చేశారు. 'ఆర్ఎస్ఎస్ అనేది మహిళలను పురుషుల ఆస్తిగా భావిస్తుంది. పూర్తిగా పురుషులతో కూడిన రాజ్యాంగ వ్యతిరేక సంస్థ. నేను శివ శక్తిని నమ్ముతాను. అందుకే ఆర్ఎస్ఎస్‌తో పోరాడటం నాకు ఎంతో ఆనందాన్ని ఇస్తుంది. మరో విషయం ఏమిటంటే, ఆర్ఎస్ఎస్‌కు చెందిన చాలా మంది మహిళలు నా పక్షాన ఉన్నారు' అని రాహుల్ గాంధీ పేర్కొన్నారు.

సైన్యానికి అధునాతన రాడార్లు..
రూ.770 కోట్ల ఒప్పందం

యుద్ధ విమానాలు, సూక్ష్మ డ్రోన్ల గుర్తింపునకు మెరుగైన వ్యవస్థ

న్యూఢిల్లీ, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 21:

భారత సైన్యం కోసం మెరుగుపరిచిన తక్కువ ఎత్తు లక్ష్యాలను గుర్తించే తేలికపాటి రాడార్లను (ఎల్ఎల్ఎల్ఆర్--ఐ) కొనుగోలు చేసేందుకు రక్షణ మంత్రిత్వ శాఖ సుమారు రూ.770 కోట్ల ఒప్పందం కుదుర్చుకుంది. రక్షణ శాఖ కార్యదర్శి రాజేశ్ కుమార్ సింగ్ సమక్షంలో బుధవారం న్యూఢిల్లీలో భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ (బీఈఎల్)తో ఈ ఒప్పందంపై సంతకాలు జరిగాయి.



ఈ రాడార్ వ్యవస్థ యుద్ధ విమానాల పరిమాణంలోని లక్ష్యాలతోపాటు మినీ, మైక్రో డ్రోన్లను గుర్తించి, వాటి కదలికలను అనుసరించగలదు. గగనతల లక్ష్యాలకు ప్రాధాన్యక్రమం కేటాయించే అదనపు సామర్థ్యం కూడా కలిగి ఉంది. తద్వారా మానవరహిత వైమానిక వ్యవస్థల నుంచి ఎదురయ్యే ముప్పును సమర్థంగా ఎదుర్కొనేందుకు సైన్యానికి తోడ్పడనుంది.

'వికసిత్ భారత్--2047' లక్ష్యాలకు అనుగుణంగా చేపట్టిన ఈ కొనుగోలు గగనతల రక్షణ వ్యవస్థల దేశీయీకరణలో కీలక ముందడుగుగా నిలవనుంది. సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలతోపాటు దేశీయ రక్షణ తయారీ రంగానికి ప్రోత్సాహం అందించనుంది. స్వావలంబనతో, అంతర్జాతీయంగా పోటీపడగల బలమైన రక్షణ పరిశ్రమ నిర్మాణానికి దోహదపడనుంది.

గనుల పునర్వినియోగానికి 'సువికల్ప్' బాట


సీసీఓ సాధనానికి స్కోచ్ గోల్డ్ అవార్డు--2026
పర్యావరణ పునరుద్ధరణ, స్థానిక ఉపాధి అవకాశాలకు ప్రాధాన్యం

న్యూఢిల్లీ, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 21:

మూతపడిన బొగ్గు గనులను ఉత్పాదక ఆస్తులుగా మార్చేందుకు కోల్ కంట్రోలర్ ఆర్గనైజేషన్ (సీసీఓ) అభివృద్ధి చేసిన 'సువికల్ప్' సాధనానికి జాతీయ స్థాయి గుర్తింపు లభించింది. సమాచార ఆధారిత నిర్ణయాలతో నిర్వహణ సామర్థ్యాన్ని మెరుగుపరిచే విభాగంలో ఈ సాధనం సెప్టెంబర్ 26న స్కోచ్ గోల్డ్ అవార్డు--2026 అందుకుంది.

కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ పరిధిలోని సీసీఓ శాస్త్రీయ పద్ధతుల్లో గనుల మూసివేత, తవ్వకాల అనంతరం భూముల సుస్థిర పునర్వినియోగానికి చర్యలు చేపడుతోంది. ఇందులో భాగంగా సొంతంగా రూపొందించిన 'సువికల్ప్' ద్వారా ఆయా గనులకు అనువైన పునర్వినియోగ ప్రాజెక్టులను ఎంపిక చేసుకునే అవకాశం కల్పిస్తోంది. సాంకేతిక, పర్యావరణ, సామాజిక, ఆర్థిక ప్రమాణాల ఆధారంగా ప్రాజెక్టులను విశ్లేషించి, వాటికి ప్రాధాన్య క్రమాన్ని నిర్ధారిస్తుంది.

ప్రాజెక్టు ఎంపిక అనంతరం దాని అమలుకు 'ప్రిజమ్' నమూనా మార్గదర్శకత్వం అందిస్తుంది. ప్రాజెక్టు ఆలోచనలు,



అమలు విధానాలు, విజయవంతమైన ఉదాహరణలు, నమూనా సమగ్ర ప్రాజెక్టు నివేదికలు, టెండర్ పత్రాలతోపాటు సంబంధిత రంగాల్లో పనిచేస్తున్న సంస్థల సమాచారాన్ని అందుబాటులో ఉంచుతుంది.

గనుల మూసివేత, పునర్వినియోగంపై అవగాహన పెంచేందుకు సీసీఓ 'సువికల్ప్ సంవాద్' పేరిట జాతీయ వెబినార్ సిరీస్‌ను కూడా నిర్వహించింది. మొత్తం 12 అంశాలపై జరిగిన ఈ సదస్సుల్లో బొగ్గు సంస్థలు, ప్రభుత్వ అధికారులు, సాంకేతిక నిపుణులు, విద్యాసంస్థలు, ఇతర భాగస్వాములు పాల్గొన్నారు.

స్థానిక ప్రజల భాగస్వామ్యం, పర్యాటక అభివృద్ధి, జీవనోపాధి అవకాశాలు, నిధుల సమీకరణ, ప్రాజెక్టు నిర్వహణ విభాగాల ఏర్పాటు, నిరుపయోగంగా ఉన్న గని ఖాళీ ప్రదేశాల వినూత్న వినియోగం తదితర అంశాలపై చర్చించారు. గనుల పరివర్తనకు సంబంధించిన జాతీయ, అంతర్జాతీయ అనుభవాలను పంచుకున్నారు.

గనుల మూసివేతను కేవలం నిబంధనల అమలుకే పరిమితం చేయకుండా పర్యావరణ పునరుద్ధరణ, ఉపాధి కల్పన, స్థానిక సమాజ అభివృద్ధి, ప్రత్యామ్నాయ ఆర్థిక కార్యకలాపాల విస్తరణకు అనుసంధానించేందుకు ఈ కార్యక్రమాలు తోడ్పడుతున్నాయి. మూతపడిన బొగ్గు గనులను ఉపయోగకరమైన ఆస్తులుగా తీర్చిదిద్ది, ఆయా ప్రాంతాల్లో సుస్థిర అభివృద్ధిని సాధించాలన్న బొగ్గు మంత్రిత్వ శాఖ లక్ష్యానికి ఇవి దోహదపడుతున్నాయి.

ట్రైనెట్ తెలంగాణ న్యూస్
నిజం • బాధ్యత • నిబద్ధత
తెలుగు దిన పత్రిక

సాంస్కృతికం
మన సంస్కృతి.. మన గర్వం..

12
గురువారం అక్టోబర్ 22, 2026
www.trinetnews.com

అలరించిన 'సంకీర్తన స్వర సమ్మేళనం'







హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 21:

మీనాక్షి గ్రూప్ ఆబాలగోపాలం ఆధ్వర్యంలో 'సంకీర్తన స్వర సమ్మేళనం చిక్కడపల్లిలోని శ్రీ త్యాగరాయ గానసభ కళా సుబ్బారావు కళావేదికలో నిర్వహించారు .

కార్యక్రమంలో అమృత మహాభాష్యం మ్యూజిక్ అకాడమీ (అమ్మ), ఆబాలగోపాలం గాయనీ, గాయకులు పాల్గొని సంకీర్తనలు ఆలపించారు. గాయని, సంగీత దర్శకురాలు అమృత మహాభాష్యంతో పాటు బాల, యువ కళాకారులు గాన ప్రదర్శనలు ఇచ్చారు. వేద ప్రణవ్, వేద కార్తికేయ, అన్న జేష్ణ, నిత్య శ్రీహిత, పి. కార్తికేయ అభిరామ్, విశాల్ ఆర్యన్ బూరెల, సాన్వి, వైష్ణవి ప్రార్థన, గాయత్రి, వైష్ణవి, లహరి, శ్రీనిధి, సారన్యక్షిత, ఎ.వి. అశ్మిత రెడ్డి, ఎన్. జైత్ర, వి. మనస్విని పాల్గొన్నారు. కీబోర్డ కె. రాజేశ్వరరావు, తబలాపై సూర జగన్నత్తు రెడ్డి వాద్య సహకారం అందించారు. జి. శ్రీనివాస్ కుమార్ వ్యాఖ్యాతగా వ్యవహరించారు. మీనాక్షి గ్రూప్ ఆబాలగోపాలం వ్యవస్థాపకురాలు తనికెళ్ల సూర్య మీనాక్షి సమన్వయం చేశారు.

ఆకట్టుకున్న నాట్యభారతి కూచిపూడి నృత్య ప్రదర్శనలు





ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 21:

దసరా నవరాత్రి ఉత్సవాల సందర్భంగా శ్రీ నరసింహ కూచిపూడి నాట్యభారతి ఆధ్వర్యంలో నిర్వహించిన సంప్రదాయ నృత్య ప్రదర్శనలు ప్రేక్షకులను అలరించాయి. కళాకారులు 'శ్రీనృసింహ' కూచిపూడి రూపకంతోపాటు శ్లోకాలు, వివిధ నాట్యాంశాలను ప్రదర్శించి ఆకట్టుకున్నారు.

కార్యక్రమంలో వాణిలక్ష్మి గణపతి, మహాగణపతిం, నటేశ కౌత్వం, జయము జయము, ఎంత మాత్రమున, జయ జనార్దన, గజనాయకాయ (బ్రహ్మాంజలి), నృత్యతి తదితర అంశాల్లో విద్యార్థులు తమ నాట్య ప్రతిభను చాటారు. 'ప్రహ్లాద పట్టాభిషేకం' (కొలువైతివరంగసాయి), తిల్లాన ప్రదర్శనలతోపాటు 'మహిషాసుర మర్దిని' నృత్యనాటిక ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది.

కార్యక్రమానికి జొన్నాడ, సిద్ధప్ప, బాబులాల్, లక్ష్మణ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. నృత్య ప్రదర్శనల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించారు. అనంతరం కళాకారులకు ప్రశంసాపత్రాలు, జ్ఞాపికలు అందజేశారు.

ఘనంగా సిందూర్ ఖేలా వేడుకలు బెంగాలీ కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సందడి

హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 20:

బెంగాలీ కల్చరల్ అసోసియేషన్ (బీసీఏ) హైదరాబాద్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 53వ సార్వజనిన్ దుర్గాపూజ ఉత్సవాల్లో భాగంగా విజయదశమి సందర్భంగా సిందూర్ ఖేలా వేడుకలను సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. బెంగాలీ మహిళలతోపాటు నగరంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు.

సంప్రదాయ దుస్తుల్లో హాజరైన మహిళలు అమ్మవారికి సింధూరం, తమలపాకులు, మిఠాయిలు సమర్పించారు. అనంతరం ఒకరికొకరు సింధూరం పూసుకుంటూ, మిఠాయిలు పంచుకుంటూ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, సిరిసంపదలు కలగాలని ఆకాంక్షించారు. మహిళల ఆనందోత్సాహాలు, ఆత్మీయ పలకరింపులతో వేడుకల ప్రాంగణం సందడిగా మారింది.

బీసీఏ అధ్యక్షుడు సంజయ్ పాన్ మాట్లాడుతూ, వేడుకల్లో పాల్గొనే మహిళా భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. బీసీఏ అసిస్టెంట్ జనరల్ సెక్రటరీ, పీఆర్వో డాక్టర్ త్రిషితా ముఖర్జీ మాట్లాడుతూ, ఆరు రోజుల దుర్గాపూజ ఉత్సవాల్లో సిందూర్ ఖేలా ప్రత్యేకమైన, భావోద్వేగాలతో కూడిన సంప్రదాయమని పేర్కొన్నారు. బెంగాలీ సంస్కృతి గొప్పతనానికి ఈ వేడుక ప్రతీకగా నిలుస్తుందన్నారు. అమ్మవారు తన దివ్యధామానికి తిరిగి వెళ్తున్నారనే బాధ ఉన్నప్పటికీ, వచ్చే ఏడాది మళ్లీ వస్తారనే విశ్వాసంతో వీడ్కోలు పలుకుతామని తెలిపారు.



బీసీఏ సీనియర్ సభ్యుడు రంజిత్ పాల్ మాట్లాడుతూ, సుదీర్ఘకాలంగా దుర్గాపూజ ఉత్సవాలను నిర్వహిస్తున్న సంస్థల్లో బీసీఏ ఒకటని చెప్పారు. తమ పండల్‌కు వచ్చే మహిళలు, భక్తులకు అమ్మవారి దర్శనంతోపాటు సిందూర్ ఖేలా సంప్రదాయంలో పాల్గొనే అవకాశం కల్పిస్తున్నామని వివరించారు.

చుక్కా రామయ్య డాక్యుమెంటరీ డాక్యుమెంటరీ ని ప్రారంభించిన కేవి రమణ చారి




హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్ అక్టోబర్ 22:

టి.వి. చక్రం డాక్యుమెంటరీల నిర్మాణంలో పేరుప్రఖ్యాతి గాంచిన "కిన్నెర చరిత్ర" ప్రముఖ విద్యావేత్త, ఐ.ఐ.టి. విద్యార్థుల శిక్షణా నిపుణులు, 102 సంవత్సరాల వయోవృద్ధులు చుక్కా రామయ్య డాక్యుమెంటరీ చిత్ర నిర్మాణాన్ని ప్రభుత్వ విశ్రాంత సలహాదారు, రిటైర్డ్ ఐ.ఏ.ఎస్ కె.వి. రమణగారు ప్రారంభోత్సవం చేశారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రామయ్య విశిష్ట గుణాలను, విద్యార్థులకు అందించిన కృషిని వివరించారు. ఐఐటి విద్యార్థులకు శిక్షణ ఇవ్వడంలో రామయ్య చూపిన ప్రతిభను కొనియాడారు. రామయ్య పిలువబడే బోధనా రాముడు అనే పేరుకు తగ్గట్లుగా స్వయంకృషి, వ్యక్తిత్వ వికాసము, పట్టుదలతో ఉన్నతంగా ఎదగటం చుక్కా రామయ్య ప్రస్థానం చెబుతుందని ప్రశంసించారు. కిన్నెర చరిత్ర చలన చిత్రం మద్దాళి రఘురాం నిర్మిస్తున్న ఈ డాక్యుమెంటరీ చిత్రానికి ఆర్.డి.ఎం. సత్యనారాయణ నిర్మాణ సహకారం, విజయకుమార్ కెమెరా, ఎడిటింగ్, పి.వి. చలం దర్శకత్వం వహిస్తున్నారని పేర్కొన్నారు.



ప్రారంభ చిత్రీకరణ కార్యక్రమానికి కిన్నెర సభ్యులు విజయకుమార్, వెంకట్రావు, సుబ్బారావు, రాధాకృష్ణలతో పాటు రామయ్యగారి చిన్న కుమారుడు ఆచార్య చుక్కా పాల్గొన్నారు.

ట్రైనెట్ న్యూస్ ప్రత్యేక కథనం విమర్శ కుంగుబాటుగా మారకూడదు.



పరిశీలనగా మార్చుకో.. పరిహాసానికి లొంగిపోకు.

ఒక టూత్ పేస్ట్ తయారీ కంపెనీలో ఉద్యోగులతో ఒక సమావేశం జరిగింది. ఆ సమావేశం యొక్క ముఖ్య ఉద్దేశాన్ని ఆ ఉద్యోగుల యొక్క ఉన్నతాధికారి ఒకరు ఇలా వివరిస్తున్నారు. "మన కంపెనీ తయారు చేసే టూత్ పేస్ట్ జనాల్లోకి మరింతగా చేరవేర్చేలాగా కంపెనీ ఒక ప్రణాళిక రూపొందించింది. దాని ప్రకారం మీలో ప్రతి నలుగురు ఒక జట్టుగా ఏర్పడి, రేపు ఉదయం 8 గంటలకల్లా ప్రతి జట్టుకి అప్పగించిన ఊరికి చేరుకోవాలి. ఆ ఊరిలో వివిధ వయసుల వారిగా ప్రజలను కలిసి, మన కంపెనీ నుంచి తయారయ్యే టూత్ పేస్టులకు సంబంధించి వారికి సమాచారం ఉందా? అవి ఎప్పుడైనా వాడారా? అందులో వారికి నచ్చని అంశాలు ఏంటి? నచ్చిన అంశాలు ఏంటి? మన టూత్ పేస్ట్ నుండి ఇంకా ఎలాంటి మార్పులు వారు కోరుకుంటున్నారు? అనే సమాచారాన్ని సేకరించండి. ఆ సమాచారాన్ని అంతా రేపు ఉదయం తిరిగి ఆఫీసులో మనందరం కలిసి చర్చిద్దాం. ఆ చర్చల ద్వారా మనందరం కలిసి, ఒక నిర్ణయం తీసుకుందాం." అని చెప్పారు.

ఇది వినగానే ఉద్యోగులందరూ ఒకరితో ఒకరు గుసగుసలాడటం మొదలుపెట్టారు. వారు ఏం చర్చించుకుంటున్నారో అర్థం కాక ఆ ఉన్నతాధికారి "ఈ ప్రణాళిక పట్ల మీకేమైనా అభ్యంతరాలు ఉంటే నాతో చెప్పండి" అని అడిగారు.

వెంటనే ఆ ఉద్యోగుల నుండి ఉన్నతాధికారికి "ఉదయం 8 గంటలకే ఆ ఊరికి ఎలా చేరుకోగలుగుతాం?" అని ఒకరు, "మా టీంలో నలుగురేనా? ఐదుగురు ఉంటే బాగుండేదేమో కదా" అని ఒకరు, "మేము వెళ్లిన ఊరిలో మేము అడిగిన సమాచారం అక్కడున్న ప్రజలు ఇస్తారా? అసలు మమ్మల్ని నమ్ముతారా?" అని ఒకరు, "ఆ ఊర్లో సమాచారం అంతా సేకరించిన తర్వాత మరుసటి రోజు ఆఫీసుకి రావాలా? అలసిపోతామేమో ఒక రోజు ఎందుకు సెలవు ఇవ్వట్లేదు?" ఇలా ఒకరు చెప్తూ ఉంటే ఆ ఉన్నతాధికారి ఆశ్చర్యపోయాడు.

అసలు సమావేశం యొక్క ముఖ్య ఉద్దేశం కంపెనీ యొక్క ఉత్పత్తులను పెంచడం కానీ ఆ విషయం తప్ప ఇతరత్రా అన్ని విషయాల పట్ల ఉద్యోగులు చర్చించుకుంటున్నారు. ఇది గమనించి ఆ ఉన్నతాధికారి ఉద్యోగులతో ఇలా అన్నారు. "ఈ ప్రణాళికకు సంబంధించి విమర్శలు ఉన్న వారంతా చేతులు ఎత్తండి." అని. దాదాపుగా 80% మంది ఉద్యోగులు చేతులెత్తారు. "మీ విమర్శలతో పాటు, మరి మన కంపెనీ ఉత్పత్తుల వినియోగం పెరిగేలా ప్రణాళికలో ఏమేం మార్పులు బాగుంటుంది? అనే సలహా కూడా మిగతా ఉద్యోగులకి అర్థమయ్యేలా చెప్పగలిగిన వారు మాత్రమే చేతులెత్తండి" అని అడిగారు ఆ ఉన్నతాధికారి. రెండు నిమిషాల్లో అందరూ ఉద్యోగులు చేతులు కిందకి దించేశారు.

ఈ కథలో మనకు అర్థమయ్యేది ఏమిటి అంటే, తప్పులు వెతికి మరీ మనల్ని విమర్శించే వారు చాలా మంది మన చుట్టూనే ఉంటారు. క్రికెట్ ఆడే 11మంది ఎలా ఆడుతున్నారో, ఎలా ఆడితే మ్యాచ్ గెలిచేదో, ఎందువల్ల ఓడిపోయిందో చెప్పడానికి లక్షల మంది ఉంటారు. కానీ వాళ్ళు ఎవరూ కూడా ఆ 11 మందిలాగా నైపుణ్యంతో ఆడడానికి ముందుకు రారు. ఆ 11 మందికి ఆ విషయంలో సహాయం కూడా చేయరు. కేవలం విమర్శ చేస్తూ వెనకే ఉంటారు.

మనం ఒకసారి మన గ్రాడ్యుయేషన్(డిగ్రీ) సర్టిఫికెట్ ని పరిశీలిస్తే అందులో విశ్వవిద్యాలయానికి చెందిన ఒక ఉన్నతాధికారి సంతకం ఉంటుంది. అంటే మనం గ్రాడ్యుయేట్ చేసినట్టుగా ఆ ఉన్నతాధికారి ధ్రువీకరించినట్టు లెక్క. మనం గ్రాడ్యుయేషన్ పూర్తి చేసినట్టు ధ్రువీకరించిన వ్యక్తి మనకన్నా పై స్థాయి అధికారి అన్నట్టే కదా. మరి అలాంటప్పుడు మన ఆలోచన లేదా మనం చేసిన పని మంచిదా చెడ్డదా అని విమర్శ చేసే వ్యక్తి మాత్రం ఆలోచన పరంగా, వ్యక్తిత్వ పరంగా మనకంటే పై స్థాయి వ్యక్తి కానవసరం లేదా? ఎవరు పడితే వారు చేసే విమర్శను మనం ఎందుకు స్వీకరించాలి? అలాంటి విమర్శలు అన్నింటికీ నువ్వు స్పందించి, సమాధానం ఇవ్వడం మొదలుపెడితే, విమర్శలు ఇంకా వస్తూనే ఉంటాయి. నువ్వు సమాధానం చెప్తూనే ఉంటావు.

గురుత్వాకర్షణ శక్తికి లోనై స్వేచ్ఛగా కదిలే వస్తువు తనపై పడే వాయువు ఒత్తిడికి గనక లోనైతే ఆ వస్తువు దిశ, గమ్యం రెండూ మారిపోతాయి.

అలాగే ఒక లక్ష్యం (గురుత్వాకర్షణ శక్తి) కోసం ఒక ప్రణాళికతో ముందుకెళ్లే వ్యక్తి తన గురించి ఏ మాత్రం తెలియని లేదా తన గెలుపు సహించని ఇతరుల విమర్శలకు (వాయువు ఒత్తిడికి) లోనై బాధ పడితే, తన ప్రణాళికలో తడబడి, లక్ష్యానికి దూరమవుతాడు.

ఆ విమర్శలు అన్నిటిలో, నిజంగా నీ గురించి, నీ సామర్థ్యం గురించి తెలిసి, మనస్ఫూర్తిగా నీ బాగు కోరి, నువ్వు మార్చుకోవాల్సిన నీ ఆలోచన లేదా ప్రవర్తన గురించి చెప్పిన సద్విమర్శను మాత్రమే పరిగణలోకి తీసుకోవాలి. మిగతా విమర్శలు అన్నింటిని నువ్వు మనసుదాకా తీసుకుని బాధపడి నీ ఆత్మ విశ్వాసం కోల్పోకు. వాటిగురించే ఆలోచిస్తూ ఉంటే జీవితంలో ముందుకు వెళ్లలేవు.

నువ్వు పరుగులు సరిగ్గా తీయక మ్యాచ్ ఓడిపోయినప్పుడు నిన్ను విమర్శించిన నోళ్ళన్నీ, మరొక మ్యాచ్ లో నువ్వు చేసిన పరుగుల ద్వారా నీ జట్టు గెలిచినప్పుడు వాటంతటవే మూతపడతాయి. కేవలం నీ గెలుపే అలాంటి విమర్శలు అన్నిటికీ సమాధానం కావాలి.

చివరిగా ఒక్కమాట:

ఎంత నిజాయితీగా ఉన్నా విమర్శించే వాళ్లుంటారు.
ఎంత మూర్ఖంగా ఉన్నా పొగిడే వాళ్లుంటారు.
వారి ఆశలు, అవసరాలే వాటికి మూలం.
వారి అభిప్రాయాల అద్దంలో
నీ వ్యక్తిత్వం చూసుకోకు మిత్రమా...

M. Jaya Krishna Reddy
M.S. (Counselling & Psychotherapy)
Motivational Speaker
Cell: 9640 21 55 41

edited, Printed, Published and Owned by:Venkateshwarlu Rapolu # Flat No. 202, Nomula Chambers, E-Seva Road, TRT Seetaphalmandi, Sec'bad-61.Telangana. INDIA. www.trinetnews.com, Email: trinetnews2026@gmail.com (Telangana) Editor: Venkateshwarlu Rapolu, +91 98497 67747,9494184136